ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

# సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +




మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

సంపుటి-1 | సంచిక - 21 | ఆదివారం 19 అక్టోబర్ 2025 | పేజీలు - 12 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

# లక్షల ఉద్యోగాలు రావు




- లక్షల ఉద్యోగాలంటూ కూటమి జోరుగా ప్రచారం..
- గూగుల్ డేటా సెంటర్‌లో అన్ని ఉద్యోగాలు రావంటున్న వైసీపీ..
- అదే దారిలో బిజెపి ఎమ్మెల్యే..
- లక్షా 80వేల ఉద్యోగాలుఅసాధ్యం...
- విశాఖ నార్త్ ఎమ్మెల్యే...



ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ప్రస్తుతం విశాఖలో గూగుల్ సంస్థ పెట్టుబడులపై పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో గూగుల్ సంస్థ విశాఖలో పెట్టుబడులు పెడుతోందని.. గూగుల్ ఏఐ హబ్ ద్వారా విశాఖ ఏఐ సిటీగా మారుతుందని కూటమి కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కూటమి పార్టీల నేతలు కూడా ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నారు. అయితే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో ఎక్కువ ఉద్యోగాలు రావని వైసీపీ చెప్తోంది. ఈ క్రమంలోనే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వలన వచ్చే ఉద్యోగాల గురించి ఏపీ బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

వివరాలు 2లో

# గతం మరచి మాట్లాడొద్దు

## రాజ్‌నాథ్‌సింగ్ హెచ్చరిక



**లక్నో, అక్టోబర్ 18 :** పాక్ గతాన్ని మరచి ప్రేలాపనలు పేలితో చావుదెబ్బ తప్పదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆపరేషన్ సింధూరంను మరచిపోయి మాట్లాడొద్దని హెచ్చరిం చారు. పాక్‌లోని ప్రతి

2లో

# కొనుగోళ్ల జోరు



- జీఎస్టీ సంస్కరణలతో మేలు
- దసరా సమయంలో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు...
- ఊహించినదానికంటే ఎక్కువ పన్ను తగ్గించాం..
- అధిక ప్రయోజనాలు పొందుతున్న ప్రజలు...
- మీడియాతో కేంద్ర మంత్రి..

2లో

### నాలుగు లక్షల కోట్లు

# దోపిడీకి బాబు స్కెచ్

- కూటమి నేతలే లిక్కర్ మాఫియా సూత్రధారులు
- ఏరులై పారుతున్న నకిలీ మద్యం..
- ప్రజల ఆరోగ్యం నాశనం..
- రాష్ట్రమంతా నకిలీ లిక్కర్ కుటీర పరిశ్రమ..
- లక్షలాది బెల్టుషాపులు టీడీపి వారివే..
- వైసీపీ హయాంలో బెల్టు షాపులు లేవు..
- మాజీ మంత్రి శైలజానాథ్..




**అనంతపురము, అక్టోబర్ 18 :** నాలుగు లక్షల కోట్లరూపాయల దోపిడీకై చంద్రబాబు స్కెచ్ వేసారని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ఆరోపించారు. అందులో భాగంగానే లిక్కర్‌మాఫియాను నడిపిస్తున్నారని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ

2లో

# అన్ని ఎరియర్స్ చెల్లించాలి

## సుహృద్భావ వాతావరణంలో చర్చలు.. పీఆర్సీపై త్రిసభ్య కమిటీకి డిమాండ్ మంత్రులతో చర్చల్లో ప్రతిపాదన... ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు



**అమరావతి, అక్టోబర్ 18 :** ప్రభుత్వంతో మంచి వాతావరణంలో చర్చలు జరిగాయని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ అన్నారు. గతంలో ఉన్న ఎరియర్స్ ఇవ్వాలని కోరామన్నారు. 2018, 2019కి సంబంధించిన డీఏలను చెల్లించాలని కోరినట్లు చెప్పారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తితో పీఆర్సీపై త్రిసభ్య కమిటీ వేయాలని సూచించామన్నారు. శనివారం ఉద్యోగ సంఘాలతో మంత్రివర్గ ఉపసంఘం భేటీ ముగిసింది. ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వానికి తమ సమస్యలు విన్నవించారు. ఉద్యోగ సంఘాల అభిప్రాయాలను మంత్రులు సీఎం దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఆర్థిక, ఆర్థికేతర అంశాలపై

2లో

## శ్రీవారి భక్తులకు

# టోకరా



**తిరుమల, అక్టోబర్ 18 :** తిరుమల శ్రీవారి దర్శనం పేరుతో ఓ దళారీ భక్తులను మోసగించి పరారయ్యాడు. శ్రీవారి సేవా టికెట్లు ఇప్పిస్తానని తెలంగాణ భక్తుల నుంచి రూ.4 లక్షలు వసూలు చేశాడు. డబ్బులు ఆన్‌లైన్ ద్వారా వేసుకున్న అనంతరం ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. దీంతో ఓ భక్తుడు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి దర్శనం కోసం పెద్దసంఖ్యలో

మిగతా 2లో

# హరిత పర్తి సాధనే లక్ష్యం

- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత..
- స్వచ్ఛ, హరిత పుట్టపర్తికై ముందుకు రావాలి..
- స్వచ్ఛమైన గాలి, ఆరోగ్య జీవనం ఇద్దాం..
- కాలుష్యం కట్టడితోనే అదిసాధ్యం..
- పండ్లతోటలకు ప్రభుత్వ చేయూత..
- స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రలో కలెక్టర్, ఎమ్మెల్యే..




**నల్లమాడ, అక్టోబర్ 18 :** శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తి ప్రాంతాన్ని హరిత పర్తిగా మార్చుకోవడంలో అందరూ భాగస్వామ్యులు కావాని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పిలుపు నిచ్చారు. శనివారం నల్లమాడ మండలంలో ఆయన స్వచ్ఛాంధ్ర..స్వర్ణాంధ్ర కార్యక్రానికి విశిస్ట అతిథిగా హాజరుకాగా, ఎమ్మెల్యే పల్లెసింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసదర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మండల పరిధిలోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో ముందుగా మొక్కలు నాటారు.నల్లమాడలోని కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించి

2లో

# ఏపీ ఉద్యోగులకు శుభవార్త

- పెండింగ్‌లో వున్న ఒక డిఏ ఇచ్చేందుకు అంగీకారం..
- గత ప్రభుత్వం అన్నీ పెండింగ్‌లో పెట్టింది..
- రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగులది కీలక పాత్ర...
- ప్రభుత్వంపై ప్రతినెలా రూ 160 కోట్ల అదనపు భారం..
- పోలీసులకు ఒక ఈఎల్.. ఒక ఇన్‌స్టాల్‌మెంట్ ఇస్తాం...
- ఆర్టీసి ఉద్యోగుల ప్రమోషన్లు క్లియర్ చేస్తాం...
- సరెండర్‌లీవ్‌కు 830 కోట్లు బకాయిలు...
- ఉద్యోగ సంఘాల నేతల భేటీలో సిఎం చంద్రబాబు...



**అమరావతి, అక్టోబర్ 18 :** రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉద్యోగ సంఘాల నేతలు, మంత్రులతో ఉండవల్లిలోని నివాసంలో సీఎం సమావేశమయ్యారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. నవంబరు ఒకటిన వారి ఖతాల్లో జమ చేస్తాం. ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.160 కోట్ల అదనపు భారం

మిగతా 2లో

# గూగుల్ రాకతో 2లక్షల ఉద్యోగాలు

## స్వచ్ఛతలో ఏపికి గుర్తింపు.. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, అక్టోబర్ 18** స్వచ్ఛతలో ఏపీకి దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. స్వచ్ఛాంధ్ర సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సూర్యభగవానుడి పరిసరాల్లో స్వచ్ఛతా కార్యక్రమం చేశామని.. 25 లక్షల మొక్కలు నాటామని తెలిపారు. సైకిల్ ట్రాక్‌లు నగరంలో ఏర్పాటు చేస్తామని.. సైకిల్ ఫర్ సండే సైకిల్ రూట్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. గూగుల్ ఓ చరిత్రాత్మకమైన పెట్టుబడి అని.. న భూతో న భవిష్యత్ అంటూ పేర్కొన్నారు. గూగుల్‌ను రాష్ట్రానికి తీసుకు వచ్చేందుకు మంత్రి లోకేష్ విశేషమైన కృషి చేశారని కొనియాడారు. దీని ద్వారా 1,88,000 వేల ఉద్యోగాలు డైరెక్ట్‌గా, ఇండైరెక్ట్‌గా రానున్నాయన్నారు కేంద్రమంత్రి.. డేటా సెంటర్‌కు అనుబంధంగా పవర్, వాటర్, ఫుడ్ ఇండస్ట్రీలు వస్తాయని తెలిపారు. గూగుల్ రావడం చూసి వైసీపీ వారు జీర్ణించుకోలేక పోతున్నారని.. విమర్శిస్తున్నారని మండిపడ్డారు. 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్క పెట్టుబడి తేలేదని

మిగతా 2లో



# దర్గా ఉత్సవాలకు ఆహ్వానం

## కడప అమీన్‌పీర్ దర్గా ఉత్సవాలకు సిఎంకు పిలుపు

**అమరావతి, అక్టోబర్ 18 :** కడప అమిన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు హాజరుకావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ముఖ్యమంత్రిని కడప అమిన్ పీర్ దర్గా పీఠాధిపతి హజ్రత్ కేఎస్‌ఎస్ హరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందజేశారు. వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ ఈ ఉర్సు మహోత్సవాలు జరుగుతున్నాయని.. ఈ ఉత్సవాలకు తప్పనిసరిగా హజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. హజ్రత్ కేఎస్‌ఎస్ హరిఫుల్లా హుస్సేనీతో సీఎం చంద్రబాబు కాసేపు ముచ్చటించారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవానికి సహకారం అందించాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం కలిసిన వారిలో అమిన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.



# ఏపీ ఉద్యోగులకు శుభవార్త చెప్పిన సీఎం

(మొదటి పేజి (తరువాయి)

పడుతుంది. పోలీసులకు ఈఎల్.. ఒక ఇన్స్టాల్ మెంట్ ఇస్తాం. 60 రోజుల్లోపు ఉద్యోగుల మెడిక్లెయిమ్ సిస్టమ్ స్ట్రీమ్‌లైన్ చేస్తాం. ఆర్టీసీ ఉద్యోగులకు ఒక ప్రమోషన్ పెండింగ్‌లో ఉంది.. అది కూడా క్లియర్ చేస్తాం అని సీఎం తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రధాన భాగస్వామ్యులు అని, అందుకే వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించే ప్రయత్నంచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత అనేక స్ట్రక్చరల్ చేంజెస్ వచ్చాయి.. కొన్నింటిని సరిదిద్దే సమయంలో ప్రభుత్వం మారడంతో సమస్యలు ఎక్కడివి అక్కడే ఉండిపోయాయి.. మొత్తం 7 వేల కోట్ల రూపాయల డిఎ పెండింగ్ లో ఉంది.. సరెండర్ లీవ్ కు రూ. 830 కోట్లు బకాయిలు ఉన్నాయి.. గత ప్రభుత్వ హయంలో జరిగిన విధ్వంసాన్ని సరిచేయడానికి 15 నెలలు పట్టింది.. ఉద్యోగులు ఉద్యోగ సంఘాలు రాష్ట్ర అభివృద్ధి లో ప్రధాన భాగస్వాములు.. ఉద్యోగులు ఎక్కువ వచ్చారు ఆదాయం తగ్గింది.. ఉద్యోగులకు రూ. 34 వేల కోట్లు బకాయిలు ఉన్నాయి.. 4 డీఏలు పెండింగ్ ఉన్నాయి.. రూ. 7000 కోట్ల రూపాయలు డీఏ బకాయిలు వచ్చాయి.. రాష్ట్రాలు క్యాపిటల్ ఎక్స్పెండిచర్ పెంచి ఆదాయాలు పెంచుకుంటే మన వద్ద రివర్స్ అయ్యింది.. ఎక్సైజ్ లో భవిష్యత్తు ఆదాయంపైనా అప్పు తెచ్చారు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ఈ క్రమంలో నాలుగు పెండింగ్ డీఏలకు గాను ఒక డీఏను ఇవ్వడానికి ఒప్పుకుంది. నవంబర్ 1 నుంచి ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం.. దీని కోసం ప్రతి నెలా రూ.160 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. అలాగే, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్ ను 180 రోజులు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. రిటైర్ అయ్యేలోపు ఎప్పుడైనా ఈ చైల్డ్ కేర్ లీవ్ తీసుకునే అవకాశం కల్పించారు. అయితే, మొత్తం ఉద్యోగులకు కలిసి రాష్ట్ర రెవెన్యూలో 99.50 శాతం జీతభత్యాలకు



పోతోంది అన్నారు. రూ. 51,200 కోట్లు ఉద్యోగుల జీతాలకు ఖర్చు చేయాల్సి వస్తుంది.. దాపరికం ఏమీ లేదు, ఎవరినీ పట్టించుకోని పరిస్థితి లేదు.. దక్షిణాది రాష్టాల్లో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదన్నారు. ఈ ఏడాది రూ. 51, 400 కోట్లు రాష్ట్ర ఆదాయం అయితే రూ. 51, 200 కోట్లు జీతాల రూపేణా ఇచ్చామన్నారు. మన రాష్ట్రంలో 99 శాతం రెవెన్యూ ఊఖీ కే వెళు ందన్నారు. రాష్ట్రాల రెవెన్యూలో కేరళ 68 శాతం, తెలంగాణ 38 శాతం, తమిళనాడు 42, కర్ణాటక 38 శాతం జీతభత్యాలకు ఇస్తోంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

## నాలుగు లక్షల కోట్ల దోపిడీకి బాబు స్కెచ్

(మొదటి పేజి (తరువాయి)

చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక నకిలీ మద్యం విజృంభిస్తోందని అన్నారు. ప్రజల ఆరోగ్యం నాశనం అవుతుంటే.. మీరు జేబులు నింపుకుంటున్నారా? అని ప్రశ్నించారు. నాలుగు లక్షల కోట్ల దోపిడీకి చంద్రబాబు స్కెచ్ వేశారు అని సంచలన వ్యాఖ్యలు చేశారు.మాజీ మంత్రి శైలజానాథ్ అనంతపురంలో మీడియాతో మాట్లాడుతూ..'వైఎస్ జగన్ పాలనలో బెల్టు షాపులు లేవు. ప్రభుత్వమే నిబంధనల ప్రకారం మద్యం విక్రయాలు జరిపించింది. చంద్రబాబు ఓ అసమర్థ ముఖ్యమంత్రి. బాబు ముఖ్యమంత్రి అయ్యాక నకిలీ మద్యం విజృంభిస్తోంది. కల్తీ మద్యం తయారు చేస్తూ పట్టుబడ్డ వారంతా టీడీపీ నేతలే. నాలుగు లక్షల కోట్ల దోపిడీకి చంద్రబాబు స్కెచ్ వేశారు. ప్రజల ఆరోగ్యం నాశనం అవుతుంటే.. మీరు జేబులు నింపుకుంటున్నారా?. చంద్రబాబు అబద్దాల ముఖ్యమంత్రి. నకిలీ లిక్కర్ కుటీర పరిశ్రమను చంద్రబాబు రాష్ట్రమంతా నడిపిస్తున్నారు. కల్తీ మద్యం వెనుక టీడీపీ కూటమి ప్రభుత్వ పెద్దలు ఉన్నారు.ఏపీలో మద్యం మాఫియా రాజ్యమేలుతోంది. చంద్రబాబు చాలా దుర్మార్గంగా ఆలోచిస్తున్నారు. చాలా కాలం నుంచి లిక్కర్ దందాకు చంద్రబాబు ప్లాన్ చేశారు. చంద్రబాబు మనుషుల చేతుల్లోనే లిక్కర్ షాపులున్నాయి. లక్షలాది బెల్టు షాపులు టీడీపీ వారివే. చంద్రబాబు దర్టీ పాలిటిక్స్ చేస్తున్నారు.





అన్ని లిక్కర్ షాపుల్లో నకిలీ లిక్కర్ అమ్ముతు న్నారు. ప్రజల ప్రాణాల ంటే చంద్రబాబుకు లెక్క లేదు. కల్తీ మద్యం అరి కట్టాలన్న చిత్తశుద్ధి ఉంటే కేసును సీబీఐకి అప్పగిం చాలి. నకిలీ మద్యం కేసులో వైఎస్సార్సీపీ నేత జోగి రమేష్ను ఇరికించే కుట్రలు జరుగుతున్నాయి. జోగి రమేష్ ఛాలెంజ్ను చంద్రబాబు, లోకేష్ ఎందుకు స్వీకరించలేదు?. రాష్ట్రంలో అన్యాయం, అరాచక పాలన సాగుతోంది. లోకేష్ మీ నాన్నలా రాజకీయాలు చేయకు.. మంచి రాజకీయాలు నేర్చుకో. చంద్రబాబు సిట్ అంటేనే రాష్ట్ర ప్రజలు నవ్వుతున్నారు. చంద్రబాబు వేసే సిట్.. ఆయన సిట్ అంటే సిట్, ఆయన స్టాండ్ అంటే స్టాండ్. చంద్రబాబు ఓట్ చోరీ ద్వారా అధికారంలోకి వచ్చారు. విద్యాశాఖ మంత్రి గా నారా లోకేష్ పూర్తిగా విఫలమయ్యారు. పవన్ కళ్యాణ్, నారా లోకేష్ శాఖలు సరిగా పనిచేయలేదని సాక్షాత్తూ మంత్రి సత్యకుమార్ అంటున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు ఇస్తే పేదల పరిస్థితి ఏంటి?. వైఎస్సార్సీపీ, ప్రజలు అడిగే ప్రశ్నలకు కూటమి నేతల దగ్గరా సమాధానాలు లేవు' అని అన్నారు.

## సంస్కరణలతో కొనుగోళ్ల జోరు

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 18 :**

ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబఠ ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని



రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.


# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ చేస్తాం

## సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటాం.. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 18:**

జమ్మూ కశ్మీర్ కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ పై సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. కేంద్ర పాలిత ప్రాంతైన లద్దాఖ్ విషయంలోనూ ప్రజలు లేవనెత్తిన డిమాండ్లపై కూడా 'మంచి తీర్మానం' చేస్తామని హామీ ఇచ్చారు. పాట్నాలో శనివారంనాడు జరిగిన మీడియా కాంక్లేవ్‌లో హోం మంత్రి మాట్లాడుతూ, ఉగ్రవాదం గుప్పిట్లో చిక్కిన జమ్మూకశ్మీర్ 370వ అధికరణ తర్వాత యూటర్న్ తీసుకుందని, గత తొమ్మిది నెలల్లో లోకల్ టెర్రరిస్ట్ రిక్రూట్‌మెంట్ ఒక్కటి కూడా చోటుచేసుకోలేదని అన్నారు. '1990 నుంచి వేర్పాటువాద చీడపీడల్లో చిక్కుకున్న జమ్ముకశ్మీర్‌లో గుణాత్మకమైన మార్పు వచ్చింది. గతంలో సరిహద్దులకు ఆవల నుంచి టెర్రరిస్టులను పంపాల్సిన అవసరం లేదని పాక్ భావించేది. మన పిల్లల చేతుల్లో ఆయుధాలు ఉంచేది. ఇప్పుడు పరిస్థితి మారింది. జమ్మూకశ్మీర్ ప్రజలంతా తాము దేశంతో ఉన్నామని, యావత్ దేశం తమ వెంట ఉందని బలంగా విశ్వసిస్తున్నారు' అని అమిత్‌షా చెప్పారు. మ్మూకశ్మీర్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగిందని, పంచాయతీలు, మున్సిపాలిటీలతో పాటు అసెంబ్లీకి ఎన్నికలు కూడా జరిగాయని, రాజ్యసభ ఎన్నికలు కూడా త్వరలో జరగనున్నాయని అమిత్‌షా చెప్పారు.

తాను సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత కూడా ఇంతవరకూ రాష్ట్ర హోదా పునరుద్ధరణ జరగలేదంటూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాజకీయ అనివార్యతల వల్ల ఆయన అలా చెప్పి ఉండొచ్చని అన్నారు. కానీ రాష్ట్ర హోదా పునరుద్ధరణ సరైన సమయంలో జరుగుతుందని, సీఎంతో కూడా చర్చిస్తామని చెప్పారు. లద్దాఖ్‌లో ఇటీవల జరిగిన ఆందోళనను ప్రస్తావిస్తూ, లెహ్, కార్గిల్ కమిటీలతో కేంద్రం సంభాషణలు జరుపుతోందని చెప్పారు. ప్రజలు ఓర్పుతో ఉండాలని కోరారు. వారి న్యాయపరమైన డిమాండ్లపై మంచి తీర్మానం జరుగుతుందని వివరించారు. సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ విడుదల అవకాశాలపై అడిగినప్పుడు, ప్రజల డిమాండ్లపైనే తాను మాట్లాడుతున్నానని, వ్యక్తుల డిమాండ్ల గురించి కాదని అన్నారు. ఆయనకు (వాంగ్‌చుక్) సంబంధించిన కేసు కోర్టు ముందు ఉందని, సాక్ష్యాల ఆధారంగా కోర్టు నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.



# హరితపర్తి సాధనే లక్ష్యం... జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

(మొదటి పేజి (తరువాయి)







అక్కడి వసతులను పరిశీలించారు. వంట గదిలోకి వెళ్లి వంటనిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజన సౌకర్యం కల్పిస్తున్నారా లేదా అని వంటవారిని అడిగారు. అక్కడి వసతులు, పరిశుభ్రతపై అసహనం వ్యక్తం చేశారు. ఎఫ్ ఏ ఒన్ పరీక్షల్లో విద్యార్థుల మార్కుల వివరాలపై ఆరా తీసారు. పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం వారికి కంప్యూటర్ పాఠాలు బోధించారు. 9వ తదరగతి విద్యార్థినులకు ఎమ్మెల్యే సింధూర కాసేపు పాఠాలు బోధించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యతను విద్యార్థినులు తీసుకోవాలన్నారు. విద్యార్థి నులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో సైకిల్ తొక్కుతూ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్, ఎమ్మెల్యేతో పాటు మాజీ మం(ంత్రి పల్లెరఘు నాథరెడ్డిలు సైకిళ్లు తొక్కడం ఆకట్టుకుంది. మానవా హారంగా ఏర్పడి స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రపై ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు వ్యకితగత పరిశు భ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటు పడాల న్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు. క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటి వాటికి పేర్లు పెట్టారు. ఆ మొక్కలను పరిరక్షించే బాధ్యత పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులతో కలసి సపమండల పరిధిలోని చౌటకుంటపల్లిలో డ్వామా వారి ఆధ్వర్యంలో రైతు పద్మనాభరెడ్డికి చెందిన పొలంలో మామిడి మొక్కలు నాటారు. రైతన్నలు ప్రభుత్వం హార్టీ కల్చర్ ద్వారా అందజేసే వసతులను వినియోగించుకోవాలని సూచిం చారు. అనంతరం బాసంవారిపల్లి వద్ద ప్రజలకు మొక్కలు అందజేసి వాటిని నాటి సంరక్షించాలని చెబుతూ ప్రతి ఒక్కరూ పుట్టపర్తి ప్రాంతాన్ని హరిత పర్తిగా మార్చుకునేందుకు ముందుకు రావాలన్నారు. కలెక్టర్ కార్యక్రమం ముగియగానే మండల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈకార్యక్ర మంలో ఆర్డీవో సువర్ణ, జిల్లా విద్యాధికారి క్రిష్ణయ్య, జీసీ డీవో సంపూర్ణ, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటి తహశీల్దార్ మనోజ్ కుమార్‌రెడ్డి, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి, మండల విద్యాధికారులు వేమనారాయణ, సురేష్, తదితర అధికారులు పాల్గొన్నారు.







## గతం మరచి మాట్లాడొద్దు

(మొదటి పేజి (తరువాయి)

అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉందని గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనని మరోమారు దాయాది పాక్‌ని హెచ్చరించారు. బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి అప్పగించిన నేపథ్యంలో శనివారం మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇక్కడ తొలివిడత బ్రహ్మోస్ క్షిపణులను ఉత్పత్తి చేశారు. వాటిని కేంద్ర మంత్రి సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా సైన్యం పరాక్రమం, సంసిద్ధతను ప్రశంసిం చారు. భారత్ వద్ద ఉన్న అధునాతన క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశం తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. ఇక్కడి బ్రహ్మోస్ బృందం ఒక నెలలోనే రెండుదేశాలతో రూ.4వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంది. రానున్న రోజుల్లో ఇతర దేశాల నుంచి నిపుణులు లక్నోకు తరలివస్తారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ యూనిట్ టర్నోవర్ రూ.3వేల కోట్లు అవుతుంది. ప్రతి ఏటా రూ.5వేలకోట్ల మేర జీఎస్టీ వసూలు అవుతుందని వెల్లడించారు.

## అన్ని ఎరియర్స్ చెల్లించాలి

(మొదటి పేజి (తరువాయి)

చర్చించామని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ తెలిపారు. రెండు డీఏలు విడుదల చేయాలని కోరామని..ఉద్యోగులు, పోలీసులకు దీపావళి కానుక ఇస్తారనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటన చేస్తారని భావిస్తున్నట్టు సూర్యనారాయణ చెప్పారు. పెండింగ్ ఉన్న నాలుగు డీఏలను చెల్లించాలని కోరామని ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు విద్యా సాగర్ తెలిపారు. పీఆర్సీ కమిటీ చైర్మన్‌ను నియమించాలని కోరామని చెప్పారు. హెల్త్ కార్డులను సిస్టమైజ్ చేయాలని, మరి కొందరికి 62 సంవత్సరాల పదవీ విరమణ కొనసాగించాలని కోరామని తెలిపారు. 7 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. పోలీసు సిబ్బంది సరెండర్ లీవ్‌లు, పింఛనర్ల సమస్యలు పరిష్కరించాలని, కారుణ్య నియామకాలు పూర్తి చేయాలని కోరినట్లు చెప్పారు. 15 నెలల నుంచి తాము పడుతున్న ఇబ్బందులను దీపావళి సందర్భంగా తీర్చాలని కోరామన్నారు.

## భక్తులకు టోకరా

(మొదటి పేజి (తరువాయి)

భక్తులు తరలివస్తుంటారు. ఆ శ్రీనివాసుడిని కనులారా వీక్షించి పునీతులవుతుంటారు భక్తులు. ఏడాదిలో ఒక్కసారన్నా తిరుమలకు రావాలని తపించిపోతుంటారు. అయితే తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల పట్ల కొందరు మోసపూరితంగా వ్యవహరిస్తుం టారు. శ్రీవారి దర్శనం టికెట్లు ఇస్తామని.. దగ్గరుండి శ్రీవారి దర్శనానికి ఏర్పాట్లు చేస్తామంటూ భక్తులను నమ్మబలుకు తారు. వీరి మాయమాటలు నమ్మిన కొందరు భక్తులు త్వరగా శ్రీవారి దర్శనం అవుతుందని భావించి వారికి డబ్బులు ఇస్తుంటారు. తీరా తిరుమలకు వెళ్లాక సదరు వ్యక్తి మోహం చాటేయడంతో తాము మోసపోయి నట్లు గుర్తించి లబోదిబోమంటుంటారు. ఇప్పుడు తాజాగా ఇలాంటి ఘటనే తిరుమలలో చోటు చేసుకుంది. శ్రీవారి సేవా టికెట్ల పేరుతో మోసానికి పాల్పడ్డాడు దళారి. శ్రీవారి సేవా టిక్కెట్లు ఏర్పాటు చేస్తామని ఓ దళారీ భక్తులను మోసం చేశాడు. ఏకంగా హోంమంత్రి, టీటీడీ ఉద్యోగుల పేరు చెప్పి భక్తులను బురిడీ కొట్టించాడు దళారి అశోక్. ఇతడి మాటలు నమ్మిన భక్తులు బాగానే సమర్పించారు. గూగుల్ పే, ఫోన్ పే ద్వారా భక్తుల నుంచి దాదాపు 4 లక్షల 10వేల రూపాయలు వరకు వసూలు చేశాడు దళారీ. అయితే డబ్బులు తీసుకున్న వెంటనే ఫోన్ ఆఫ్ చేసి దళారీ పరారయ్యాడు. అయితే దళారీ చేతిలో మోసపోయమని గ్రహించిన తెలంగాణకు చెందిన బజ్రంగ్ అమన్ గోయల్.. విజిలెన్స్ వింగ్‌ను ఆశ్రయించాడు. దళారీ మోసం గురించి ఈ మెయిల్ ద్వారా టీటీడీ విజిలెన్స్ వింగ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు భక్తుడు. విజిలెన్స్ వింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి దళారీల పట్ల శ్రీవారి భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ అధికారులు సూచిస్తున్నారు.

## గూగుల్ రాకతో 2లక్షల ఉద్యోగాలు

(మొదటి పేజి (తరువాయి)

విమర్శించారు. ప్రతిపక్షంలో కూర్చుని బ్రాండ్ ఏపీ పేరును సర్వనాశనం చేస్తున్నారనిఫైర్ య్యారు. వైసీపీ ఎన్ని విమర్శలు చేస్తుంటే అంతగా వారి అవివేకం, అజ్ఞానం ప్రజలకు తెలుస్తాయన్నారు. అన్ని జిల్లాలకు ఐటీ విస్తరించాలని శ్రీకాకుళం జిల్లాలో కూడా క్లస్టర్‌లు గుర్తించామని చెప్పారు. ఫ్యూచర్ టెక్నాలజీ కంపెనీలను అన్ని జిల్లాలకు తీసుకొస్తామన్నారు. నవంబర్‌లో సీఐఐ సమ్మిట్‌లో అనేక ఒప్పందాలు జరగనున్నాయని వెల్లడించారు. పలాసలో కార్గో ఎయిర్పోర్ట్ వల్ల ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. అందరికీ న్యాయం చేసి ఎయిర్పోర్ట్‌ను ముందుకు తీసుకువెళ్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## లక్షల ఉద్యోగాలు రావు

(మొదటి పేజి (తరువాయి)

ప్రస్తుతం విశాఖలో గూగుల్ సంస్థ పెట్టుబడులపై పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో గూగుల్ సంస్థ విశాఖలో పెట్టుబడులు పెడుతోందని.. గూగుల్ ఏఐ హబ్ ద్వారా విశాఖ ఏఐ సిటీగా మారుతుందని కూటమి కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్రు. కూటమి పార్టీల నేతలు కూడా ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నారు. అయితే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో ఎక్కువ ఉద్యోగాలు రావని వైసీపీ చెప్తోంది. ఈ క్రమంలోనే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వలన వచ్చే ఉద్యోగాల గురించి ఏపీ బీజేపీ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఈ క్రమంలోనే బీజేపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు విశాఖలో గూగుల్ పెట్టుబడులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వలన లక్షా 80 వేల ఉద్యోగాలు వస్తాయనే మాట అవాస్తమని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడిన విష్ణు కుమార్ రాజు.. గూగుల్ ద్వారా ఎన్ని ఉద్యోగాలు వస్తాయని చాలా మందికి అనుమానాలు ఉన్నాయన్నారు, డేటా సెంటర్ అంటే కాల్ సెంటర్ కాదని అన్నారు. సమాచారాన్ని స్టోర్ చేస్తుందని తెలిపారు. గూగుల్ సంస్థలో1.80 లక్షల ఉద్యోగాలు వస్తాయనేది సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ప్రత్యక్షంగా అన్ని ఉద్యోగాలు రావన్నారు. డేటా సెంటర్ వలన ఎక్కువ ఉద్యోగాలు రావన్న విష్ణుకుమార్ రాజు.. అయితే ఇక్కడ ఉద్యోగాలు సమస్య కాదని చెప్పుకొచ్చారు. దీంతో విష్ణు కుమార్ రాజు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఉపరితల ఆవర్తనం

### అల్పపీడనం ఏర్పడే అవకాశం.. భారీ వర్షాలకు ఛాన్స్

**అమరావతి, అక్టోబర్ 18:**

ఆంధ్రప్రదేశ్‌లో బుధవారం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని, దీని ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. తదుపరి 48 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ మధ్య బంగాళాఖాతం, పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని తెలిపింది.దీని ప్రభావంతో బుధవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు ప్రజలు చెట్ల క్రింద నిలబడవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

# స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

## స్వచ్ఛ గాలి అంశంపై అవగాహన ర్యాలీ ..

**తాడిపత్రి అక్టోబర్ 18:**
మున్సిపాలిటీ పరిధిలో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్వచ్ఛ గాలి థీమ్‌పై గాంధీ సర్కిల్ నుండి కొత్త కూరగాయల మార్కెట్ వరకు పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. ఈ ర్యాలీలో విద్యార్థులు చెట్టు ఆకారపు ఫ్లెక్సీలు, పోస్టర్లతో వాయు కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణపై ప్రభావవంతమైన సందేశాలు ప్రదర్శించారు. ఈసందర్భంగా మునిసిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ మాట్లాడుతూ ఈ సృజనాత్మక ప్రచార రూపం ప్రజల్లో శుభ్రమైన గాలి ప్రాముఖ్యతను సమర్థంగంగా చాటిందన్నారు.
గాలి నాణ్యతకు ఉన్న ప్రాముఖ్యత, వాయు కాలుష్య నియంత్రణకు ప్రజలు


ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం


ర్యాలీలో పాల్గొన్న వైస్ చైర్మన్, మునిసిపల్ కమిషనర్

చేపట్టవలసిన చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. పచ్చదనాన్ని పెంచడానికి పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించడం, కాలుష్యం సృష్టించే వాహనాల బదులుగా పర్యావరణహిత రవాణా విధానాలను ప్రోత్సహించడం, పటాకుల వినియోగాన్ని తగ్గించడం, కాలుష్యకారక చర్యలను నిరుత్సాహపరచడం, చెత్త దహనం వంటి పద్ధతుల ద్వారా గాలి కాలుష్యాన్ని నివారించడమే కాక, సరైన వ్యర్థ నిర్వహణ పద్ధతులను పాటించడం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థుల సృజనాత్మకత, ఉత్సాహం ప్రజల్లో పర్యావరణ సంరక్షణ సందేశాన్ని విస్తృతంగా చేరవేయడంలో ప్రధాన పాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్ హాజరుతో ఈ కార్యక్రమానికి మరింత బలం చేకూరిందన్నారు. ఈ ర్యాలీలో మున్సిపల్ వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్స్, మున్సిపల్, సచివాలయం సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రోటరీ క్లబ్ సభ్యులు, పాఠశాల విద్యార్థులు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ జిల్లా సమన్వయకర్త పాల్గొన్నారు.


బాల్య వివాహాల ద్వారా ఉత్పన్నమయ్యే సమస్యలను వివరిస్తున్న దృశ్యం

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

**పామిడి, అక్టోబర్ 18:**
బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేస్తూనే బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు పాటుపడుతున్నాయని అంగన్వాడి కార్యకర్తలు జే.ఎల్.నారాయణమ్మ, ప్రేమకుమారి, జ్యోతీ, ఎన్.నారాయణమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో శనివారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన అంగన్వాడి కార్యకర్తలు బాల్య వివాహాలు వాటి ద్వార ఉత్పన్నమయ్యే సమస్యలపై కోశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట విరుద్ధం అన్నారు. అమ్మాయిలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటామో అబ్బాయిలను కూడా అంతే జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించి అమ్మాయిలకు 18 ఏళ్ళు అబ్బాయిలకు 21 ఏళ్ళు దాటిన తరువాత వివాహం చేయాలని తెలిపారు. బాల్య వివాహాలను చేయటం చట్టరీత్య నేరమని వాటిని ప్రోత్సహిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవన్నారు. రోజురోజుకు బాలికలపై వివక్షత పెరిగిపోతుందని దానిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కిశోర బాలికలు వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బుగ్గ రామ లింగేశ్వరస్వామి క్షేత్రంలో కార్తీక మాస ఉత్సవాలు

**తాడిపత్రి అక్టోబర్ 18:**
పెన్నానది పరివాహక ప్రాంతంలో వెలిసి, దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న చారిత్రాత్మక ఆలయమైన శ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి క్షేత్రం కార్తీకమాసం ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది. శ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి క్షేత్రంలో ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు మునిసిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు, అనంతపురం జిల్లా మొత్తం తాడిపత్రి వైపు చూసేలా భారీగా ఏర్పాట్లు చేశామని ఆలయ ఛైర్మన్ చంద్రమోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ నెల 22న ఉత్సవాలు ప్రారంభమై నవంబర్ 20న ముగుస్తాయన్నారు. 108 మందితో ఒకేసారి మహా చండి రుద్రహెూమం, పుష్పయాగం, గండా దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు మహేష్ స్వామి పాల్గొన్నారు.


వివరాలు తెలుపుతున్న ఆలయ చైర్మన్ చంద్రమోహన్ నాయుడు

# విజన్ విద్యార్థులతో తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి ముఖాముఖి

**యాడికి, అక్టోబర్ 18 :**
యాడికి పట్టణంలో ఉన్న విజన్ విద్యాసంస్థల విద్యార్థులు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ ప్రతాప్ రెడ్డితో ముఖాముఖి నిర్వహించారు. మా ఊరి పచ్చదనం కొరకు మీరు చేపట్టిన పనులకు స్ఫూర్తి ని పొంది మిమ్మల్ని కలవడానికి వచ్చామని తెలుపుతూ విద్యార్థులు ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి సమాధానం ఇచాచరు. విద్యార్థులు తహసీల్దారు మధ్య ఆసక్తికరమైన సంభాషణ కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు చాలా వివరంగా చాలా ఓపికతో తమ విలువైన సమయాన్ని కేటాయించి ప్రతాప్ రెడ్డి విలువైన సమాచారాన్ని విద్యార్థులకు అందించడం జరిగింది . ల్యాండ్ రికార్డ్స్ అంటే ఏమిటి? మ్యుటేషన్ అంటే ఏమిటి, మెజిస్ట్రేట్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అంటే ఏమిటి వారి విధులు ఏంటి, ఎమ్మార్వో ఆఫీస్ లో ప్రజలకు సంబంధించిన ఏ ఏ పనులను చేస్తారు,ప్రజలకు ఏ విధంగా సేవలందిస్తారు అలాగే భూమి యొక్క సమస్యలు వాటి పరిష్కారాలు వాటి రికార్డులు మరియు రిజిస్ట్రేషన్ ఆఫీస్ కి ఎమ్మార్వో ఆఫీస్‌కి మధ్య ఉన్న తేడాను అలాగే కోర్టు మరియు ఎమ్మార్వో ఆఫీస్ కి మధ్య ఉన్న సంబంధాలను విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. ప్రతాప్ రెడ్డిని ఒక విద్యార్థి అడిగిన ప్రశ్నకు తను ఏ విధంగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించినది తెలియజేస్తూ మొదటగా జూనియర్ లెక్చరర్ గా పనిచేశానని తర్వాత సర్కిల్ ఇన్స్పెక్టర్గా పని చేశానని తదుపరి తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని నాకు తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టడం జరిగాక ప్రజలకు సేవ చేస్తూ ఎంతో సంతృప్తి ని పొందుతున్నానని




పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రతాపరెడ్డి

తెలియజేశారు. అలాగే పర్యావరణం పట్ల ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని భూమి మీద గ్లోబల్ వార్మింగ్ ప్రభావం పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒకరి మీద ఉందని అందుకే తాను యాడికి పట్టణంలో రోడ్డుకు ఇరువైపులా చెట్లను నాటించి పర్యవేక్షణ చేస్తున్నానని తెలిపారు.ప్రస్తుత కాలంలో విద్యార్థులు మొబైల్ ఫోన్ కు చాలా దూరం గా ఉంటేనే భవిష్యత్ లో ఉన్నత స్థానానికి చేరుకుంటారు అని కావున మొబైల్ ని ఎక్కువగా వాడకుండా ఉంటామని విద్యార్థులతో ఆయన ప్రామిస్ చేయించారు.. అలాగే తమ వంతు బాధ్యతగా విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు మొక్కలను పెంచుతామని ఆయన చేతుల మీదుగా మొక్కలను నాటి మొక్కలను తీసుకున్నారు.. విజన్ కరస్పాండంట్ విశ్వం మాట్లాడుతూ మీరు రోడ్ కిరువైపులా చెట్లను నాటించి వాటిని సంరక్షిస్తూ మాలో స్ఫూర్తి ని నింపారని తెలుపుతూ ప్రతాప్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు...ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల్లో సామాజిక నైతిక విలువ ను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని చేపట్టాలని విజన్ ఉపాధ్యాయ బృందానికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులకు మొక్కలు అందిస్తున్న తహసీల్దార్ ప్రతాపరెడ్డి. విద్యార్థులతో తహసీల్దార్ ప్రతాపరెడ్డి


అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కమిషనర్ జబ్బర్బియా

# అంగన్వాడీ కేంద్రాల తనిఖీ

## మునిసిపల్ కమిషనర్ బి.జబ్బార్ మియా..

**గుత్తి, అక్టోబర్ 18:**
గుత్తి మునిసిపాలిటీ పరిధిలోని అంగన్వాడీ సెంటర్ల పర్యవేక్షణలో భాగంగా 20వ వార్డులోని అంగన్వాడీ సెంటర్‌ను మునిసిపల్ కమిషనర్ బి.జబ్బార్ మియా శనివారం తనిఖీ చేశారు. పిల్లల హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందుతున్న వివరాలు, పిల్లలు వయసుగు తగ్గట్టు బరువు, ఎత్తు పెరుగుతున్న మిషన్ నుండి రాయబడిన వివరాల రిజిస్టర్, పిల్లలకు టీకాలు వేయుస్తున్న సమాచారం వంటి వివరాలు పరిశీలించారు. సెంటర్ కు సంభందించిన అంగన్వాడీ వారికి సూచనలుగా ప్రభుత్వం నుండి పిల్లలకు అందించే పౌష్టికాహారం ను సక్రమంగా అందజేసి పిల్లల ఇమ్యూనిటీ ఎదుగుదలకు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. అనంతరం సెంటర్ చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచాలని కమీషనర్ బి. జబ్బార్ మియా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ రాంబాబు, ఆర్.ఓ సతీష్ కమలాకర్, అంగవాడీ టీచర్ వీరదాక్షి, ఆయాలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# యాడికిలో ఆధార్ కేంద్రం ప్రారంభం

**యాడికి, అక్టోబర్ 18 :**
యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ భవనంలో ఆధార్ సేవలు శుక్రవారం నుండి లాంఛనంగా ప్రారంభించినట్లు ఎంపీడీవో వీర్రాజు తెలిపారు. ఆధార్ కార్డులలోని పేరు మార్పు, చిరునామా మార్పు లతో పాటు ఆధార్లోని పలు మార్పులు చేర్పులు ఈ ఆధార్ కేంద్రం నందు సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆధార్ కేంద్రం లేక ప్రజలు చాలా ఇబ్బంది పడేవారు ఇక ఈ ఆధార్ కేంద్రం రాకతో ప్రజలు వినియోగించుకుంటున్నారు . రాయల్ చెరువు గ్రామం సచివాలయంలో ఆధార్ కేంద్రం నిర్వహిస్తున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈ రెండు ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవలసినదిగా ఎంపీడీవో వీర్రాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.


యాడికిలో ఆధార్ కేంద్రం నిర్వహిస్తున్న దృశ్యం

# వంశీ గోకుల్ రెడ్డిని కలిసిన తరిమెల వైసిపి నాయకులు

**శింగనమల, అక్టోబర్ 18:**
గార్లదిన్నె మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు తరిమెల వంశీ గోకుల్ రెడ్డిని తరిమెల పంచాయితీకి చెందిన వైయస్సార్సీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మండలంలో పార్టీ బలోపేతం, తాజా రాజకీయ పరిణామాలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించినట్లు సమాచారం. శింగనమల మండలం తరిమెల పంచాయితీ వైయస్సార్సీపీ నాయకులు తమ ప్రాంతంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కార్యకర్తలను సమన్వయం చేయడంపై పరిశీలకులు వంశీ గోకుల్ రెడ్డికి వివరించారు. పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పరిశీలకులు తరిమెల వంశీ గోకుల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహిస్తూ, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని నాయకులకు సూచించారు. క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఈ భేటీలో తరిమెల పంచాయితీకి చెందిన పలువురు ముఖ్య వైయస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంచడం, రాబోయే ఎన్నికల కోసం సన్నద్ధం కావడంపై ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో తరిమెల రణధీర్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, గుమ్మేపల్లి గోవర్ధన్ రెడ్డి, కొప్పలకొండ సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.


తరిమెల వంశీ గోకులరెడ్డిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి, అక్టోబర్ 18 :**
యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో శనివారం బుడ్డా జయప్రదరావు (రిటైర్డ్ టీచర్) భార్య ఇందిర వీరీ కుటుంబము ఆశ్రమంలోని నిరాశ్రయులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఎంతోమంది ఎన్నో విధాలుగా ఆశ్రమాల్లో అన్నదానం చేస్తున్నారని, భావించి మేము కూడా పెట్టాలని ఒక ఆకాంక్షతో అగాపే ఆశ్రమంలో ఉంటున్న వారందరికీ అన్నదానం చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమము ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.


ఆగాపే ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రకు ప్రతిఒక్కరూ సహకరించాలి

## ఎంపిడిఓ వీరరాజు ..

**యాడికి. అక్టోబర్ 18:**
స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ సహకారం కావాలని ఎంపిడిఓ వీర రాజు పిలుపునిచ్చారు. ప్రతి నెల మూడవ శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామపంచాయతీల్లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ర్యాలీలు చేపట్టి మొక్కలు నాటారు. గ్రామసభలను నిర్వహిస్తూ పరిసరాల పరిశుభ్రత ప్రతిపౌరుడి బాధ్యతంటూ ప్రజలకు అవగాహన కలిగించారు. ఈసందర్బంగా ఎంపిడిఓ వీర రాజు. మాట్లాడుతూ పారిశుద్ధ్యం, పరిశుభ్రతను పెంపొందించటమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. పరిశుభ్రమైన ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటేనే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. మండలంలోని రాయల చెరువు. చందన. కోన ఉప్పలపాడు తదితర పంచాయితీ గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వీర రాజు.పంచాయతీ సచివాలయ కార్యదర్శులు. సిబ్బంది లక్ష్మేంద్ర. శ్రీనివాసులు. సచివాలయ సిబ్బంది శ్రీకాంత్ గౌడ్. రాయలచెరువు పంచాయతీ అరుణ్ కుమార్ సచివాలయ సిబ్బంది వెలుగు సిబ్బంది వివిధ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీల కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.


స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా మొక్కలు నాటుతున్న ఎంపీడీవో వీర రాజు


స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా మొక్కలు నాటుతున్న ఎంపీడీవో వీర రాజు, పంచాయతీ సిబ్బంది లక్ష్మేంద్ర. శ్రీనివాసులు

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర

**అనంతపురం రూరల్, అక్టోబర్ 18:**
కూడేరు మండలంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్ గారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి సైకిల్ ర్యాలీ నిర్వహించారు.



# మొక్కలు నాటిన మున్సిపల్ అధికారులు

**గుత్తి, అక్టోబర్ 18:**
స్వర్ణ అంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గుత్తిలో మునిసిపల్ కమిషనర్ జబ్బార్ మియా ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించారు. "స్వచ్ఛమైన గాలి" మొక్కలు నాటు కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తి ఆర్.యస్. సుందరయ్య కాలనీ నుండి సెంట్రల్ స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఈ హేమచంద్ర కుమార్, మేనేజర్ రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ బాషా, ఆర్.ఓ సతీష్ కమలాకర్, ఏ.ఈ గోవిందప్ప, మెప్మా సి.ఓ చంద్ర శేఖర్, హెల్త్ అసిస్టెంట్ నెట్టికళ్ళు, మార్కెట్ యార్డు ఛైర్మెన్ జక్కల చెరువు ప్రతాప్, హాస్పిటల్ కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, మోడల్ స్కూల్ ఛైర్మెన్ పవన్ యాదవ్, సచివాలయ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, వర్కర్స్ సిబ్బంది పాల్గొన్నారు. సుందరయ్య కాలనీ నుండి సెంట్రల్ స్కూల్ వరకు 100 మొక్కటు నాటినట్లు కమిషనర్ బి.జబ్బార్ మియా తెలిపారు. ప్రస్తుతం మునిసిపాలిటీ ద్వారా ప్రతిష్టాత్మకంగా మొక్కలు నాటు కార్యక్రమం జరుగుతున్నది వీటిని కాపాడుకోవడం పట్టన ప్రజలందరి బాధ్యతగా రక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు.


గుత్తిలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ అధికారులు


గుత్తిలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ అధికారులు

# నేడు బెస్త సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్లకు సన్మానం

## జిల్లా అధ్యక్షులు కెవి రమణ..

**అనంతపురం రూరల్, అక్టోబర్ 18:**
ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి బెస్త సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్లుగా ఎంపికయిన వారికి ఆదివారం సన్మానం చేస్తున్నట్లు బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కెవి రమణ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు అనంతపురం నగరంలోని గంగపుత్ర కమ్యూనిటీ హాల్‌లో సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. బెస్త సంక్షేమ వృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్లుగా ఎంపికయిన బెస్త పవన్ కుమార్(అనంతపురం), బెస్త శ్రీనివాసులు(ధర్మవరం), బెస్త మనోహర్(హిందూపురం)కు బెస్త సేవా సంఘం అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాలో గల బెస్తలందరూ పార్టీలకు అతీతంగా హాజరుకావాలని ఆయన కోరారు.


పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఉప సర్పంచ్ కోటి గోపీనాథ్

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

**బత్తలపల్లి, అక్టోబర్ 18:**
బత్తలపల్లి మేజర్ పంచాయతీలో పరిశుభ్రతను నిరంతరం పర్యవేక్షిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు శనివారం దీపావళి కానుకగా వస్త్రాలను పంపిణీ చేశారు. పంచాయతీ ఉపసర్పంచ్ కోటి గోపీనాథ్, కార్యదర్శి నారాయణస్వామి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, వారు పంచాయతీలో పారిశుద్ధ్య ప్రమాణాలను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రతి పండగలో వారిని భాగస్వామ్యం చేయడం, గౌరవించడం తమ బాధ్యతగా భావించి ఈ దుస్తుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మేజర్ పంచాయతీ కార్మికులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## 22న మండల సర్వసభ్య సమావేశం

### ఎంపీడీవో రాజేంద్రప్రసాద్..

**అగళి, అక్టోబర్ 18 :**
మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంసమావేశ భవనంలో ఈనెల 22 వ తేదీ ఉదయం 10:30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈసమావేశానికి జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు,మండల అధ్యక్షులు, మండల ఉపాధ్యక్షులు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు,తదితర ప్రజాప్రతినిధులు,తప్పక హాజరు కావలసినదిగా కోరారు.అలాగే పంచాయతీ కార్యదర్శులు, ఇతర అన్ని శాఖల మండల స్థాయి అధికారులు,ప్రగతి నివేదికలతో తప్పక హాజరుకావాలని తెలిపారు. అట్లు హాజరుకాని అధికారుల వివరాలను తగు చర్యల నిమిత్తం జిల్లాఉన్నత అధికారులకు సమర్పిస్తామని తెలియజేశారు.

### పర్యావరణ పరిరక్షణ, ఉత్పాదకత పెంపునకు

# జీవన ఎరువులను ప్రోత్సహించాలి

### జీవన ఎరువుల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన .. జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా.రామసుబ్బయ్య..

**ముదిగుబ్బ అక్టోబర్ 18:**
రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, పర్యావరణహిత జీవన ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని శ్రీ సత్యసాయి జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా. రామసుబ్బయ్య రైతులకు పిలుపునిచ్చారు. ముదిగుబ్బ మండలంలోని జొన్నలకొత్తపల్లి సచివాలయంలో శనివారం నిర్వహించిన 'జీవన ఎరువుల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు' లో ఆయన పాల్గొని రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. జీవన ఎరువుల వినియోగం ద్వారా మట్టిలోని సూక్ష్మజీవక్రియలు మెరుగుపడి, పంటల


వేరుశెనగ పొలాన్ని పరిశీలించి సూచనలిస్తున్న జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా.రామసుబ్బయ్య


మాట్లాడుతున్న జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా.రామసుబ్బయ్య

ఉత్పాదకత పెరగడంతో పాటు మట్టిసారాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. జీవన ఎరువుల వాడకంతో రైతులకు ఖర్చు తగ్గుతుందని, పంటల నాణ్యతా మెరుగుపడుతుందని, పర్యావరణ సమతుల్యత నెలకొంటుందని ఆయన తెలియపరిచారు. రసాయనిక ఎరువుల అధిక వాడకంవల్ల భూసారం తగ్గి భూమి గుల్ల భారి పోతోందని, దీర్ఘకాలంలో వ్యవసాయ ఉత్పత్తి తగ్గుతుందని హెచ్చరించారు. సూడోమోనాస్, అజాటోబాక్టర్, రైజోబియం వంటి జీవ ఎరువులు పంటల వేర్ల పెరుగుదలలో, నత్రజని స్థిరీకరణలో మొక్కల రోగనిరోధకత పెంపులో ముఖ్యపాత్ర పోషిస్తాయని చెప్పారు. రైతులు స్థానికంగా అందుబాటులో ఉన్న జీవ ఎరువులను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవీంద్ర, విస్తరణ అధికారి మనోహర్, గ్రామ హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రియాంక, ఎంపీఈఓ తేజస్విని పలువురు రైతులు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం జీవ ఎరువుల తయారీ, వినియోగ విధానాలపై డా.రామసుబ్బయ్య రైతులలో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేస్తూ వారడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

# వక్క చెట్లు నరికివేత

### రైతులను దెబ్బతీయడానికి విష సంస్కృతికి ఆజ్యం ..

**రోళ్ల, అక్టోబర్ 18 :**
ఫలసాయానికి వచ్చిన వక్క చెట్లు నరికివేతకు గురైన సంఘటన హనుమంతనపల్లి గ్రామంలో చోటుచేసుకొంది. రైతులను దెబ్బతీయడానికి గుర్తుతెలియని వ్యక్తులు ప్రత్యక్షంగా ఎదురుకోలేక దొంగచాటున విష సంస్కృతికి ఆజ్యం పోస్తున్నారు. మండల పరిధిలోని హనుమంతనపల్లి గ్రామానికి చెందిన గోవిందప్ప తన పొలంలోని వక్క చెట్లను శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నరికివేశారు. దీంతో తాను పంట సాగు కోసం చేసిన ఖర్చుతో తీవ్రంగా నష్టపోయానని రైతు గోవిందప్ప ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాట్లు ఎ ఎస్ ఐ హీదాయతుల్లా తెలిపారు. గత సంవత్సరంక్రితం జూన్ మాసం లోబంద్రేపల్లి గ్రామంలో కృష్ణప్ప అనే రైతు పొలంలో గుర్తుతెలియని వ్యక్తులు వక్క మొక్కలను పెరికేసిన విషయం తెలిసిందే.అదేవిదంగా రెండు సంవత్సరాల క్రితం కల్లూరొప్పం గొల్లహట్టి గ్రామంలో దొడ్డి రప్ప అనే రైతుకు చెందిన పత్తి చెట్లను కూడా ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ధైర్యంగా ఎదురుకోలేక విష సంస్కృతికి ఆజ్యం పోస్తున్నారు.విష సంస్కృతికి తావు లేకుండా చూడాలని పోలీసులకు రైతులు విన్నవిస్తున్నారు.


గుర్తు తెలియని వ్యక్తులు నరికివేసిన వక్కచెట్లు

## ప్రతి పౌరుడు పర్యావరణ రక్షకుడిగా మారాలి

### స్వచ్ఛమైన గాలి ఆరోగ్యమైన జీవనం కోసం కృషి.. జడ్పిటిసి కోటి సుధా, ఎంపీడీవో నరసింహనాయుడు..

**బత్తలపల్లి, అక్టోబర్ 18:**
ప్రజలు స్వచ్ఛమైన, హరితమైన పర్యావరణం సృష్టించడంలో భాగస్వాములుగా మారాలని జడ్పిటిసి కోటి సుధా, ఎంపీడీవో నరసింహనాయుడు పేర్కొన్నారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు.అనంతరం పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన గాలి అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థులతో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులతో కలసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.
ఈ సందర్భంగా జడ్పిటిసి కోటి సుధా,ఎంపీడీవో నరసింహనాయుడు మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలిని ఆస్వాదిస్తే ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. విరివిగా మొక్కలు నాటి సంరక్షిస్తే మానవాళికి అవసరమైన ఆక్సిజన్ లభిస్తుందన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అప్పుడే స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. మొక్కలు లేకపోతే స్వచ్ఛమైన గాలి లభించక వాతావరణం కలుషితం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పంచాయతీ కార్యదర్శులు నారాయణస్వామి, ముత్యాలనాయుడు, పారిశుద్ధ్య కార్మికులు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

### స్వచ్ఛ గాలి అంశంపై అవగాహన ర్యాలీ.. ఎంఈఓ- 2 చంద్రశేఖర్ నాయుడు.. హెచ్ఎం ఆనందరెడ్డి..

**అగళి,అక్టోబర్ 18 :**
అగళిలో శనివారం మండల పరిషత్ ఆధ్వర్యంలో అధికారులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్


విద్యార్థులతో కలిసి పాఠశాల పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడు , ప్రధానోపాధ్యాయులు ఆనంద రెడ్డి


గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సుబ్బారావు,జెడ్పిటిసి ఉమేష్,కన్వీనర్ తిప్పేస్వామి,మార్కెట్ డైరెక్టర్ లు కెంచప్ప యాదవ్, శివరాములు, తదితర శాఖల సిబ్బంది విద్యార్థులచే స్వచ్ఛ భారత్ పై ప్రధాన వీధుల్లో సైకిల్ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణంలో మానవహారంగా ఏర్పడి అవగాహన కల్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో చెత్తాచెదారం తొలగించారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయం ప్రదేశాల్లో మొక్కల నాటారు.ఈ కార్యక్రమం లో ఈ ఓ ఆర్ డి పద్మ, పంచాయతీ కార్యదర్శి రంగనాథ్, ఆర్డబ్ల్యూఎస్ మండల రిసోర్స్ పర్సన్ వెంకటేష్ బాబు, డిజిటల్ అసిస్టెంట్ ఆనంద్, పంచాయతీ సర్పంచ్ లక్ష్మమ్మ,వార్డ్ మెంబర్ నాగరాజు,సచివాలయ సిబ్బంది,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## వాయు కాలుష్యం నియంత్రణపై ర్యాలీ

**గుడిబండ, అక్టోబర్ 18:**
గుడిబండలో శనివారం తహసీల్దార్ శ్రీధర్, ఎంపిడిఓ కేశవ రెడ్డి, స్థానిక సర్పంచ్ జి బి కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర -. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వాయు కాలుష్యం నియంత్రణపై అధికారులు, విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్లీన్ ఎయిర్ క్లీన్ ఎ పి నినాదంతో పురవీదుల గుండా ర్యాలీ నిర్వహించి బస్టాండ్ లో మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ వాయు


మొక్కలు నాటుతున్న ఎంపిడిఓ కేశవ్ రెడ్డి


మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీధర్

కాలుష్యం నియంత్రణకు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించి ఇందన రహిత వాహనాలు ఉపయోగిస్తే మంచి గాలి పీల్చడమే కాకుండా వారు ఆరోగ్యంగ ఉండవచ్చన్నరు. అలాగే మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ప్రతి ఒక్కరు ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో అలాగే తమ ఇంటి పరిసర ప్రాంతంలో మొక్కలు నాటలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీర నరేష్ పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ రెడ్డి,ఎ పి ఓ జగదీశ్ పారిశుద్ధ కార్మికులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ. సమావేశానికి హాజరైన మహిళా సభ్యులు

# మహిళా సంఘాల అభివృద్ధికి కృషి

**రోళ్ల, అక్టోబర్ 18 :**
మహిళా సంఘాల అభివృద్ధికి వెలుగు అధికారులు, సంఘసభ్యులు సమన్వయంతో కృషి చేయాలని సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న, ఎ పి ఎం నాగరాజు సూచించారు. స్థానిక శ్రీశక్తి భవనంలో శనివారం మండల సమాఖ్య ఆధ్వర్యంలో వార్షిక మహాసభ వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా 2024-2025 సంవత్సరం వార్షిక నివేదిక సమర్పించారు. వాటికి సభ్యులు ఆమోదం తెలిపారు.వార్షిక లెక్కలు 2024-2025 సంవత్సరం ఆడిట్ నివేదిక పై చర్చించి ఆమోదం తెలిపారు. 2024-2025 సంవత్సరం ఈసీ సమావేశంల నిర్వహణపై తీసుకొన్న నిర్ణయాలను ఆమోదం తెలిపారు. రాభోవు సంవత్సరం ప్రణాళికకు సంబందించిన బడ్జెట్ను ఈసమావేశంలో ఆమోదం తెలిపారు.కొత్తగా పాలక వర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. అధ్యక్షురాలుగా దొమ్మరాహట్టి గంగమ్మ,కార్యదర్శిగా రత్నగిరి పుట్టమ్మా,కోశాధికారిగా కొత్తపాళ్యం తాండ రోజా, ఉపాధ్యక్షురాలుగా రోళ్ల సల్మా, ఉపకార్యదర్శి గా వన్నాప్పపాళ్యం లక్ష్మినరసమ్మ, కొత్త ఓబీ మెంబెర్స్ గా అందరి సమక్షంలో ఎంపిక చేసారు.


కొత్త పాలక వర్గం సభ్యులతో అధికారులు నాయకులు.

ఈసందర్భంగా సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్,మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్, పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర లను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సీసీ లు గ్రామసంఘాల సభ్యులు నాయకులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణను సన్మానిస్తున్న వెలుగు సిబ్బంది. సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి ని సన్మానిస్తున్న వెలుగు సిబ్బంది

# స్వర్ణాంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమం

### పరిసరాల పరిశుభ్రత పాటించండి.. మండల అధికారులు నాయకులు..

**అగళి, అక్టోబర్ 18 :**
అగళిలో శనివారం మండల పరిషత్ ఆధ్వర్యంలో అధికారులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సుబ్బారావు, జెడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి,వ ార్కెట్ డైరెక్టర్లు కెంచప్ప యాదవ్, శివరాములు, తదితర శాఖల సిబ్బంది విద్యార్థులతో స్వచ్ఛ


మొక్కలు నాటుతున్న పంచాయతీ కార్యదర్శి రంగనాథ్, మండల నాయకులు


సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

భారత్ పై ప్రధాన వీధుల్లో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి అవగాహన కల్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో చెత్తాచెదారం తొలగించారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయం ప్రదేశాల్లో మొక్కల నాటారు.ఈ కార్యక్రమం లో ఈ ఓ ఆర్ డి పద్మ, పంచాయతీ కార్యదర్శి రంగనాథ్, ఆర్డబ్ల్యూఎస్ మండల రిసోర్స్ పర్సన్ వెంకటేష్ బాబు, డిజిటల్ అసిస్టెంట్ ఆనంద్, పంచాయతీ సర్పంచ్ లక్ష్మమ్మ,వార్డ్ మెంబర్ నాగరాజు,సచివాలయ సిబ్బంది,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు

# ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించాలి

## ఎంఈవో - 1 ఉస్మాన్ బాషాకు వినతి

**పెద్దకడబూరు, అక్టోబర్ 18 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని కంబలదిన్నె (ఎస్సీ) ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించాలని శనివారం పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ నాగరాజు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎమ్మార్సీ భవనంలో మండల విద్యాధికారి - 1 ఉస్మాన్ బాషాకు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల నందు దాదాపు 96 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులు ఒక్కరే ఉన్నారని తెలిపారు. దీంతో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త డీఎస్సీలోనైనా ఉపాధ్యాయులు వస్తారని ఆశించినప్పటికీ ఎవరూ రాలేదన్నారు. ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యా ప్రమాణాలు తగ్గిపోయే ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. దగ్గరలోనే ప్రైవేటు పాఠశాల ఉండడంతో చాలా మంది తల్లిదండ్రులు విద్యార్థుల టీసీలు ఇచ్చి తమ పిల్లల పేర్లను ఆన్లైన్ లో తొలగించాలని ఒత్తిడి తెస్తున్నారన్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే పాఠశాల మూతపడే అవకాశం ఉందని తెలిపారు. కావున జిల్లా విద్యాశాఖాధికారులు స్పందించి తమ పాఠశాలకు తరగతికి ఒకరు చొప్పున ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎంఈవో - 1 ఉస్మాన్ బాషాకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

## అంబేద్కర్ విగ్రహం ఆవరణ శుభ్రం చేయించాలి

**ఆదోని అక్టోబర్ 18:**
బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఉన్న ప్రదేశంలో ప్రతి పున్నమి, అమావాస్య రోజు బౌద్ధ కార్యక్రమాలు జరుగుతాయని, చెత్తాచెదారం వేయకుండా చర్యలు తీసుకోవాలని ఆదోని మున్సిపల్ కమిషనర్‌కు బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వినతి పత్రంఅందించారు. . ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్ రామలింగయ్య మాట్లాడుతూ ప్రజాసంఘాలకు, రాజకీయ పార్టీలకు, వివిధ కుల సంఘాల నాయకులు ఫ్లెక్సీలు కట్టకుండా చూడాలన్నారు. ఆదోని మున్సిపల్ కమిషనర్ తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహావరణంలో గడ్డి మొక్కలు పెరిగి అదేవిధంగా బాబా సాహెబ్ అంబేద్కర్ అభిమానులైన చాలామంది పాలాభిషేకం చేయడం వల్ల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పాలమరకలతో కూడి ఉంది శుభ్రం చేయాలన్నారు.. భవిష్యత్తులో ఏ రాజకీయ నాయకులైన ఏ కుల సంఘాల నాయకులైన ప్రజా సంఘాల నాయకులైన పాలాభిషేకం చేసేవారు ఎవరైనా కానీ విగ్రహానికి కాకుండా పెద్ద ఫోటో తెచ్చుకొని ఆయన విగ్రహ ఆవరణలో ఫోటోకు పాలాభిషేకం చేయాలన్నారు. భవిష్యత్తులో అలాంటి ఏవైనా జరిగినట్లయితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందనేసి మేము ముందుగా తెలియజేస్తున్నాం. అని అన్నారు. ఆదోని మున్సిపల్ కమిషనర్ గారికి మేము విన్నవించుకునేది ఒక్కటే బోధిసత్వ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రదేశంలో కార్మికుల ద్వారా శుభ్రంగా ఉండేలా తగు చర్యలు తీసుకుంటారరన్నారు. ఈ కార్యక్రమంలో శాంత రాజు, దాసరి రామాంజనేయులు పాల్గొన్నారు

## ఏసీబీ వలలో తుగ్గలి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

### రూ.13 వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన నరేష్..

**ఆదోని, అక్టోబర్ 18:**



తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఏఈ ఎసిబి అధికారులకు పట్టుపడ్డాడు. పత్తికొండ పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఓ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రెడ్ హ్యాండెడ్ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. ఆర్డబ్ల్యుసిఏఈ నరేష్ తుగ్గలి ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరుగా పని చేస్తున్నాడు. ఏఈ నరేష్ రూ 13 వేల లంచం పుచ్చుకుంటూ ఏసీ అధికారులకు పట్టుబడ్డాడు. ఎస్సీ కాలనీకి గ్రావెల్ రోడ్ బిల్లుల ఫైల్ క్లియరెన్ కోసం తుగ్గలి గ్రామానికి చెందిన ఎంపిటిసి రాజు ను ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్ యం బుక్ రికార్డు చేయాలంటే రూ 13 వేలు డబ్బు ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేశాడు. అంత ఇచ్చుకోలేనని చెప్పినప్పటికీ వినిపించుకోకుండా డబ్బులు ఇస్తేనే రికార్డు నమోదు చేస్తానని చెప్పాడు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ .రోడ్డు వర్క్ చేసి ఏడాదై గా ఎం బుక్ రికార్డు చేయక న్యాయబద్ధంగా చేయాల్సిన పని అనవసర తత్సరం చేస్తూ వేధించినట్లు తెలుస్తోంది. దీంతో విసిగిపోయిన బాధితుడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈకి డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శనివారం పక్క ప్లాన్ ప్రకారం ముందుగానే ఎంపీటీసీ రాజుకు ఏసీబీ అధికారులు కరెన్సీ నోట్లకు రసాయనాలు పూసి బాధితుడు చేతికి ఇచ్చారు.ఆ కరెన్సీనోటను తీసుకెళ్లి బాధితుడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్‌కు అందజేశారు. వెంటనే ఏసీబీ డీఎస్పీ కృష్ణారెడ్డి బృందం, ఏఈ నరేష్ ఏసీబీ అధికారులకు అడ్డంగా చిక్కాడు.అనంతరం పట్టుబడిన అవినీతి అధికారిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.విషయం స్థానికంగా పెద్ద సంచలనం అయ్యింది.. లంచాలకు రుచి మరిగిన అవినీతి అధికారుల వెన్ను లో వణుకు మొదలయ్యింది.లంచం ఏ ఉద్యోగి డిమాండ్ చేసిన కఠిన చర్యలు తప్పవని ఏసీబీ డిఎస్పి కృష్ణారెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారిని గోప్యంగా ఉంచుతామని అన్నారు.



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం. పెద్దకడబూరు సచివాలయం - 1 వద్ద మొక్కలు నాటుతున్న దృశ్యం. బసలదొడ్డిలో పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న దృశ్యం

# పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి సామాజిక బాధ్యత

## డిప్యూటీ ఎంపీడీవో జయరాముడు ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 18 :**
పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి సామాజిక బాధ్యతగా తీసుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో జయరాముడు అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన గాలి - ఆరోగ్యకరమైన జీవనం అనే నినాదంతో పెద్దకడబూరులోని సచివాలయం - 1 వద్ద మొక్కలను నాటారు. అలాగే మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులుగా గవిగట్టు మల్లికార్జున, చిన్నతుంబలం గ్రామంలో సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప, టీడీపీ గ్రామ అధ్యక్షులు నరసింహులు, కంబదహాల్ లో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప, నౌలేకల్ లో టీడీపీ నాయకులు నగేష్, రాజు ఆధ్వర్యంలో పరిసరాలను పరిశుభ్రం చేసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రమైన స్వచ్ఛమైన గాలి కోసం చెట్లు నాటడం, చెత్త కుప్పలను తొలగించడం చేయాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వల్ల ఏర్పడే విషపూరిత గాలితో క్యాన్సర్, శ్వాసకోశ వ్యాధులు వంటి సమస్యలు వస్తున్నందున ప్లాస్టిక్ దహనం చేయరాదన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జనను నివారించడం వల్ల కూడా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచవచ్చునని తెలిపారు. అలాగే మన ఆరోగ్యం మనం పీల్చే గాలి మరియు తాగేనీటిపైనే ఆధారపడినందున గ్రామాలన్నీ స్వచ్ఛంగా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చంద్రశేఖర్, ఏపీఎం శ్రీనివాసులు, స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ నారాయణ, వైసీపీ నాయకులు శివరాం, టీడీపీ నాయకులు తలారి అంజి, ఏక్ హనుమంతు, డీలర్ నాగప్ప, సాగునీటి సంఘం అధ్యక్షులు నారాయణ, మాల శివ, పంచాయతీ కార్యదర్శులు దస్తగిరి, గౌస్, సాయితేజ, సంధ్యారాణి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజు, టీడీపీ మండల కార్యదర్శి పూజారి ఈరన్న, బసవరాజు, చంద్ర, నాగరాజు, డీలర్ పెద్ద హనుమంతు, సచివాలయాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



నౌలేకల్‌లో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం. చిన్నతుంబళంలో చెట్లను కాపాడుతామని ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం.
కంబదహాల్‌లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రపై ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అజయ్ కుమార్

## ఆదోని ఇన్చార్జి సబ్ కలెక్టర్‌గా అజయ్ కుమార్

**ఆదోని అక్టోబర్ 18:**
ఆదోని సబ్ కలెక్టర్‌గా తోట అజయ్ కుమార్ శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన హంద్రీనీవా సుజల స్రవంతి కార్యాలయం సబ్ కలెక్టర్‌గా పని చేస్తున్నారు. ఇప్పుడు ఆదోని ఇన్చార్జి సబ్ కలెక్టర్‌గా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.



ఇంతకుముందు ఆదోని సబ్ కలెక్టర్గా పనిచేసిన మౌర్య భరద్వాజ్ సత్యసాయి జిల్లాకు సబ్ కలెక్టర్గా బదిలీ కావడం జరిగింది. ఆయన స్థానంలో తోట అజయ్ కుమార్ ను ఇన్చార్జి సబ్ కలెక్టర్‌గా నియమించారు.

# పర్యావరణాన్ని కాపాడడం అందరి బాధ్యత

**కోసిగి. అక్టోబర్ 18 :**
పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కోసిగి ఎంపిడిఓ ఈశ్వరయ్య స్వామి సర్పంచ్ అయ్యమ్మ తదితరులు అన్నారు ప్రభుత్వం మరియు జిల్లా ఉన్నతాధికారుల ఇంఛార్జి రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల ఆదేశాల మేరకు మూడవ శనివారం కోసిగిలో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సర్పంచ్ కుమారి అయ్యమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "స్వచ్ఛ మైన గాలి - ఆరోగ్యకరమైన జీవనము అనే నినాదంతో "బాలికల హైస్కూల్ విద్యార్థినీ లతో ర్యాలీ చేయించడమైనదని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థినీ లతో కలసి కోసిగిమండలం కూటమి నాయకులు గర్ల్స్ హైస్కూల్ ఆవరణంలో చెట్లు నాటడం జరిగింది.అనంతరం అందరి తో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమ లో సర్పంచ్ కుమారి. అయ్యమ్మ, మండల కూటమి నాయకులు మాజీ జెడ్పిటీసీ తోవి రామకృష్ణ మాణిక్య రాజు, జ్ఞానేశ్, జక్కనగేని వెంకటేసులు ఉపాధ్యాయులు ఖ లీల్ మహమ్మద్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



కోసిగి బాలికల హైస్కూల్లో మొక్కలు నాటుతున్న కూటమి నాయకులు



రాంపురంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం
వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

# డ్రైనేజ్ కాలువ, రోడ్డు ప్రారంభం పనులు ప్రారంభం

## టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్..

**కౌతాళం, అక్టోబర్ 18:**
మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీ డ్రైనేజ్ కాలువ, రోడ్డు ప్రారంభం పనులను టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్ ప్రారంభించారు. ఎన్టీఆర్ నగర్ కాలనీలోని కొద్దిరోజుల క్రితం వర్షం నీరు రావడంతో డ్రైనేజీ వసతి లేక ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్ కాలనీని సందర్శించి డ్రైనేజీ పనులు చేపడుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన జెసిబిలో పనులను ప్రారంభించిచారు. ఆటో చాంద్ బాషా నివాసం నుండి జెకెఎల్ఎస్ స్కూల్ వరకు జెసిబి సహాయంతో ఇరువైపులా డ్రైనేజ్





కాలువ, గరుసు రోడ్డు పనులు ప్రారంభించారు . దీంతో ఎన్టీఆర్ నగర్ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప, లిటౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్‌లికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సిద్దు, అబ్దుల్ రహిమాన్, మంజునాథ , రాజబాబు, ఎరిగేరి శ్రీరామ్, బిజెపి నాయకులు రామచంద్ర, ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



డ్రైనేజీ, రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కౌతాళం టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్, రోడ్డు పనులను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

# ఎమ్మిగనూరులో 87వ విశ్వశాంతి మహాయాగం

## పలువురికి ఆహ్వానాలు..

**పెద్దకడబూరు, అక్టోబర్ 18 :**
ఎమ్మిగనూరు పట్టణంలోని వీవర్స్ కాలనీ మైదానంలో శ్రీ కృష్ణ పీఠాధిపతి శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో 87వ విశ్వశాంతి మహాయాగానికి రావాలని విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, పెద్దకడబూరు ఖండ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి శనివారం పలువురికి ఆహ్వాన పత్రికలను అందజేశారు. మంత్రాలయం మండలంలోని రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేసి తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. అలాగే మాధవరం గ్రామంలో మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్రరెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. పెద్దకడబూరు గ్రామంలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసీపీ బూత్ కమిటీ తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డికి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వశాంతి మహాయాగానికి అందరూ ఆహ్వానితులన్నారు. ఈ నెల 31 నుండి వచ్చే నెల 14వ తారీఖు వరకు 15 రోజుల పాటు లోక కళ్యాణం కొరకు మహాయాగం అందరూ పూజా కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.



మాధవరంలో టీడీపీ ఇన్‌చార్జ్ రాఘవేంద్రరెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం
టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం



## వాహనాలదారులు సరైన పత్రాలు ఉంచుకపోవాలి

### అట్లూరు ఎస్సై రామకృష్ణయ్య..

**అట్లూరు, అక్టోబర్ 18:** అట్లూరు మండలంలోని బద్వేల్- కడప ప్రధాన రహ దారి సిద్ధవటం రోడ్డు ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపంలో శనివారంసాయంత్రం అట్లూరు ఎస్ఐ రామకృష్ణయ్య ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలు, బద్వేల్ రూరల్ సీఐ కృష్ణయ్య సూచనల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు ఎస్ఐ రామకృష్ణయ్య తెలిపారు. అనంతరం వాహనదారుల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, సరైన పత్రాలు లేనివారికి జరిమానాలు విధించినట్లు ఎస్సై రామకృష్ణయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పుల్లయ్య, శ్రీను, చంద్ర తదితరులు పాల్గొన్నారు



కృష్ణరాజపురం గ్రామంలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న నేతలు

## పేద ప్రజల ఆరోగ్యానికే రక్త పరీక్షలు

**రామకుప్పం, అక్టోబర్ 18:** ప్రజా సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రజల వద్దకే ఆరోగ్య రక్త పరీక్షలను నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం మణింద్రం పంచాయతీ కృష్ణరాజపురం గ్రామాల్లో 48 రకాలు రక్త పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతిరోజు ఉదయం 7 నుంచి 9 వరకు లోపు పలగొడుపున రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. మధుమేహం, లివర్, కిడ్నీ, కొలెస్ట్రాల్ తదితర పరీక్షలు నిర్వహించి ఫలితాలు మొబైల్ ద్వారా అందుతుందన్నారు. దీంతో ఆరోగ్య సమస్యలను గుర్తించి చికిత్సలు చేయించుకోవాలన్నారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, బూత్ కన్వీనర్ మోహన్, భానుమూర్తి ,చంద్రశేఖర్ రెడ్డి ,మంజునాథ్ గ్రామస్తులు పాల్గొన్నారు.



గురుకుల పాఠశాలలో విద్యుత్ లైనుకు తగులుతున్న చెట్లు

## గురుకుల పాఠశాలలో చెట్ల వేలం

**రామకుప్పం, అక్టోబర్ 18:** స్థానిక డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చెట్లు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రజనీకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో అడ్డంగా ఉన్న 67 చెట్లను తొలగించనున్నట్లు తెలిపారు. ఈనెల 22వ తేదీ ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనాలన్నారు.

## రెండు బైకులు ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

**అమరాపురం, అక్టోబర్ 18:** అమరాపురం తహశీల్ కార్యాలయం రోడ్డులో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. కుందుర్పి నుండి అమరాపురం తహసిల్దార్ కార్యాలయం రోడ్డులో బైక్ పై వెళుతున్న మంజునాథ్ కు కుడికాలు, కుడి చేయి విరిగింది అదేవిధంగా రాకేష్ కు ఎడమకాలు విరిగింది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్య చికిత్స కోసం 108 వాహనంలో మడకశిర ఆసుపత్రికి తరలించారు.



గాయపడిన మంజునాథ్

# స్వచ్ఛఆంధ్ర , స్వర్ణఆంధ్ర సాధనే లక్ష్యం

### కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ..

**దువ్వూరు, అక్టోబర్ 18** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర సాధనే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని అందుకు ప్రజలందరి సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం దువ్వూరు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో స్వచ్ఛఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ లు పాల్గొన్నారు. మొదట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం దువ్వూరు పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని సైకిల్ ర్యాలీని వారు జెండా ఊపి ప్రారంభించారు. ఎంపీడీఓ కార్యాలయం నుండి దువ్వూరు పట్టణం మూడు రోడ్ల కూడలి వరకు విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి, మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలను పర్యావరణ, పరిశు భ్రతను పాటించాలని ఉద్దేశంతో స్వచ్ఛఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఎంతో



విద్యార్థినులతో ర్యాలీగా వెళ్తున్న కలెక్టర్, ఎంఎల్ఏ



మాట్లాడుతున్న కలెక్టర్ చెరుకూరి శ్రీధర్.

ఉన్నతాశయంతో చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి మూడవ శనివారం అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలు భాగస్వామ్యమై అన్ని ప్రాంతాల్లో చేపట్టి విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఒక చెట్టు - ఒక జీవితం అనే నినాదంతో పచ్చదనం, పరిశుభ్రత తో పాటు స్వచ్ఛ మైన గాలి ఆవశ్యకతను గురించి ప్రజలకి, విద్యార్థులకు తెలియజేశారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ పచ్చదనం-పరిశుభ్రతను పాటించి అందరూ ఆరోగ్యంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ఉన్నతశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అందుకు ప్రజలు భాగస్వామ్యమై ఈ బృహత్రమైన కార్యక్రమాన్ని ముందుకు నడిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీపీవో రాజ్యలక్ష్మి, ఎంపీడీవో సుబ్బారెడ్డి, తాసిల్దార్ సంజీవరెడ్డి, సర్పంచ్ చెంద్రాయుడు, దువ్వూరు మండల తెదేపా అధ్యక్షులు బోరెడ్డి వెంకటరమణారెడ్డి,దువ్వూరు పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు, ఏవో అమర్నాథ్ రెడ్డి, ట్రాన్స్ కో ఏఈ రాజ్ కుమార్, ఎంఈవో భాస్కర్, దువ్వూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దువ్వూరు ఎస్ ఐ వినోద్ కుమార్ శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

# నిబంధనలు గాలికి.. కాసులు జేబులోకి...

### ప్రజల ప్రాణాలతో అధికారుల చెలగాటం
### కాసులిస్తే దుకాణాలు ఎక్కడైనా ఒకే..

**బద్వేల్, అక్టోబర్ 18:** బాణసంచా దుకాణాల ఏర్పాటులో అధికారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీపావళి పండుగ సందర్భంగా గతకొన్ని సంవత్సరాలుగా బాణసంచా దుకాణాల ఏర్పాటులో అధికారుల వైఖరి పట్ల విమర్శలు ఉన్నాయి. గతంలో పట్టణాలలో శివారున, గ్రామ శివారున మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేసుకుంటేనే అనుమతులు ఇచ్చేవారు. రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్ శాఖల సంయుక్త పరిశీలనతో అభ్యంతరాలు లేని విధంగా ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా బాణసంచా దుకాణాలకు అనుమతులు ఇవ్వవలసి ఉంది. గ్రామాలలో బాణసంచా దుకాణాలు ప్రతీ ఏటా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ దుకాణాలన్నీ జనసంచారం ఎక్కువగా ఉండే రహదారి వెంబడి ఏర్పాటు జరుగుతుంది. బద్వేల్ బైపాస్ రోడ్డు ,బద్వేల్ పట్టణం బద్వేల్ -కడప ప్రధాన రహదారి సిద్ధవటం రోడ్డు విద్యానగర్ లో నివాస గృహాల సమీపంలో పక్కనే దుకాణాలు అనుమతులు ఇచ్చేశారు. కాసులకు కక్కుర్తి పడి నిత్యం ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశంలో, నిత్యం వాహనాలు, బస్సులు ప్రయాణించే రహదారి ప్రక్కగా నివాసాల కు కూతవేటు దూరంలో, ఆలయాలు, కళాశాలలు, కళ్యాణ మండపాలు ఉన్న ప్రదేశంలో నిబంధనలు తుంగలో తొక్కి వ్యాపారులు సూచించిన ప్రాంతాలనే అధికారులు పరిశీలించడం విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాణాసంచా దుకాణాలను పట్టణానికి, గ్రామానికి దూరంగా ఎక్కువ ఖాళీ ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలి. అలా ఏర్పాటు చేసుకున్న చోట దుకాణానికి, దుకాణానికి మధ్యలో కనీసం మూడు మీటర్ల దూరం పాటిస్తూ తగినవిధంగా నీరు, ఇసుక అందుబాటులో ఉంచాలని నిబంధనలు ఉన్నా అవేమి అధికారులు పట్టించుకోకుండా వ్యాపారస్తులు కోరిన చోటే



జనసంచారం ఎక్కువగా ఉండే రహదారి వెంబడి బాణసంచా తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసుకోవటానికి అధికారులు స్థలాలు పరిశీలించడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికుల అభ్యంతరాలు మాకెందుకు.. మా జేబులో చిల్లర పడితే చాలు అన్నరీతిలో అధికారులు బాణసంచా దుకాణాలకు అనుమతులు ఇచ్చేశరన్న ఆరోపణలు ఉన్నాయి. పట్టణం లో బాణసంచా దుకాణాల ఏర్పాటుకు ఆయా ఏరియా లలో అనువైన మైదాన ప్రాంతాలు ఉన్నప్పటికీ ఆ ప్రాంతాలకు దుకాణాలు ఎందుకు తరలించడంలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మాకేమి ఉచితంగా అనుమతులు ఇవ్వడం లేదని, షాపుకు ఇంత చొప్పున అధికారులకు మామూళ్లు తోపాటు సంబంధిత అధికారుల అందరికీ పటాకులు ఇస్తేనే తమకు అనుమతులు ఇస్తున్నారంటూ వ్యాపారస్తులు బాహటం గానే అంటున్నారు.

# ఐదుగురు ఎర్రచందనం దొంగలు అరెస్టు

### 20 ఎర్రచందనం దుంగలు స్వాధీనం..

**నందలూరు, అక్టోబర్ 18 :** నందలూరు మండలం నిమదనమోహనపురం క్రాస్ రోడ్డుసమీపంలో ఐదుగురు ఎర్రచందనం దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 20 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ,మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ ఆదేశాల మేరకు రాజంపేట ఏ ఎస్ పి మనోజ్ కుమార్ హెగ్డే సూచనలు మేరకు, రాజంపేట రూరల్ ఇన్స్పెక్టర్ బీవీ రమణ, నందలూరు సిబ్బంది, అన్నమయ్య ఆర్ఎస్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలసి ఈనెల 17 వ తేదీన మధ్యాహ్నం 3.00 గంటలకు మండలం లోని ఎం ఎం పురం క్రాస్ రోడ్డు దగ్గరలో చాపల చిన్నయ్య పొలం కు ఉత్తర్రం వైపున గల కంప చెట్లలలోఆవుల రవికుమార్, పొత్తపి పెంచలయ్య, బండారు సందీప్, కానపర్తి వంశీకృష్ణ, ఇమిడి నాగరాజు అను



నందలూరు పోలీస్ స్టేషన్‌కు తరలించిన ఎర్రచందనం దుంగలు



పట్టుబడ్డ స్మగ్లర్స్‌తో ఎస్సై మల్లికార్జున రెడ్డి, పోలీసుల బృందం

వారిని అదుపులోనికి తీసుకొని వారు అక్రమంగా అడవిలోనికి వెళ్ళి ఎర్ర చందనం దుంగలను నరికి పై స్థలం వద్ద ఉంచిన 20 ఎర్ర చందనం దుంగలను తరలించేందుకు ప్రయత్నిస్తూ ఉండగా, అక్కడికి చేరుకున్న పోలీసులు,ఆర్ఎస్ టాస్క్ ఫోర్స్ సిబ్బందిని. చూసిపారిపోవడానికి ప్రయత్ని%శీ%చగా వారిని పట్టుకొని వారి వద్ద నుండి 20 ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ ఐ. తెలిపారు. వాటి బరువు సుమారు 512.9 కేజీలు ఉంటాయని వాటి విలువ సుమారు 6,85,000/- రూపాయలు ఉంటుంది అని తెలిపారు. ఈ కేసుకు సంబధించి ఇంకా కొంతమంది ముద్దాయి లు పరారీలో ఉన్నారని అన్నారు. ముద్దాయిలపై కేసు నమోదు చేసి, రిమాండ్ నిమిత్తం ఆర్ఎస్ కోర్ట్ తిరుపతి కి పంపించామని అన్నారు. ఈ కేసులో ప్రతిభ కనపరిచిన రాజంపేట రూరల్ సి.ఐ.బి.వి.రమణ, స్థానిక ఎస్సై మల్లికార్జున రెడ్డి , పోలీసు సిబ్బంది ని , అన్నమయ్య జిల్లా ఆర్ఎస్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది ని, అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ అభినందించారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం

**అట్లూరు, అక్టోబర్ 18:** అట్లూరు మండలంలోని కొండూరు గ్రామ బీసీ కాలనీలో నూతనంగా నిర్మించిన రామాలయం లో విగ్రహ ప్రతిష్ట జరిగి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని మూడో సంవత్సరం పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ పట్టాభి రామస్వామి సీతా రాముల కల్యాణాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. కల్యాణో త్సవాన్ని తిలకించేందుకు భక్తులు



సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



హాజరైన భక్తులు

అధికసంఖ్యలో తరలి వచ్చారు. అనంతరం రాత్రి రథోత్సవంలో సీతా,రాముల స్వామి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం, రాత్రి భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు రామాలయ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామోత్సవాన్ని తిలకించేందుకు రామభక్తులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మమ్మ.

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 18** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మమ్మ పేర్కొన్నారు. శనివారం పట్టణ పరిధిలోని రామేశ్వరం హై స్కూల్ నందు బాల్య వివాహాలపై బాల, బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ లక్ష్మమ్మ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలికలకు అలాగే 21 సంవత్సరాలలోపు బాలురకు వివాహం చేయడం చట్టం దృష్టిలో నేరమే కాకుండా వైసు రిత్యా చాలా సమస్యలు ఎదుర్కొంటారని తెలిపారు. అలాగే తక్కువ వయసులో వివాహం చేసుకుంటే రక్తహీనత, మహిళలకు గర్భసంచి కూడా చిన్నగా ఉండటం వల్ల వారికి జన్మించే పిల్లలు కూడా చాలా బలహీనంగా జన్మిస్తారని, వారి తనంతరం వారి వారి పిల్లల పిల్లలకు కూడా జన్యుపరంగా చాలా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారన్నారు.కాబట్టి తక్కువ వయసులో వివాహాలు చేసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తీవ్రంగా వేధిస్తాయని తెలిపారు. అంతేకాకుండా మహిళలు నెలసరి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు అలాగే పౌష్టికాహార విశిష్టత గురించి విద్యార్థులకు సూపర్వైజర్ లక్ష్మమ్మ వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూపర్వైజర్ లక్ష్మమ్మ

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**రొళ్ల, అక్టోబర్ 18 :** మండల పరిషత్ కార్యాలయం ఆవరణ, సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయం చుట్టూ పేరుకుపోయిన చెత్తచదరాన్ని సిబ్బందితో కలిసి తొలగించారు. అనంతరం ప్రతి ఒక్కరూ చెట్లునాటడానికి కృషి చేయాలని తెలియజేశారు అనంతరం చెట్లు నాటారు అనంతరం వన్నార్లపల్లి గ్రామంలో ఓ రైతు తన వ్యవసాయ బోరు బావికి ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శివ నారాయణ రెడ్డి,తహసీల్దార్ షేక్షావలి, ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రి, ఏపీఓ ఓబులేసు డాక్టర్. యోగానంద్, హెడ్ సిస్టర్ అలివేలి భాయ్,ఫార్మాసిస్ట్ సుధామణి ఐ.సి.టి.సి కౌన్సిలర్ ఆంజనప్ప,ల్యాబ్ టెక్నీషియన్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటుతున్న అధికారులు



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

**అమరాపురం, అక్టోబర్ 18:** అమరాపురం మండలం మద్దనకుంట క్రాస్ వద్ద ట్రాక్టర్ బైకును డి కొనడంతో ఉప్పర్లపల్లి గ్రామానికి చెందిన శివమ్మ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ప్రైవేటు వాహనంలో మెరుగైన చికిత్స కోసం కర్ణాటక కు తరలించారు. ఈమెతో హేమావతి వినోద్, రంగస్వామి లతోపాటు హేమావతి నుంచి అమరాపురం కి వస్తుండగా అమరాపురం నుంచి ఒక్క చిప్పతో వెళుతున్న ట్రాక్టర్ ఢీకొట్టడంతో ఈ ఘటన జరిగింది.

## కార్పొరేట్ కబంధ హస్తాల్లో విద్య, వైద్యం.. ప్రజల ఆశలు అడియాశలే..

**బత్తలపల్లి, అక్టోబర్ 18:** భారతావని స్వరాజ్యం సాధించి దాదాపు 80 ఏళ్లు అవుతున్నా, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, ప్రజల ఆశలు ఇంకా సార్థకం కాలేదనే చెప్పాలి. దేశంలో ఆర్థిక, సామాజిక అసమానతలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. దీనికి ప్రధాన కారణం, పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు అనుసరిస్తున్న తాత్కాలిక, ఉపశమనం కలిగించే విధానాలే తప్ప, శాశ్వత ప్రయోజనాలు కల్పించే మౌలిక వసతుల కల్పనపై సరైన దృష్టి లేకపోవడం. తాత్కాలిక ఉచిత పథకాలపై పునరాలోచన అవసరం. ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక తాత్కాలిక ఉచిత పథకాలు పేదలకు కేవలం ఉపశమనం మాత్రమే ఇస్తున్నాయి, కానీ శాశ్వత పేదరిక నిర్మూలనకు ఏమాత్రం ఉపయోగపడటం లేదు. పేదలు ఆర్థికంగా బలపడాలంటే, ప్రభుత్వాలు విద్య, వైద్యం, ఉపాధి, వసతి

### పేదరిక నిర్మూలనకు ఉచితాలు కాదు..
# శాశ్వత పరిష్కారాలే కీలకం

కల్పన వంటి శాశ్వత ప్రయోజనాలను చిత్తశుద్ధితో కల్పించాలి.

విద్య: పేదలపై పెనుభారం, ప్రభుత్వ వ్యవస్థపై అవిశ్వాసం. మానవ మనుగడకు, అభివృద్ధికి మూలం విద్య. బాలబాలికల ప్రాథమిక హక్కు అయిన విద్య ప్రస్తుతం అంగడిలో వస్తువుగా మారి, అత్యంత ఖరీదుగా తయారైంది. కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీ. నాణ్యమైన విద్యను ఉచితంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నా, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై విద్యార్థులు, తల్లిదండ్రుల విశ్వసనీయత పూర్తిగా క్షీణించింది. దీని ఫలితంగా, తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందనే భ్రమతో తల్లిదండ్రులు అర్హత ప్రమాణాలు లేని, ఫీజులపై నియంత్రణ లేని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల వైపు పరుగులు తీస్తున్నారు. పిల్లల ఫీజులు చెల్లించడం కోసం ఎగువ, దిగువ మధ్యతరగతి ప్రజలతో పాటు పేద తల్లిదండ్రులు కూడా ఒళ్ళు గుల్ల చేసుకుంటున్నారు, తీర్చలేని అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారు, తద్వారా కడు పేదరికంలోకి దిగజారిపోతున్నారు. పాలకుల వేల కోట్ల వ్యయం, నూతన సంస్కరణలు సైతం ప్రజల్లో ప్రభుత్వ విద్యపై ఉన్న చులకన భావాన్ని తొలగించలేకపోతున్నాయి. తల్లిదండ్రులకు ఉన్న ప్రైవేటు చదువుల భ్రమ తొలగాలంటే, ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలి. ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణంలో, అన్ని అర్హత ప్రమాణాలు కలిగి, ఉచితంగా విద్యను అందించే ప్రభుత్వ విద్యాసంస్థలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు విశ్వసనీయత కలిగేలా చూడాలి.

వైద్యం: పేదలకు అందని ద్రాక్ష, కార్పొరేట్ కబంధ హస్తాల్లో ఆరోగ్యం పేద ప్రజలు ఎదుర్కొంటున్న మరో ప్రధాన సమస్య వైద్యం. ప్రతి పేదవానికి సకాలంలో తగిన వైద్యం అందించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. వసతులు లేని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లలేక, ప్రైవేటు వైద్యం చేయించుకోలేని స్తోమత లేక పేద ప్రజలు అకస్మాత్తుగా వచ్చే అనారోగ్యాలతో తలడిల్లిపోతున్నారు. ప్రాణాపాయం కలిగించే తీవ్రమైన అనారోగ్యం వస్తే వారి బాధ వర్ణనాతీతం.

చిన్నపాటి అనారోగ్యానికే వేలకు వేలు ఖర్చు చేయాల్సి రావడం పేద, మధ్యతరగతికి పెను శాపంగా మారింది. విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, వసతి కల్పన వంటి శాశ్వత ప్రయోజనాలు కల్పిస్తేనే పేదరికం పూర్తిగా నిర్మూలించబడుతుంది. ప్రజలకు మౌలిక అవసరాలను పూర్తిస్థాయిలో, నాణ్యతతో ఉచితంగా లేదా అందుబాటు ధరల్లో కల్పించడమే నిజమైన సుపరిపాలన అని పాలకులు గ్రహించాలి. పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడితేనే స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు, దేశ ప్రజల ఆశయాలకు సార్థకత లభిస్తుంది.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లోభాగస్వాములు కండి

## కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు, అక్టోబర్ 18 :**
పర్యావరణహితం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో పది ప్రాంతాల్లో పర్యావరణహిత అవగాహన సైకిల్ ర్యాలీలు, మొక్కలు నాటే కార్యక్రమాలను శనివారం చేపట్టారు. అందులో భాగంగా స్థానిక ఎస్పీ బంగ్లా నుంచి బట్వాడి పాలెం కూడలి వరకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నేతృత్వంలో నెల్లూరు నగర పాలకసంస్థఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని నిర్వహించారు. అనంతరంనెల్లూరునగరపాలక సంస్థ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమాలు కమిషనర్ పాల్గొని మొక్కలను నాటి సంరక్షించే చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛతాహీసేవకార్యక్రమంలో భాగంగా" క్లీన్ ఎయిర్" అంశంపై కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. వాతావరణంలో వాయు కాలుష్యాన్ని తగ్గించి ప్రకృతికి స్వచ్ఛమైన వాయువులను అందించేందుకు ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని కర్బన ఉద్గారాలను తగ్గించే దిశగా పాటుపడాలని సూచించారు. కాలుష్యాన్ని పెంపొందించే పెట్రోల్, డీజిల్ ఆధారిత వాహనాలకుప్రత్యామ్నాయంగా సైకిల్, ఎలక్ట్రిక్ బైకులు, ఎలక్ట్రిక్ కారుల వాడకాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. వీలున్నంతలో ప్రతి ఒక్కరు స్వచ్ఛమైన వాయువులను అందించేపర్యావరణహితమైన మొక్కలను నాటి, వాటిని సంరక్షించే బాధ్యతలను చేపట్టాలని కమిషనర్ వివరించారు. వర్షాకాలం నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ప్రజలు నివాసం ఉండటం ప్రమాదకరమని, స్థానిక రెవెన్యూ అధికారులకు, లేదా వార్డు సచివాలయాలలో సమాచారం అందిస్తే వారికి తాత్కాలిక పునరావాస ఏర్పాట్లను కల్పిస్తామని కమిషనర్ తెలిపారు. దీపావళి పండుగ సందర్భంగా అగ్ని ప్రమాదాల సంభవించే మందుగుండు సామాగ్రితో కూడిన టపాసులను ఇళ్లలోనిల్వఉంచడంప్రమాద కరమని, బాణాసంచా కాల్చే సమయంలో ప్రజలంతా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. వర్షపు నీటి ప్రవాహానికి డ్రైను కాలువలలో అడ్డంకులు ఏర్పడకుండా శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిరంతరం అప్రమత్తంగాఉండిపర్యవేక్షించాలనికమిషనర్ఆదేశించారు.
ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలు వర్షాలకు సంబంధించి ఎలాంటి సహాయం పొందాలన్నా కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ 94940 18118 కు వాట్సాప్ ద్వారా లేదా ఫోన్ కాల్ ద్వారా సమాచారాన్ని అందజేయాలని కమిషనర్ సూచించారు. ఈకార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. కనకాద్రి, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్మోహన్ రావు, అన్ని విభాగాల అధికారులు, వార్డు సచివాలయకార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.



వివాహానికి ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

# కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో పెళ్లి కానుక

## సేవ, సహాయం, సహకారంతో ముందుకు సాగుతున్న కాకర్ల చారిటబుల్ ట్రస్ట్.. నవ వధువుకు పదివేల రూపాయల పెళ్లికానుక అందజేత..

**ఉదయగిరి, అక్టోబర్ 18:**
ఉదయగిరి మండల కేంద్రంలోని కోళ్ల వీధికి చెందిన షేక్ జానీ బాషా - దిల్ షాద్ దంపతుల కుమార్తె వివాహ సందర్భాన్ని పురస్కరించుకొని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరఫున 10 వేల రూపాయలను పెళ్లి కానుకగా స్థానిక నాయకులు ద్వారా పెళ్లి కుమార్తెకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నూతన వధూవరులకు హృదయపూర్వక ఆశీర్వాదాలు తెలుపుతూ, వారి జీవితాలు ఆనందం, ఐశ్వర్యం, పరస్పర ప్రేమతో నిండిపోవాలని ఆకాంక్షించారు. అంతేకాక, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అవసరమైన నిరుపేద కుటుంబాలకు విద్య, వైద్యం, వివాహ సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా అందజేయబడుతున్నాయని తెలిపారు. సామాజిక సేవ పట్ల భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చేపట్టి ప్రజలకు అండగా నిలుస్తామని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి అధ్యక్షుడు బొజ్జ శ్రీనివాసులు, స్థానిక నాయకులు, బంధువులు, స్నేహితులు పెద్ద ఎత్తున పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఆత్మకూరు నియోజకవర్గానికి 10వేల సోలార్ యూనిట్లు మంజూరు.. విద్యుత్ పొదుపుతో పాటు ఆదాయం .. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి..

**ఆత్మకూరు, అక్టోబర్ 18:**
పిఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఆత్మకూరు పట్టణ ప్రజలందరూ ముందుకు రావాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని ఒక ఇంటిపై ఏర్పాటుచేసిన సోలార్ ప్యానల్స్‌ను మంత్రి స్వయంగా పరిశీలించి, ఆ ఇంట్లో ఏసీ, టీవీ, గీజర్, ఫ్రిడ్జ్ సోలార్‌తో పనిచేస్తున్న విధానాన్ని యజమానిని అడిగి తెలుసుకున్నారు. తమకు సోలార్ విద్యుత్ వలన ఎంతో ఉపయోగంగా ఉందని, విద్యుత్‌బిల్లు చాలా తగ్గిందని వారు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ప్రత్యేకంగా అమలుచేస్తున్న పిఎం సూర్యఘర్ పథకంతో అనేక ప్రయోజనాలున్నాయన్నారు. ఆత్మకూరు నియోజకవర్గానికి సుమారు 10వేల పైగా సోలార్ యూనిట్లు మంజూరైనట్లు చెప్పారు. 2 కిలోవాట్లు, 3 కిలోవాట్ల మేరకు సామర్థ్యంతో ప్రతి ఇంట్లో ఈ యూనిట్లు ఏర్పాటుచేసుకోవచ్చున్నారు. 2 కిలోవాట్లకు ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్‌స్టాల్ చేస్తుందన్నారు. ఇతర వర్గాలకు సబ్సిడీతో అందిస్తుందని చెప్పారు. జీఎస్టీ ఐదు శాతానికి తగ్గడంతో పదివేల వరకు తగ్గింపు కూడా వర్తిస్తుందని చెప్పారు. ఇంటికి పోను మిగులు విద్యుత్ ద్వారా కూడా ఆదాయం సమకూరుతుందన్న మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రజలందరూ సోలార్ వైపు మొగ్గుచూపాలని పిలుపునిచ్చారు.



సోలార్ ప్యానెల్‌ను పరిశీలిస్తున్న మంత్రి ఆనం

# పెట్రేగిపోతున్న మైనింగ్ మాఫియా..

## యదేచ్ఛగా అక్రమ మైనింగ్, భారీగా పేలుళ్లు.. నిత్యం వందల టన్నుల తెల్ల(బంగారం)రాయి తరలింపు.. గూడూరులో రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియా ..



జెసిబి ద్వారా తెల్లరాయి అక్రమ తవ్వకాలు నిర్వహిస్తున్న దృశ్యం

**గూడూరు, అక్టోబర్ 18 :**
మైనింగ్‌లో ఆదాయం పెంచాలన్న ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తూ గూడూరు రూరల్‌లో మైనింగ్ మాఫియా కూటమి ప్రభుత్వానికి సవాల్ విసురుతోంది. ఏటా మైనింగ్ లాయల్టీల ద్వారా ఆదాయం 3వేల కోట్లుకు పెంచాలని మైనింగ్ మంత్రి కొల్లురవీంద్ర ఉన్నత స్థాయి అధికారులతో సమావేశం నిర్ణయించినా కనీసం ఒక్క రూపాయి లాయల్టీ లేకుండా వందల వేల టన్నులు తరలిపోతోంది. పభుత్వానికి కోట్ల రూపాయలు నష్టం సంక్షేమ పథకాలు అమలుకు ప్రభుత్వానికి ఆదాయం పెంచాలని సీఎం అహర్నిశలు శ్రమిస్తుంటే మైనింగ్ మాఫియా ఇక్కడ కోట్ల రూపాయలు ప్రభుత్వ సంపద అప్పనంగా దోచేస్తోంది. గూడూరు రూరల్ కందలిలో లీజులు ముగిసిన గెలాక్సీ మైన్‌లో అక్రమ్ మైనింగ్ వేల టన్నులు తెల్ల రాయితో పాటు అనేక ఖనిజాలు తరలిస్తున్నారు. రాయల్టీ లేదు,అనుమతులు లేవు. అయినా మనల్ని అడిగే వారు ఎవరు ఆపేవారు అంటూ మైనింగ్ మాఫియా రెచ్చిపోతోంది. ప్రభుత్వ భూమి మైనింగ్ లీజులు ముగిసినా లీజుదారులు సొంత భూమి లా వ్యవహరిస్తున్నారు. గెలాక్సీ మైన్‌లో నెంబర్ వన్ క్వాలిటీ తెల్లరాయి, ఇతర ఖనిజ నిక్షేపాల విలువ వేలకోట్లు ఉంటుంది. అందుకే లీజు ముగిసినా మైన్‌లో అక్రమ మైనింగ్ సాగిస్తున్నారు. అధికారులకు ముడుపులె చెల్లించి మైనింగ్ మాఫియా వందల కోట్ల రూపాయలు దోచుకుంటోంది. లీజులు ముగిసిన మైన్‌లో ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేసినా వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం లేదు. లీజుకు అప్లై చేస్తే మైనింగ్ చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చినట్టా అన్న ప్రశ్న ఇక్కడ తలెత్తుతోంది.
తిరుపతి జిల్లా గూడూరు రూరల్ మండలం కందలి సమీపంలో వున్న గెలాక్సీ మైన్‌కు 2024 నవంబర్ కు 50 ఏళ్ల లీజు గడువు ముగిసింది. గడువు ముగిసిన మైన్‌లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. కానీ ఇక్కడ పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ప్రభుత్వం లేదు నిబంధనలు లేవు, చట్టం లేదు, చట్టం అమలుపరిచే వారు లేరు, అసలు వ్యవస్థ లేదు అన్నట్టు లీజులు ముగిసిన మెన్‌లో విచ్చలవిడిగా అక్రమ మైనింగ్ చేస్తూ వందల కోట్ల రూపాయలు దోచేస్తున్నారు. ఏదైనా మైనింగ్ చేయాలంటే ముందుగా ప్రభుత్వం నుండి మైనింగ్ లీజుతో పాటు పర్యావరణం అనుమతులు, ఇండియన్ మైనింగ్ బ్యూరో అనుమతులు అవసరం. అనంతరం మైనింగ్ చేస్తే ఖనిజాన్ని బట్టి ప్రభుత్వానికి టన్నుకు ఇంత అని లాయల్టీ కట్టాలి. ఇలా ప్రభుత్వానికి ఆదాయం చేకూరుతుంది. కానీ గూడూరు రూరల్‌లోని కందలి లో ఉన్న గెలాక్సీ మైన్‌కు లీజులు ముగిసి సంవత్సరం పూర్తి కావస్తున్నా ప్రభుత్వం స్వాధీనం చేసుకోలేదు. ఇదే మైన్‌కు పాత యజమాని లీజులు మరో 20 ఏళ్ళు పొడిగించాలని అప్లై చేసుకున్నారు. కానీ ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు రాలేదు. కానీ ఈ గెలాక్సీ మైన్‌లో తెల్లరాయితో పాటు వందల కోట్ల రూపాయలు విలువ చేసే ఖనిజ నిక్షేపాలు విపరీతంగా వుండడంతో మైనింగ్ మాఫియా గెలాక్సీ మైన్‌ను వదిలి వెళ్ళేందుకు సిద్ధంగా లేదు. రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా మైనింగ్ చేస్తూ నిత్యం తెల్లరాయితో పాటు టన్నుల కొద్దీ ఖనిజం రాష్ట్రాలు తరలిస్తూ ప్రభుత్వ సంపద వందల కోట్లు ం అక్రమంగా దోచేస్తున్నారు. అక్రమ మైనింగ్ అడ్డుకోవాల్సిన జిల్లా మైనింగ్ అధికారులు,విజిలెన్స్ అధికారులు ఇతర శాఖల అధికారులు లో కొందరికి కవర్ల రూపంలో అందుతుండడంతో పాటు కూటమి ప్రభుత్వంలో చక్రం తిప్పుతున్న కొంతమంది కీలక నేతలు ఈ మైనింగ్ మాఫియాకు అండగా నిలబడడంతో గెలాక్సీ మైన్ లో నిత్యం అక్రమ మైనింగ్ మూడు యంత్రాలు ఆరు టిప్పర్లతో కళకళ లాడుతోంది. ఇప్పటికైనా అక్రమ మైనింగ్ వ్యవహారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల ఆరోగ్యభద్రతకు అత్యధిక ప్రాధాన్యత

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ .. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి..

**ఆత్మకూరు, అక్టోబర్ 18:**
పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ, వారికి అన్నివిధాల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన సభలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 111 మంది బాధిత కుటుంబ లబ్ధిదారులకు సుమారు రూ. 85.50 లక్షలు విలువైన సీఎం రిలీఫ్ పండ్ చెక్కులను ఆయా మండలాల కన్వీనర్లతో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులుపడకూడదనే ఉద్దేశంతోనే 175 నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు.




మున్సిపల్ కార్మికులకు కిట్లు పంపిణీ చేస్తున్న మంత్రి ఆనం

**మున్సిపల్ కార్మికులకు కిట్లు పంపిణీ**
ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్మికులకు రెండు జతల దుస్తులు, సామగ్రి గల కిట్లను మంత్రి ఆనం పంపిణీ చేశారు. 125 మంది మున్సిపల్ వర్కర్లకు ఆరు లక్షల విలువైన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరమణమ్మ, ఆర్డీవో పావని, కమిషనర్ గంగా ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులు పంపిణీ

## డాక్టర్ పాశం సునీల్ కుమార్ ..

**గూడూరు, అక్టోబర్ 18 :**
అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చికిత్స చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 35 లక్షల 97 వేల 820రూపాయుల- 55 చెక్కులను శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ పంపిణీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. గూడూరుకు చెందిన అరుంధతీయపాలెం దారా అర్చనకు రూ.30,028, అశోక్ నగర్ పుచ్చలపల్లి సుధాకర్‌కు రూ.71,900 ,నరసింగరావు పేట విశ్వనాధం రాధా రాణికి రూ. 1,25,373, రాణి పేట షక్ హబీబాకు రూ. 87,227, బొగ్గులదిబ్బ షేక్ హుస్సేన్ బీకి రూ. 25,000, బొగ్గులదిబ్బ ఆలకుంట వరలక్ష్మికి రూ. 25, 000, కరణాల వీధి కాలర్ యోగానానంద జ్యోతికి రూ. 37,142, నరసింగరావు పేట పల్లం స్వరాజ్య లక్ష్మికి రూ. 42,833, ఇందిరా నగర్, విదిమల్ల గురుతేజకు రూ.40, 834, గూడూరు మండలం చెన్నూరు గ్రామం మధిర బానుకు రూ. 24,001, చెన్నూరు-1 గ్రామం, ఒరేపల్లి మోహన్‌కు రూ. 45,000 చెన్నూరు గ్రామం ఇందుకూరి లక్ష్మీనారాయణ రెడ్డికు రూ. 51,087, తిరువెంగలాయపల్లి గ్రామం పనబాక కృష్ణయ్యకు రూ. 30,630, పురిటిపాలెం గ్రామం సైనపల్లి సీనయ్యకు రూ. 25,000, మిట్టత్మకూరు గ్రామం మేడబల్లి సుబ్రమణ్యంకు రూ. 20,524, మిట్టత్మకూరు గ్రామం రామిరెడ్డి గోపాల్ రెడ్డి కి రూ. 1,04,978, మేకనూరు గ్రామం పండరి చెంగయ్యకు రూ. 20,688, గొల్లపల్లి గ్రామం బుజ్జ పెంచలయ్యకు రూ. 71,900,నెల్లటూరు గ్రామం యల్లసిరి నీరజకు రూ.41,783, నాయుడుపాలెం గ్రామం యెల్లా జుహితకు రూ. 86,662, చింతవరం గ్రామం వేంపులూరు సీనయ్యకు రూ. 33,795, చిల్లకూరు మండలం చిల్లకూరు గ్రామం మన్నూరు బుజ్జమ్మకు రూ. 25, 166, కడివేడు గ్రామం కలిచేటి వెంకటయ్యకు రూ.90,020, కలవకొండ గ్రామం బుదురు అంకమ్మకు రూ. 24,762, ఎన్‌ఆర్ పల్లి గ్రామం పోతు రెడ్డి సురేష్ రెడ్డికి రూ. 50,800, పండ్లూరు పెంచలయ్యకు రూ. 44 406, అన్నంబాక గ్రామం ఆలకుంట సుబ్రమణ్యంకు రూ. 75,000, తిక్కవరం గ్రామం నరస చెంగమ్మకు రూ. 23, 920, చింతవరం గ్రామం కోట సుబ్రమణ్యంకు రూ. 39,214, చిల్లకూరు గ్రామం గోవిందు రవికి రూ. 51,150, గుమ్మల్ల దిబ్బ గ్రామం అక్కయ్యగారి వెంకటేశ్వర్లుకు రూ.1,69,010, పారిచెర్లవారి పాలెం గ్రామం షేక్ హెూసీనాకు రూ. 15,084, పారిచెర్లవారి పాలెం గ్రామం కొల్లు సుమతికి రూ.23,920, పారిచెర్లవారి పాలెం గ్రామం షేక్ షాదా బీకు రూ. 25,000,పొన్నవోలు గ్రామం కోనేరు సుబ్బమ్మకు రూ. 66,713, వల్లిపేడు గ్రామం శ్రీపతి నివేదితకు రూ. 23,400,ఉడతావారి పాలెం గ్రామం కల్తురి శ్రీ అశ్వీరకు రూ.39, 100, చెడిమల గ్రామం మల్లి అంకయ్యకు రూ.,40, 000, రామిరెడ్డి పాలెం గ్రామం ఏలూరు చంద్ర శేఖర్‌కు రూ. 39,595, కోట మండలం వెంకన్న పాలెం గ్రామం కుంచల సుమతికి రూ. 25,541, చెండోడు గ్రామం ముసునూరు శివా రెడ్డికి రూ.1,29,076, బాలిరెడ్డి పాలెం గ్రామం కాకి రామయ్యకు రూ. 42, 878, జాంద్రపేట గ్రామం పనబాక కృష్ణయ్యకు రూ.67,836, వాకాడు మండలం , వాకాడు గ్రామం షేక్ గౌస్ బాషాకు రూ. 35,000, వాకాడు గ్రామం కోటిలింగ గోపాల్‌కు రూ. 79,923, రెడ్డి దిబ్బ వాకడు గ్రామం కరావాల వెంకట కృష్ణయ్యకు రూ. 51,592, గొల్లపాలెం గ్రామం అవిసా అశ్వినికి రూ. 27,114, దుగరాజపట్నం గ్రామం తొగురు పోలమ్మకు రూ. 30,028, బాలిరెడ్డి పాలెం గ్రామం బట్ట కృష్ణయ్యకు రూ. 43, 008, దుగరాజ పట్నం గ్రామం కనకపల్లి వసంతమ్మకు రూ.1,53,826, చిట్టమూరు మండలం మల్లం గ్రామం, దువ్వూరు హేమలతకు రూ. 37,292, అలేటిపాడు గ్రామం పసల దామోదర్‌కు రూ. 48,000,షేక్ ఖాదరునిసాకు రూ. 26,5069, సయ్యద్ జలాలుద్దీన్‌కు రూ.4,53,999 చెక్కులు అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే ని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.





ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్



సాధారణ సర్వసభ్య సమావేశంలో మాట్లాడిన సర్పంచ్ మంజుల

# అభివృద్ధికి సహకరించండి

## విశ్వనాథరావుపేట సర్పంచ్ గండూరు మంజుల

**నెల్లూరు, అక్టోబర్ 18:**
ప్రజలు తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు వారికి జవాబుదారీతనంగా వ్యవహరించవలసిన బాధ్యత తమపై ఉందని, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి నెలలు గడుస్తున్నా వారు సహకరించడం లేదని విశ్వనాథరావుపేట మేజరు పంచాయతీ సర్పంచ్ గండూరు మంజుల ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ తమ పంచాయితీలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్న స్థితిలో ఉందని ఆక్రమణలు తొలగించి కల్వర్టు నిర్మిస్తే మురుగునీరు సాఫీగా కిందకు పోతుందని ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు విన్నవించిన వారు పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు వస్తూ పోతూ ఉంటారని తాము మాత్రం ప్రజలతో మమేకమై పనిచేయాల్సిన అవసరం ఉన్నందున ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. స్పందించిన ఎంపీడీవో త్వరలో సాంకేతిక నిపుణులతో అంచనాలు తయారు చేయించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న హార్టికల్చర్ అధికారులు

# ఉద్యాన పంటల క్లస్టర్ల ఏర్పాటుపై సమావేశం

**నెల్లూరు, అక్టోబర్ 18:**
ఉద్యానశాఖ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ అనుభంధ రంగములలో అనుభమున్న పారిశ్రామిక వేత్తలు, రైతు ఉత్పత్తిదారుల ఫెడరేషన్/కంపెనీలు / సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలు, ప్రాసెసర్స్ అభ్యుదయ రైతులకు ఉద్యాన పంటల క్లస్టర్ల ఏర్పాటు లాభలు వాటి పైన ఉద్యాన శాఖ వారు తెలియచేశానేజ ఈకార్యక్రములో విద్యాశాంకర్ మాట్లాడు తూ స్టేట్ హార్టికల్చర్ మిషన్ కాపీ నేషనల్ వారి సౌజన్యంతో ఉద్యాన పంటలలో హార్టికల్చర్ బోర్డు క్లిప్పర్ల ఏర్పాటు కొరకు అవసరమైన విధి, విధానాలు,ఇంప్లీమెంటింగ్ ఏజెన్సీ కి కావలసిన అర్హతలు, రైతు ఉత్పత్తి దారుల సంఘాల ఏర్పాటు మరియి సీడీపీ ద్వారా రైతులకు వచ్చు రాయితీలు,ఉద్యాన పంటలలో ప్రాసెసింగ్ చేయటం వల్ల వచ్చు లాభా మరియి యూనిట్ ఏర్పాటు కొరకు వచ్చు రాయితీలు, మొదలగు వాటి పైన క్షుణంగా వివరణ ఇచ్చినారు. యం.వి. సుబ్బారెడ్డి రైతులకు వచ్చు ఇబ్బందులు,వాటిని ఎదుర్కొ నుటకు సంఘాల ఏర్పాటు మరియి పంటలను ప్రాసెసింగ్ చేసుకొనుటం వలన కలుగు లాభాలు మరియ ఉద్యాన శాఖ ద్వారా వచ్చు రాయితీలను తెలియచేసినారు. ఈ కార్యక్రములో డిడియం నాబార్డ్ , పీడీ ఆత్మ వారు ఉద్యాన అధికారులు,అభ్యుధయ రైతుట, ప్రాసెసర్స్, రైతు సంఘాల పత్రినార్థులు, వ్యవసాయ అనుభంధ రంగరాల పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మారిన వైద్యం, విద్య

**నెల్లూరు, అక్టోబర్ 18 :**
పేద విద్యార్థులకు వైద్యం, విద్య అందని ద్రాక్షగా మారిందని వక్తలు అన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ నగరంలోని టౌన్ హాల్ రీడింగ్ రూమ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు ప్రభుత్వాలు చేస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేస్తే పేద బడుగు బలహీన వర్గాలు చాలా అన్యాయని గురవుతారని పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని ఈ ఒక్క నిర్ణయాన్ని ప్రభుత్వం ఎనుకకు తీసుకోపోతే త్వరలో జిల్లాలో ఉండే అన్ని గ్రామాలకు వెళ్లి కరపత్రాల ద్వారా బీసీ ఎస్టీ ఎస్సీ మైనారిటీ సోదరులను మరియు విద్యార్థులను ఐక్యమత్యం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణయ్య జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు జయప్రకాష్,ఎస్టీ సంఘ రాష్ట్ర నాయకులు జయవర్ధన్ ,బీసీవై పార్టీ కోవూరు నియోజకవర్గ సోమగోపాల్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ గౌడ్, అన్ని బీసీ సంఘాలు ఎస్సీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.





భజన చేస్తున్న సాయి భక్తులు

## లక్ష్మీ నర్సుపేటలో 100 గంటల దివ్య అఖండ నామ సంకీర్తన

**ఎల్ఎన్ పేట, అక్టోబర్ 18:**
లక్ష్మీ నర్సు పేట గ్రామంలో శ్రీ సత్య సాయి, షిరిడి సాయి మందిరం లో భగవాన్ శ్రీ సత్యసాయి 100వ జన్మదిన వేడుకల్లో భాగంగా 100 గంటల దివ్య అఖండ నామ సంకీర్తన వైభవం గా నిర్వహిస్తున్నారు. శనివారం మందిరం కన్వీనర్ మబగాపు. షణ్ముఖరావు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల మూడు నిమిషాల నుండి. 19 వ తేదీ రాత్రి 7 గంటల రెండు నిమిషాలు వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ100 గంటల దివ్య అఖండ నామ సంకీర్తనకు జిల్లా లోని 33 భజన బృందం గ్రూపులు సభ్యులు సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. లోక శాంతి కోసం, ఈ దివ్య నామ సంకీర్తన చేస్తున్నామన్నారు.



## సెయింట్ ఆన్స్ కాన్వెంట్ లో ముందస్తు దీపావళి వేడుకలు

**పాతపట్నం, అక్టోబర్ 18:**
స్థానిక సెయింట్ ఆన్స్ కాన్వెంట్ పాఠశాలలో శనివారం ముందస్తు దీపావళి వేడుకలను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయబృందం విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ దీపావళి పండుగ చీకట్లపై వెలుగుల విజయాన్ని సూచిస్తుంది. ఈ పండుగ మనలో ప్రేమ, శాంతి, సత్సంకల్పాల దీపాలను వెలిగించాలి. పటాకులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించి, పర్యావరణాన్ని కాపాడాలి" అని విద్యార్థులకు సూచించారు. దీపావళి విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ప్రిన్స్ లీ పాల్, సిస్టర్స్ శాంతి, జిస్సో అన్న, లీమా జాన్, ఆరవ తరగతి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు విద్యార్థులు వేసిన దీపావళి రంగవల్లులు అందరిని ఆకట్టుకున్నాయి.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

## తహసిల్దార్‌ను విధుల నుంచి తొలగించాలి

**పాతపట్నం, అక్టోబర్ 18:**
బీసీ మహిళను మానసికంగా వేధిస్తున్న కొత్తూరు తహసిల్దార్ ను తక్షణమే విధుల నుంచి తొలగించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు కూటికుప్పల సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. కొత్తూరు మండలం బలద గ్రామానికి చెందిన అరబోలు కమల తన సొంత ఇంటికి పొజిషన్ సర్టిఫికెట్ కోసం కొత్తూరు తాసిల్దారు వారికి దరఖాస్తు చేసి ఉన్నారు. తాసిల్దార్ కమలకు పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయుటకు బలద గ్రామానికి విఆర్ఓ ని పంపి పరిశీలన చేసి పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయుటకు సిద్ధం చేసుకున్నారు. అనంతరం తాసిల్దార్ వారు పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయుటకు కమలకు 30 వేల రూపాయలు డిమాండ్ చేశారన్నారు.

దీంతో నాయకులు అంతా మూకొమ్మడిగా శనివారం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుంటూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడారు. ఇలాంటి కీచక ఉద్యోగుల వల్ల మహిళలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు.

# ప్రజా భాగస్వామ్యమే దేశ ఆర్థిక బలానికి మూలాధారం

### సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్‌పై అవగాహన కార్యక్రమం.. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వై. శ్రీనివాసరావు..

**పాతపట్నం, అక్టోబర్ 18:**
పాతపట్నం పట్టణంలో "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్" అనే ప్రత్యేక కార్యక్రమానికి వేదికైంది. పలాస మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వై. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీ ప్రజల్లో మంచి చైతన్యాన్ని రేకెత్తించింది. సాధారణంగా "జీఎస్టీ" అంటే ప్రజలు ప్రభుత్వానికి చెల్లించే పన్ను అని మాత్రమే భావిస్తారు. కానీ శ్రీనివాసరావు వివరాల ప్రకారం, ఇది కేవలం పన్ను వ్యవస్థ కాదు దేశ ఆర్థిక వ్యవస్థను సరళతరం చేసే కీలక సంస్కరణ. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ ద్వారా వాహనాల కొనుగోలులో పన్ను తగ్గింపుతో ప్రజలు నేరుగా లాభపడుతున్నారు. అదే సమయంలో, ప్రభుత్వం కూడా పారదర్శక పన్ను వసూళ్ల ద్వారా ఆదాయాన్ని పెంపొందిస్తోంది. విద్యార్థుల్లో ఆర్థిక చైతన్యం.





మోటార్ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ర్యాలీ అనంతరం విజ్ఞాన్ స్కూల్ విద్యార్థులతో ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు సంభాషించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన లక్కీ డిప్ రూపంలో విద్యార్థులలో ఆసక్తి రేకెత్తించి, జీఎస్టీ వంటి ఆర్థిక అంశాలపై అవగాహన పెంచారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆర్థిక జ్ఞానం పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. "ప్రజలు వాహన పన్నులు సమయానికి, చట్టపరమైన మార్గంలో చెల్లిస్తేనే దేశం ముందుకు సాగుతుంది" అని శ్రీనివాసరావు స్పష్టంగా తెలిపారు. పన్ను ఎగవేత అనేది ప్రభుత్వ నష్టమే కాదు, ప్రజా సేవల నాణ్యతకు అవరోధమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ కార్యాలయ సిబ్బంది కొండా రెడ్డి, చిన్న, దుర్యోధన, స్థానిక వ్యాపారులు, డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొనడం ప్రజల భాగస్వామ్యానికి నిదర్శనం. పాతపట్నం వీధుల గుండా సాగిన ద్విచక్ర ర్యాలీ ప్రజల్లో విశేష ఆసక్తిని రేకెత్తించింది. సాధారణ ప్రజలకు క్లిష్టంగా కనిపించే పన్ను విధానాలను సులభంగా వివరించి, వాటి ద్వారా లభించే ప్రయోజనాలను ప్రజల ముందుంచడం ప్రభుత్వ యంత్రాంగం యొక్క ముఖ్య బాధ్యత. పాతపట్నంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం ఆ బాధ్యతను నెరవేర్చిన స్పష్టమైన ఉదాహరణగా నిలిచింది.

# 30న సత్య సాయి మందిరం ప్రారంభోత్సవం

### మూడు రోజులు ఉత్సవాలు.. రాష్ట్ర వ్యాప్తంగా సత్య సాయి శత జయంతి వేడుకలు .. రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు..

**హిరమండలం, అక్టోబర్ 18:**
హిరమండలంలోని దేవరశెట్టి వీధి లో నిర్మించిన నూతనం భగవాన్ శ్రీ సత్య సాయి సేవ మందిరం ఈనెల 30వ తేదీ ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర శ్రీ సత్య సాయి సేవ సంస్థల అధ్యక్షులు రఘుపాత్రుని లక్ష్మణరావు తెలిపారు. శనివారం ప్రారంభోత్సవం ఆహ్వాన పత్రిక ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ ఒకటో తేదీ వరకు మూడు రోజులు పాటు ప్రారంభోత్సవ ఉత్సవాలను నిర్వహిస్తామని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్, ఫిజియోథెరపీ సెంటర్, దీన జనులకు నిత్య నారాయణ సేవ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సత్యసాయి శత వర్ష జయంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు,నవంబర్ 13 నుండి 24 వ తేదీ వరకు బాబా పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 150 దేశాల నుండి విదేశీ ప్రతినిధులు వస్తున్నట్లు, యాత్రికులకు ఉచిత భోజన,వసతి సౌకర్యాలు, వైద్య సేవలకు 9 వేల సేవాదళ్ సభ్యులు నియామించినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ కృషి తో శ్రీకాకుళం రోడ్ నుండి పుట్టపర్తి కి ప్రత్యేక రైళు నడుపుతున్నట్లు తెలిపారు. జిల్లా నుండి 10 వేల మంది భక్తులు వస్తున్నట్లు తెలిపారు నవంబర్ 17న నుండి 24 వరకు చిత్రావతి నదిలో తెప్పోత్సవం,వేదొక్త హారతులు నిర్వహిస్తున్నట్లు



ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరిస్తున్న దృశ్యం

తెలిపారు. ధర్మవరం పుట్టపర్తి రైల్వే స్టేషన్ లో భోజనాలు ఏర్పాటు,ధర్మవరం వెళ్లే రైళ్ల ను పుట్టపర్తికి నడుపుతారని తెలిపారు. నవంబర్ 18 న శ్రీ సత్య సాయి పర బ్రహ్మోత్సవం వెండి రధములో బాబా ను పుట్టపర్తి పురవీధుల్లో ఊరేగింపు,సాయి కుల్వంత్ సభ మండపంలో 1008 మంది దంపతులచే శ్రీ సత్యసాయి సత్యనారాయణ వ్రతాలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ సమన్వయకర్త పి నాగేశ్వరరావు, స్కిల్ డెవలప్మెంట్ సమన్వయకర్త బి నరసింహమూర్తి, హిరమండలం శ్రీ సత్యసాయి సేవా సంఘం అధ్యక్షులు అందవరం. అబ్బాయి, గౌరవ అధ్యక్షులు అందవరం. వెంకట సురేష్, సెక్రెటరీ నందవరం వెంకట బుచ్చబ్బాయి, కోశాధికారి ఊన్న. వెంకటరమణ, హిరమండలం జోనల్ కన్వీనర్ చంటి మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

# అమరజ్యోతి పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలు

### విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తి పెంపు లక్ష్యం.. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కార్యక్రమం..

**పాతపట్నం, అక్టోబర్ 18:**
స్థానిక అమరజ్యోతి పాఠశాల ప్రాంగణంలో శనివారం నాడు జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో "చెకుముకి సైన్స్ సంబరాలు" ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించగా, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి, సృజనాత్మకత, తర్కశక్తి పెంపొందించడం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. పాఠశాల విద్యార్థులు సమాధానాలు రాస్తూ తమ ప్రతిభను ప్రదర్శించగా, అధ్యాపకులు మరియు నిర్వాహకులు విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం. సోమేశ్వరరావు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, విశ్లేషణాత్మక దృక్పథం పెంచుతుంది.



అమరజ్యోతి పాఠశాలలో టెస్ట్ రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులు



అమరజ్యోతి పాఠశాలలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులు

పుస్తకాలకే పరిమితమైపోకుండా, జీవితంలో ప్రతి అంశాన్ని సైన్సు కోణంలో ఆలోచించే శక్తిని ఇస్తుంది" అని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఇప్పిలి మురళీకృష్ణ మాట్లాడుతూ, ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపు, సైన్సు పై ఆసక్తి కలిగిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొని, సైన్స్ ప్రదర్శనలు, క్విజ్లు, చిన్న ప్రయోగాలతో కార్యక్రమాన్ని రంజింపజేశారు. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల ఉత్సాహ నినాదాలతో మార్మోగింది. జన విజ్ఞాన వేదిక ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తూ, పాఠశాల స్థాయి నుంచే శాస్త్రీయ ఆలోచనల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో కూడా శాస్త్రీయ చైతన్యం పెంపు దిశగా ఒక నూతన దిశగా నిలుస్తున్నాయి. చెకుముకి సైన్స్ సంబరాలు కేవలం పోటీలు కావు భవిష్యత్ శాస్త్రవేత్తలకు దారితీసే శిక్షణా వేదికలు. అమరజ్యోతి విద్యార్థులు చూపిన చురుకుదనం, విద్యా రంగంలో పాతపట్నం ప్రతిష్టను మరింతగా పెంచింది.

# అమరజ్యోతిలో ముందస్తు దీపావళి వేడుకలు

**పాతపట్నం, అక్టోబర్ 18:**
స్థానిక అమరజ్యోతి పాఠశాలలో శనివారం నాడు ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా, ఆనందంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పాఠశాల ఆవరణను రంగురంగుల దీపాలతో, అలంకరణలతో మెరిసేలా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా విద్యార్థులు దీపావళి పండుగ సాంస్కృతిక ప్రాధాన్యతను ప్రతిబింబించే పాటలు, నృత్యాలు, నాటికలతో సందడి చేశారు. చిన్నారులు రంగురంగుల దుస్తుల్లో పాల్గొనడంతో పాఠశాల ఆవరణ పండుగ వాతావరణాన్ని



టపాసులు కాలుస్తున్న పిల్లలు, తల్లిదండ్రులు



టపాసులు కాలుస్తున్న పిల్లలు, తల్లిదండ్రులు

సంతరించుకుంది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. సోమేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ ఇప్పిలి మురళీకృష్ణ, అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ప్రిన్సిపాల్ సోమేశ్వరరావు మాట్లాడుతూ "దీపావళి పండుగ చీకట్లపై వెలుగుల విజయాన్ని సూచిస్తుంది. ఈ పండుగ మనలో ప్రేమ, శాంతి, సత్సంకల్పాల దీపాలను వెలిగించాలి. పటాకులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించి, పర్యావరణాన్ని కాపాడాలి" అని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయగా, అందరి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది..

# అంతర్జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు

**హిరమండలం అక్టోబర్ 18:**
అంతర్జాతీయ బాలిక దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా శనివారం హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికలకు, బాలలు హక్కులు -రక్షణ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా సాధికారత హక్కులు, రక్షణ పై వ్యాసరచన, క్విజ్ పోటీలు ఆటలు పోటీలు నిర్వహించారు. విజేతలకు పాఠశాల విద్య కమిటీ చైర్మన్ సింహాద్రి కళ్యాణి బహుమతులు అందజేశారు. పాఠశాల హెచ్ ఎం తులాగపు కేశవరావు , ఉపాధ్యాయులు సి హెచ్ సత్యనారాయ, సిబ్బంది, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి శాసనం దేవి, అంగన్వాడీ కార్యకర్తలు వి మధు బాల, పి. అనసూయ, జే. కాంతమ్మ, ఉ. కామేశ్వరి పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న పాఠశాల చైర్మన్ కళ్యాణి



నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోవిందరావు

## శ్రీ నీలమణి దుర్గ దేవాలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం

### ఎమ్మెల్యే మామిడి గోవిందరావు..

**పాతపట్నం, అక్టోబర్ 18:**
ఉత్కలాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఆలయం ఆవరణలో నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు హాజరయ్యారు. కార్యక్రమంలో నూతన చైర్మన్‌గా అక్కంధ్ర సన్యాసిరావు బాధ్యతలు స్వీకరించగా, కొత్తగా నియమితులైన కార్యవర్గ సభ్యులు దేవి ఆశీస్సులతో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోవిందరావు అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. తదుపరి సభను



ఉద్దేశించి మాట్లాడుతూ, ఎమ్మెల్యే గోవిందరావు అన్నారు "శ్రీ నీలమణి దుర్గ అమ్మవారు మనందరికీ ఆరాధ్య దైవం. అమ్మవారి ఆలయం అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉంది. పాతపట్నం ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి నన్ను నిబద్ధుడిగా భావించవచ్చు," అని తెలిపారు. అలాగే ఆయన పేర్కొన్నారు "ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల అనంతరం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలసి, అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం వినతి పత్రం సమర్పించి ప్రత్యేక చర్చ జరిపాను. త్వరలోనే ఆలయానికి నిధుల కేటాయింపు జరుగుతుందని నమ్మకం వ్యక్తం చేస్తున్నాను," అని చెప్పారు ఈ. కార్యక్రమంలో ఆలయ ఈవో టి. వాసుదేవరావు, సిబ్బంది, దేవాదాయ శాఖ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో అభివృద్ధి మౌలిక పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే ఎంజీఆర్ ..

**పాతపట్నం, అక్టోబర్ 18:**
పాతపట్నం మండలం బడ్డుమర్రి పంచాయతీ బొమ్మిక గ్రామంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ (బాలికల) ఆశ్రమ పాఠశాలలో అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల నిర్మాణ పనులకు శనివారం నాడు నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులతో భోజనం చేస్తూ పరస్పర మట్లాడుతూ వారి అవసరాలు,అభివృద్ధి అంశాలపై అవగాహన పొందారు. తదనంతరం ఎమ్మెల్యే గమాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థను సమూలంగా మార్చే దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ తీసుకొస్తున్న పలు చారిత్రాత్మక మార్పులను కొనియాడారు. ప్రతి గ్రామంలో విద్యా సదుపాయాలను బలోపేతం చేసి, ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులను అందించాలన్న లోకేష్ దృక్పథం అభినందనీయమని తెలిపారు. పాఠశాలలో కొత్త తరగతి గదులు, వసతి గృహం, భోజనశాల, పరిశుభ్రమైన మరుగుదొడ్లు మరియు తాగునీటి సదుపాయాల నిర్మాణంతో విద్యార్థినులకు మెరుగైన విద్యా వాతావరణం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



శంకుస్థాపన అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంజీఆర్

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

### శాసనసభ్యులు మామిడి గోవిందరావు..

**పాతపట్నం, అక్టోబర్ 18:**
వాతావరణంలో కాలుష్యం నివారించడానికి ప్రజలంతా నడుము కట్టాలని పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా శ్రీ నీలమణి దుర్గ ఆలయంలో ఆయన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మోటార్ వెహికల్స్ వాడకం తగ్గించి కాలుష్య రహిత వాహనాల వినియోగాలు పెంచాలన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఒక మొక్క నాటి అది పెరిగే వరకు దాని సంరక్షణ బాధ్యత చేపట్టాలని సూచించారు. తక్కువ దూరం ప్రయాణం చేసేటప్పుడు సైకిలు వాడకం చేయాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మంటలు వేయడం చేయకూడదని చెప్పారు . ప్రతి ఒక్కరిలో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు బండి రవివర్మ, నీలమణి దుర్గ చైర్మన్ అక్క ఆంధ్ర సన్యాసిరావు, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పైల బాబ్జి ,పట్టణ టిడిపి అధ్యక్షులు సైలాడ సతీషు, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు,తాసిల్దార్ ప్రసాదరావు ఎంపీడీవో రమణమూర్తి, స్థానిక ఈవో రామచంద్ర కూటమి నాయకులు, పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు.

# పచ్చని చెట్లు -ప్రగతికి మెట్లు

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రలో మొక్కలు నాటిన అధికారులు ..

**ఆత్మకూరు, అక్టోబర్ 18**

మండల పరిధిలోని అన్ని గ్రామాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా అధికారులు ప్రజాప్రతినిధులు శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లీన్ ఎయిర్ (స్వచ్ఛమైన గాలి)అనే అంశాన్ని ఈ కార్యక్రమంలో చేపట్టారు. ఈ కార్యక్రమం లో భాగంగా పర్యావరణాన్ని పరిశుభ్రతను పాటిస్తూ కాలుష్య నివారణ కొరకు మొక్కలను అన్ని పంచాయతీలలో నాటారు. మండల కేంద్రంలో మండల కార్యాలయాల సముదాయంలో మొక్కలు నాటారు. కాలుష్య నివారణ కొరకు నెలలో ఒకరోజు ద్విచక్ర వాహనాలు, కార్లు మొదలగు వాటిని వాడకుండా బస్సులలో ప్రయాణించాలని ఎంపీడీవో సూచించారు. సైకిళ్ల వాడకం


ఆత్మకూరు మండల కార్యాలయాల ప్రాంగణంలో మొక్కలు నాటిన అధికారులు ప్రజాప్రతినిధులు


ఆత్మకూరు హైస్కూల్ నుంచి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెంచాలని ఇందనాన్ని వృధా కాకుండా మన ఆరోగ్యం కాపాడుకునే విధంగాను సైకిళ్ల వాడకం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు హై స్కూల్ నుంచి ర్యాలీ నిర్వహించారు. పి యాలేరు రోడ్డు సర్కిల్లో మానవహారం ఏర్పాటు చేశారు . అపరిశుభ్రంగా ఉన్న ఆర్టీసీ బస్సు ప్రాంగణము శ్రమదానంతోను యంత్రముల సహాయంతోను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి లక్ష్మీనరసింహ, తహసిల్దార్ లక్ష్మీనాయక్, ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ శివకుమార్, ఎంఈఓ నరసింహారెడ్డి, ఉపాధిహామీ ఏపీవో వెంకట నారాయణ, ప్రజా సంఘాలకు చెందిన శ్రీనివాసులు శశాంక్ చౌదరి ,వెలుగు ఏపీఎం పద్మావతి, పంచాయితి కార్యదర్శి సాదిక్ వలి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ పార్వతి, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి, అధ్యాపక సిబ్బంది, సచివాలయం సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, మహిళా సంఘాల వారు పాల్గొన్నారు.

# స్టార్ ప్యారడైజ్ హైస్కూల్‌లో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

**యాడికి, అక్టోబర్ 18 :**

యాడికి మండల కేంద్రంలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్‌లో శనివారం స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయకుమారి బాలిక విద్య, పోషణ, ఆరోగ్యం, బాల్య వివాహల వలన అనర్థాలు, స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలిక విద్యతోనే సమాజంలో మార్పు తీసుకురావచ్చు అని తెలిపారు. బాలికలను ప్రతి ఒక్కరిని చదివించేలా తల్లిదండ్రులు కృషి చేయాలని తెలిపారు. పోషణ,ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర లో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


స్టార్ ప్యారడైజ్ పాఠశాల విద్యార్థినులతో మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి


స్టార్ ప్యారడైజ్ పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా మొక్కలు నాటుతున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి అంగన్వాడి టీచర్లు విద్యార్థులు విద్యార్థులు

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను

# ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

### మంత్రి కేశవ్ చొరవతో మండలంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి.. గ్రామ సచివాలయ అధికారుల పనితీరుపై దృష్టి సారించాలి.. ఎంపీపీ పెద్దన్న, టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య..



మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పెద్దన్న

**బెళుగుప్ప, అక్టోబర్ 18:**

రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని గ్రామాల్లో ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత సంబంధిత శాఖ అధికారుల దేనని ఎంపీపీ పెద్దన్న,టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున పెద్ద తిప్పయ్య లు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన బెళుగుప్ప ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన మండల సాధారణ సర్వ సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ పెద్దన్న మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను కోట్లాది రూపాయలతో అమలు చేస్తున్నారన్నారు ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బెళుగుప్ప మండలంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ కొట్లాది రూపాయలతో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. మండలంలో 5692 మందికి 2.44 కోట్ల రూపాయలతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను,1745 మంది రైతులకు 7 వేల హెక్టార్లలో డ్రిప్ సౌకర్యం కల్పించారన్నారు. అనంతపురం వయా బెళుగుప్ప మీదుగా రాయదుర్గం వరకు రోడ్డు నిర్మాణంలో భాగంగా బూదిగుమ్మ వద్ద 93 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం, కోనాపురం విరుపాపల్లి, నరసాపురం, తగ్గుపర్తి,ఎర్రగుడి, హనీమిరెడ్డిపల్లి గ్రామాలకు కోట్లాది రూపాయలతో బీటీ రోడ్ల నిర్మాణం, 9 గ్రామపంచాయతీ నిర్మాణాల కోసం నిధుల మంజూరు. ఇలా ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్ అనిల్ కుమార్

అభివృద్ధితోపాటు ప్రస్తుతం సూపర్ జీఎస్టీ పేరుతో ఒక్కరికి సంవత్సరానికి 15వేల రూపాయలు మిగిలే విధంగా జీఎస్టీ తగ్గించారన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ, హార్టికల్చర్, గృహ నిర్మాణం, విద్యుత్ శాఖ, ఉపాధి హామీ పథకం, విద్య, వైద్యం,వెలుగు, ఐసిడిఎస్, మైక్రో ఇరిగేషన్, పంచాయతీ రాజ్ శాఖల వారీగా అభివృద్ధితోపాటు, ప్రభుత్వం కొత్తగా ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. అయితే ముఖ్యంగా ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు గ్రామాల్లో స్థానిక నాయకుల అనుసంధానంతో గ్రామ సభలను ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఇది ప్రజలకు ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వము ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన లేకపోవడంతో కొంతమంది ప్రజలు నష్టపోతున్నారన్నారు. వివిధ శాఖల అధికారులు కార్యాలయాలలో ఉండకుండా గ్రామాల బాటన పట్టి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత చాలా ఉందన్నారు. ముఖ్యంగా వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ , డ్రిప్ మైక్రో ఇరిగేషన్, సబ్సిడీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తహసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మండలానికి 400 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్ మంజూరు కావడం, దీంతో ప్రజలకు ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈనెల 25 తేదీ లోపు ప్రతి రైతు క్రాప్ బుకింగ్ చేయించుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు కూడా అర్హులైన వారికి స్థలాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామ సచివాలయాలలో కొంతమంది సచివాలయ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సచివాలయాలకు మూడు గంటలకే తాళాలు వేసి వెళ్తున్నారని, విధులలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో లక్ష్మీనారాయణ కు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీపీ పెద్దన్న, తహసిల్దార్ అనిల్ కుమార్ ఎంపీడీవో లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ లు పుష్పావతి, సురేఖ,టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, మండల కన్వీనర్ నరసాపురం ప్రసాద్, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని,పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించాలంటున్న టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య.

## శ్రీ ఋషి శృంగ మహాముని, శ్రీ రంగరాయల 16వ అన్నదానం కార్యక్రమం

**శింగనమల, అక్టోబర్ 18:**

శింగనమల క్లాస్ పరిధిలోని శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి 16వ శనివారం అన్నదాన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శింగనమల మండలం, బండమీద పల్లి గ్రామానికి చెందిన మాలపుల బయన్న కుమారులు ఆనంద్ యాదవ్, జక్కల రామ్ చరణ్ యాదవ్ లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆనంద్ యాదవ్, రామ్ చరణ్ యాదవ్ లు మాట్లాడుతూ... శ్రీ ఋషి శృంగ మహాముని, శ్రీ రంగరాయల వారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. స్వామి వారి అనుగ్రహం కోసం ఈ 16 శనివారాల అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో స్వామి వారి భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. భక్తులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించినందుకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణంలో నిండిపోయాయి.


అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులు

## గుత్తి డీజిల్ షెడ్‌లో తనిఖీలు

### గుంతకల్లు డివిజనల్ రైల్వే అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్..

**గుత్తి, అక్టోబర్ 18:**

గుత్తి రైల్వే ఏరియాలో శనివారం గుంతకల్లు డివిజనల్ రైల్వే అసిస్టెంట్


గుత్తి డీజిల్ షెడ్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న సౌత్ సెంట్రల్ రైల్వే పి సి ఈ కమిటీ సభ్యులు



గుత్తి డీజిల్ షెడ్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న సౌత్ సెంట్రల్ రైల్వే పి సి ఈ కమిటీ సభ్యులు

మేనేజర్ సుధాకర్ పర్యటించారు. గుత్తి రైల్వే ఇన్నిట్యూట్ , టెన్నిస్ కోర్టు, జిమ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైల్వే ఇన్నిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న టేబుల్ టెన్నిస్ కోర్టును పరిశీలించి టెన్నిస్ ప్లేయర్లను పరిచయం చేసుకుని వారితో కలిసి టెన్నిస్ ఆడారు. రైల్వే ఇన్‌స్టిట్యూట్ ద్వారా కార్మికులకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి ఆరా తీశారు. గుత్తి రైల్వే ఇన్‌స్టిట్యూట్‌ను సందర్శించి రైల్వే కార్మికులకు అవసరమైన మానసిక ఉల్లాసాన్ని కల్పించడానికి ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

## పది రోజులుగా తాగునీటి సమస్య

**రోళ్ల, అక్టోబర్ 18 :**

మండలంలోని దాసప్పాపాళ్యం గ్రామంలోని రెండు బోర్ లు చెడిపోయిన కారణంగా తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు. గ్రామంలో రెండు వందలకు పైగా ఇళ్లు ఉన్నాయి ఆ గ్రామానికి రెండు బోర్ బావులు ప్రజల దాహార్తి తీర్చేవి ఉన్నా



ఫలంగా రెండు బోర్ బావులు మారమ్మతుకు రావడం తో రెండింటి మోటార్ లు పైపులు పైకి లాగేసి పది రోజులైనా మారమ్మత్తు చేయించి మోటర్‌లు అమర్చకపోవడంతో తాము నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వైసిపి సీనియర్ నాయకుడు జయరాం రెడ్డి పరామర్శించినవైసీపీ నాయకులు

**కనేకల్, అక్టోబర్ 18:**

వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు క్లాస్ వన్ కాంట్రాక్టర్ కలేకూర్తి జయరాం రెడ్డి ఇటీవలే హృదయ సంబంధ వ్యాధితో సర్జరీ చేయించుకుని తిరిగి వచ్చిన సందర్భంగా కనేకల్ మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కనేకల్లో శనివారం జై రామ్ రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ ఆయన దేవుడి దయవల్ల తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జయరాం రెడ్డిని పరామర్శించిన వారిలో వాణిజ్య విభాగ అధ్యక్షుడు ఆర్కె బద్రి నారాయణ, కో ఆప్షన్ నెంబర్ చిన్న సర్మాస్,వార్డ్ మెంబర్ చిక్కన్న,కలేకూర్తి సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కురుబ లోకేష్, మాజీ సొసైటీ బ్యాంక్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.


కలేకుర్తి జయరాంరెడ్డిని పరామర్శిస్తున్న వైసిపి నాయకులు

# ఉద్యమంలా స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

### పరిసరాల శుభ్రతతో పాటు మొక్కలు పెంచాలి.. చెట్ల ద్వారానే స్వచ్ఛమైన గాలి.. స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ

**బెళుగుప్ప, అక్టోబర్ 18:**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలో చేపట్టి గ్రామాలను బాగు చేసుకోందామని మండల స్పెషల్ ఆఫీసర్ విశ్వనాథ్ రెడ్డి, తహసిల్దార్ అనిల్ కుమార్, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన బెళుగుప్ప తహసిల్దార్ కార్యాలయం వద్ద మండల స్పెషల్ ఆఫీసర్ విశ్వనాథరెడ్డి, తహసిల్దార్ అనిల్ కుమార్ టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, డిప్యూటీ తహసిల్దార్లు, ఆర్ఐ, వీఆర్వోలతో కలిసి స్వర్ణాంధ్ర స్వచ్ఛందర కార్యక్రమంలో భాగంగా క్లీన్ ఎయిర్(స్వచ్ఛమైన గాలి )లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛంద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని అందులో గ్రామాల్లో పరిశుభ్రతను పాటిస్తూ, దేశానికి


స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు నాయకులు..

పట్టుబొమ్మలు గ్రామాలేనని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి నెలలో మూడో శనివారం ఒక్కొక్క అంశం పైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మండలంలోని ఎక్కడైనా ప్రభుత్వ ఖాళీ స్థలం ఉంటే అక్కడ మొక్కలను నాటాలని, అలాగే బంజరు భూములు, ఇతర ఖాళీ స్థలాలలో, ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాల ఆట స్థలం చుట్టూ మొక్కలను పెంచాలని సూచించారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ విశ్వనాథ్ రెడ్డి, తహసిల్దార్ అనిల్ కుమార్, టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున డిప్యూటీ తహసిల్దార్లు మధుసూదన్ రావు, గురుబ్రహ్మ, ఏఈ విజయ్ కుమార్, ఆర్ఐ నాగేష్, వీఆర్వోలు రమేష్, ఈశ్వర్ రెడ్డి, మధు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు..


తహసిల్దార్ కార్యాలయం వద్ద మొక్కలు నాటుతున్న మండల స్పెషల్ ఆఫీసర్ విశ్వనాథరెడ్డి, తహసిల్దార్ అనిల్ కుమార్, టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున



మద్యం మత్తులో ఆకతాయిలు

## మద్యం మత్తులో రెచ్చిపోతున్న ఆకతాయిలు ..

**గూడూరు , అక్టోబర్ 18:**
మద్యం మత్తులో ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. గూడూరులోని ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు గూడూరు పట్టణంలోని సాధుపేట సెంటర్ వైపు స్కూటీలో ముగ్గురు వస్తూ ఉండగా అదుపుతప్పి కింద పడిపోయారు ఓ జర్నలిస్టు మరో వ్యక్తి వారిని కింద పడిపోయిన ఆ ముగ్గురిని పైకి లేపారు. అప్పటికే వారు మద్యం మత్తులో ఉన్నారు. పైకి లేపినందుకు దుర్భాషలాడుతూ జర్నలిస్టుని పిడుగులు గుద్దారు. ఈ ముగ్గురిని పొదలకూరు, రాపూరు, గూడూరు వాసులు శ్రీనాథ్, మనోజ్, సుమంత్ గా గుర్తించారు ఈ వీడియో సీసీటీవీలో రికార్డు అయినందువలన పోలీసులు ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు

### మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ..

**పాతపట్నం, అక్టోబర్ 18:**
ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే మీడియా సంస్థలను, ముఖ్యంగా సాక్షి మీడియా హౌస్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులు, అక్రమ కేసులు, వేధింపులకు పాల్పడుతున్నారని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వారి వైఫల్యాలను, తప్పులను ఎత్తి చూపే మీడియా సంస్థలు, పత్రికా రంగంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభం లాంటి పత్రికా రంగంపై దాడులు చేయడాన్ని, పాత్రికేయులను అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న సాక్షి పత్రికపై అక్రమ కేసులు బనాయించడం, ఆ పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ని వేధించడం వెంటనే మానుకోవాలి. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ రకమైన కక్ష సాధింపు చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. కూటమి ప్రభుత్వం తీరుపై ప్రజాస్వామిక వాదులు, పాత్రికేయ సమాజం తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ప్రతిపక్షం పట్ల, ప్రభుత్వ విధానాలను విమర్శించే వారి పట్ల టీడీపీ ప్రభుత్వం అసహనం ప్రదర్శిస్తోందని, ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి రాష్ట్ర యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తోందని, ఇది పత్రికా స్వేచ్ఛపై దాడి. అక్రమ కేసులు బనాయించడం, తప్పుడు ప్రచారాలు నిర్వహించడం వంటి వాటికి అధికార యంత్రాంగాన్ని, ఒక వర్గం మీడియాను వాడుకుంటోందని, ఇది రాజకీయ కక్షసాధింపులో భాగమన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ఆ వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి, ప్రతిపక్షంపై అక్రమ కేసులు, మీడియాపై కక్ష సాధింపులకు పాల్పడుతోందన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో పాలన సాగిస్తోందని, ప్రతిపక్ష నాయకులను, వారికి మద్దతిచ్చే వారిని భయపెట్టాలని చూస్తోందన్నారు.




## బెల్ట్ షాపులను అరికట్టాలి

### రా టీవీడికల్ పార్టీ ఆఫ్ ఇండియా( అంబేద్కర్ రిస్ట్ ) పార్టీ జిల్లా అధ్యక్షుడు వీర నాగరాజు

**పెద్దపప్పూరు, అక్టోబర్ 18 :**
జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో గ్రామాలలో రోజురోజుకు బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విడ్డూరమని రా టీవీడికల్ పార్టీ ఆఫ్ ఇండియా( అంబేద్కర్ రిస్ట్ ) పార్టీ జిల్లా అధ్యక్షుడు వీర నాగరాజు అన్నారు. శనివారం పెద్దపప్పూరులో ఆయన మాట్లాడుతూ కూలి పని చేసుకుని జీవనం సాగించే ఎంతోమంది పేద ప్రజలు బెల్ట్ షాపుల్లో అధిక ధర చెల్లించి మధ్యాము తీసుకోవాల్సిన దుస్థితి నెలకొందని, దీంతో కూలి చేసిన డబ్బులు ఆ మద్యానికే సరిపోయే దుస్థితి నెలకొందని ఆయన అన్నారు. బెల్టు షాపుల నిర్వహణ వల్ల ఎంతోమంది పేదల జీవితాలు నాశనం అవుతున్నాయి అన్నారు . కుటుంబ జీవనం కోసం కష్టం చేసిన సొమ్మును బెల్ట్ షాపుల కారణంగా మద్యానికి బానిసలై కూలి ద్వారా వచ్చిన డబ్బులను మద్యానికి తగలేస్తున్నారన్నారు. జిల్లాలోని ప్రతి మండలంలో తాగునీరు సరైన సమయానికి వస్తుందో లేదో తెలియదు కానీ బెల్ట్ షాపుల్లో మద్యం ఎల్లప్పుడూ అందుబాటులో ఉందన్నారు. బెల్ట్ షాపులో గూర్చి ఇదే విషయమై జిల్లా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులకు ఆన్లైన్లో ఫిర్యాదు చేశామన్నారు. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు బెల్ట్ షాపులను నిర్మూలించని తరుణంలో తమ పార్టీ తరఫున జిల్లా కేంద్రంలో ఉద్యమం చేపడతామని అన్నారు.



# భక్తుల మనోభావాలకు అనుగుణంగా గుడి నిర్మాణం

### ఌవేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి..

**నెల్లూరు, అక్టోబర్ 18:**
శ్రీ రుక్మిణి,సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ పునర్నిర్మాణం భక్తుల మనోభావాలకు అనుగుణంగా జరుగుతుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నేతృత్వంలో ఆలయానికి పూర్వ వైభవం చేకూరేందుకు కృషి చేస్తామని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక మూలాపేట నందుగల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ అధికారులు, స్థపతి, స్థానిక భక్తులు పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తో పాటు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేమిరెడ్డికి తీర్థ ప్రసాదాలతో పాటు వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరం దేవాదాయ శాఖ అధికారులు ఆలయ నిర్మాణంకు సంబంధించిన విధివిధానాలను వివరించారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఆలయాల పునరుద్ధరణ లో భాగంగా శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయాన్ని పునర్ నిర్మించేందుకు రాష్ట్ర మంత్రులు సంకల్పించడం జరిగిందన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోద ముద్ర వేశారన్నారు.
ఎంతోకాలంగా ఆనం కుటుంబం ఆలయానికి ట్రస్టీగా కొనసాగుతున్నారని, వారి హయాంలో ఆలయం ఎంతో అభివృద్ధి చెంది స్వామివారి ఆస్తులు గణనీయంగా పెరిగాయి అన్నారు. ఈ క్రమంలో దేవాదాయ శాఖ మంత్రిగా ఆలయ పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టడం విశేషకరమన్నారు. దేవాదాయ శాఖ అధికారులు అందుకు సంబంధించిన నిర్మాణ నమూనాను సిద్ధం చేశారన్నారు. దేవాదాయ శాఖ స్థపతులు, ఆలయ అర్చకులు, స్వామివారి భక్తులతో సంప్రదించి వారి సూచనలు సలహాలు మేరకు నిర్మాణ పనులు చేపట్టనున్న మన్నారు. గతంలో ఆలయం నిర్మాణం సమయంలో యమ బాధలు ఉండకూడదన్న ఉద్దేశంతో దక్షిణ భాగంలో ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందనీ, స్వామివారి కల్యాణోత్సవాలు వైభవంగా జరిగేందుకు



గ్రామసభలో మాట్లాడిన వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి

అనుకూలంగా నిర్మాణం చేపట్టారన్నారు. మొట్టమొదటి సారిగా దళితులకు ఆలయ ప్రవేశ కల్పించిన దేవస్థానం ఏదైనా ఉందంటే అది శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం మాత్రమే అన్నారు. అప్పట్లోనే ఆలయ ప్రాంగణంలో నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట జరిగిందన్నారు. ఇప్పటివరకు దేవస్థానం ఆస్తులను కాపాడుకుంటూ వచ్చింది ఆనం కుటుంబమేనన్నారు. ఆలయ నిర్మాణం కోసం త్రిదండి పీఠాధిపతి శ్రీ చిన్న జీయర్ స్వామి వారిని సంప్రదించి నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ప్రజలందరికీ మంచి జరిగేలా గుడి పునర్నిర్మాణం జరుగుతుందని దేవాదాయ శాఖఆనంరామనారాయణరెడ్డి మంత్రి తనతో చెప్పడం జరిగిందన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వేమిరెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం పలువురు స్థానిక భక్తులు తమ సమస్యలను వేమిరెడ్డికి వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆయన నిర్మాణంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు ఈ సమావేశంలో ఆర్ జె సి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్, రాష్ట్ర దేవాదాయశాఖ స్థపతి పి పరమేశ్వరప్ప,కర్నూలు సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్ సతీష్,గుంటూరు డివిజనల్ ఇంజనీరు సిహెచ్ శ్రీనివాసులు నెల్లూరు ఏఈ మురళీమోహన్ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# ఇంటికో మొక్క నాటండి - పర్యావరణాన్ని కాపాడండి

**నెల్లూరు, అక్టోబర్ 18 :**
పర్యావరణ పరిరక్షణకు చెట్లు పెంచడం ఒకటే పరిష్కారమని మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి ప్రజలకు విజ్ఞప్తి చేశారుఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని 20 వ వార్డు రామచంద్రపురం గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పచ్చదనం పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ సందర్భంగా రామచంద్రపురం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పచ్చదనం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ 20వ వార్డు పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో చెట్లు నాటారు. అనంతరం పచ్చదనం పెంచడంతో పాటు బుచ్చిరెడ్డి పాళెం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరుతూ ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి మాట్లాడుతూ ఇంటికో చెట్టు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. కలుషితమైన వాతావరణంలో నుంచి స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించాలంటే చెట్లు నాటి పచ్చదనం పెంచడమే ఏకైక పరిష్కారం అన్నారు. ఇళ్లలోని చెత్తా చెదారాలు ఇతర వ్యర్థ పదార్థాలను వీధుల్లో కాలువల్లో వేసి అపరిశుభ్రంగా మార్చవద్దని ఆమె రామచంద్రపురం గ్రామ ప్రజలకు హితవు పలికారు. కాలువల్లో చెత్త చదరాలు వేయడం ద్వారా మురుగునీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి దోమలు పెరిగేందుకు దోహదం చేస్తుందన్నారు. తద్వారా ప్రజలు డెంగ్యూ మలేరియా లాంటి



మొక్కలు నాటిన చైర్‌పర్సన్ కమిషనర్ తదితరులు

జ్వరాల పడుతున్నారని తెలిపారు. ఇళ్లలోని వ్యర్థ పదార్థాలను డస్ట్ బిన్లలో వేసి పారిశుద్ధ కార్మికులతో సహకరించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి బాలకృష్ణ, వైస్ చైర్మన్ పఠాన్ నస్రీన్, కౌన్సిలర్లు కత్తి శ్రీదేవి , కత్తి నాగరాజు,ఏఇ, వెంకటేష్, పూజిత,మెప్మా సీఈఓ నర్మద, టిడిపి నాయకులు పెంచలయ్య , రమణారెడ్డి ,మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది ,మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

# రైతులకు తెల్లకుసుమాలు పంపిణీ

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 18 :**
ఎమ్మిగనూరు మండలపరిధిలో బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా హైదరాబాద్ రాజేంద్రనగర్ భారతీయ నూనెగింజల పరిశోధన సంస్థ, కృషి విజ్ఞాన కేంద్రం, కెవికే బనవాసి సంయుక్త ఆధ్వర్యంలో "తెల్లకుసుమాలలు ఉచితంగా పంపిణీ చేశారు. రైతులు నూనెగింజ పంటల సాగు ద్వారా లాభదాయకమైన ప్రత్యామ్నాయ వ్యవసాయ మార్గాలను అనుసరించాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రోత్సహించారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. డి. ప్రసాద్ వాట్లాడుతూ తెల్లకుసుమ పంట తక్కువ వర్షపాతం ప్రాంతాలకు అనుకూలమని, నూనె శాతం అధికంగా ఉండటం వలన రైతులకు అదనపు ఆదాయ వనరుగా మారుతుందని వివరించారు. తెల్లకుసుమ సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటించడంపై రైతులకు సూచనలు చేశారు . ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం. సురేష్ మాట్లాడుతూ తెల్లకుసుమ పంటలో సమర్థవంతమైన ఎరువుల వినియోగం, రోగ-కీటక నియంత్రణ, మరియు పంట అనంతర నిర్వహణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఆయిల్‌సీడ్స్ పంటల విస్తరణతో రైతుల ఆదాయం పెరుగడమే కాకుండా దేశీయ తైల ఉత్పత్తి పెరుగుతుందని వివరించారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఏడిఏ మొహమ్మద్ ఖాద్రి మాట్లాడుతూ రైతులు నూనెగింజ పంటలను సాగు చేయడం ద్వారా పంటల వైవిధ్యాన్ని పెంచడమే కాకుండా, నేల ఆరోగ్యాన్ని కూడా కాపాడవచ్చని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేసుకుంటూ రైతులు మరింత ప్రయోజనం పొందాలని సూచించారు. కె.వి.కే. బనవాసి కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కే. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ, తెల్లకుసుమ పంట సాగు సాంకేతికతలు, మార్కెట్ అవకాశాల గురించి వివరించారు.
"ప్రస్తుతం రైతులకు పంపిణీ చేసిన తెల్లకుసుమ రకం ఐఎస్ఎఫ్-764, ఇది 125-130 రోజుల్లో పండే రకం కాగా, హెక్టారుకు 2274 కిలోల దిగుబడి ఇస్తుందన్నారు. దీని నూనె శాతం 30.6 శాతం కాబట్టి ఇది అధిక లాభదాయకమైన నూనెగింజ పంటగా రైతులకు ఎంతో అనుకూలమైంది" అని పేర్కొన్నారు. రైతులు ఆధునిక సాగు సాంకేతికతలను అనుసరించడం ద్వారా తక్కువ వ్యయంతో అధిక లాభాలను పొందవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బనవాసి శాస్త్రవేత్తలు, సిబ్బంది మరియు పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరగా రైతులకు తెల్లకుసుమ విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు.



బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులను సన్మానిస్తున్న దృశ్యం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి ఆనం

## పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి

### మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ..

**నెల్లూరు, అక్టోబర్ 18 :**
పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకుని శనివారం ఆత్మకూరు పోలీసుస్టేషన్‌లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ఆనం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ సమాజసేవలో పోలీసులు తమ వంతు పాత్ర పోషించడం సంతోషదాయమన్నారు. సుమారు వందమందికి పైగా రక్తదానం చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రక్తం అవసరమైన రోగులకు ఈ బ్లడ్ బ్యాంకు ద్వారా సేకరించిన రక్తంఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వేణుగోపాల్, సిఐలు గంగాధర్, వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ నేతను ప్రశంసించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

**నెల్లూరు, అక్టోబర్ 18 :**
మనుబోలు మండలం అక్కంపేట గ్రామ టిడిపి స్టేట్ మైనారిటీ నేత అమీర్ భాష ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రశంసలను అందుకుంటున్నారు. ఆయన ఏ కార్యక్రమం చేసిన ప్రతిష్టాత్మకంగా చేస్తూ తమకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కున్నారు. వైసిపి కంచుకోటగా ఉన్న అక్కంపేటలో సుమారు 40 కుటుంబాలను టిడిపిలో చేర్పించారు. మరికొద్ది రోజుల్లో మరింత చేరికలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో మైనార్టీల కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు. అంతేకాకుండా రంజాన్ ను వేడుకల్లో 500 మందికి చీరలను ఎమ్మెల్యే సోమిరెడ్డి చేతులు మీదుగా పంపిణీ చేసి సేవాభావం చాటుకున్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చొరవతో పార్టీ కార్యక్రమాలను చురుగ్గా చేస్తూ తమకంటూ ప్రత్యేకత చాటుకుంటున్నారు. ముఖ్యంగా వైసిపి కంచుకోటలో మైనార్టీ నేతపాగా వేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా మైనార్టీ వర్గం కలిగి ఉన్న అమీర్ భాష మైనార్టీలను ఏక తాటిపై తీసుకువచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ముఖ్యంగా సోమిరెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ అయినా ఆశయాలను పాటిస్తూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా తమ వంతు కృషి చేస్తున్నారు. మనుబోలు మండల మైనార్టీ నేత అంటే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మొదటి నుండి టిడిపిలో ఉన్న అమీర్ భాష నియోజకవర్గ వ్యాప్తంగా మైనారిటీలను టిడిపిలో చేర్పించేందుకు తమ వంతు కృషి చేస్తానని చెప్పడం గమనార్హం. ఇదిలా ఉండగా గ్రామంలోని సహచరులు నీటి సంఘం అధ్యక్షులు కోదండరామిరెడ్డి, యువనేత వేణుగోపాల్ రెడ్డి తో పాటు గ్రామస్తుల సహాయ సహకారాలతో మైనార్టీ నేత టిడిపిలో రాణిస్తున్నారు.



మహిళలకు సహాయ సహకారాలు అందించిన సోమిరెడ్డి

## ప్రభుత్వ సంస్థల ద్వారా పత్తి ,వేరుశనగ పంటలను కొనుగోలు చేయాలి

**ఆదోని, అక్టోబర్ 18:**
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారంఆదోని వ్యవసాయ మార్కెట్లో సిసిఐ మార్క్‌ఫెడ్ ద్వారా తక్షణమే పత్తి ,వేరుశనగ పంటలను కొనుగోలు చేసి కనీస మద్దతు ధరలు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కెట్ సహాయ కార్యదర్శికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రైతు సంఘం నాయకులు మాట్లాడుతూఈనెల 21వ తేదీ నుండి పత్తి పంటను సీసీఐ కొనుగోలు చేస్తుందని మార్కెటింగ్ జీడి రామాంజనేయులు పత్రికా ప్రకటన లో తెలియజేసినప్పటికీ రైతు భరోసా కేంద్రాల్లో నేటి వరకు రైతుల పేర్లు నమోదు చేసుకోవడం లేదని అన్నారు. దీనివల్ల సీసీ ద్వారా పత్తి కొనుగోలు మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉందని రైతులు మార్కెటింగ్సహాయ కార్యదర్శి దృష్టికి తెచ్చారు. ఇప్పటికే మార్కెట్ యార్డ్ లో కానీ పరిశ్రమలలో కానీ 4000 నుండి 7000 రూపాయలు లోపు ధర పలుకుతున్నది. అంతేకాదు రోజురోజుకీ ధరలు పతనమవుతున్న ఎవరూ పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఒకపక్క అధికవర్షాల వల్ల పత్తి వేరుశనగ ఆముదం పంటలు దిగుబడి పూర్తిగా తగ్గిపోవడం మరొకపక్క కనీసం మద్దతు ధరలు అమలు కాలేకపోవడం వల్ల పెట్టిన పెట్టుబడి రాక రైతుల అప్పుల పాలవుతున్నార నీ అన్నారు. ఎకరాకు నాలుగు క్వింటాళ్ల వరకు మాత్రమే రావడం, క్వింటాల్ పత్తి ధర 5000 రూపాయలు లోపు ఉండడం రైతులకు ఏమాత్రం గిట్టుబాటు గాని పరిస్థితి ఉందని నాయకులు పేర్కొన్నారు. అందువల్ల తక్షణమే సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి పత్తి పంటను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు ఉపాధ్యక్షులు కే మల్లయ్య ప్రభుత్వాన్ని అధికారుల్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఈరన్న, హనుమంతు రైతులు పాల్గొన్నారు.





సీసీఐ అధికారికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

## రాజానగర్ యస్‌యస్ ట్యాంక్ పరిశీలన

### వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అల్లూరి వెంకటపతి రాజు

**కౌతాళం, అక్టోబర్ 18:**
కౌతాళం మండలంలో కౌతాళం మేజర్, ఏరిగేరి, ఉరుకుంద, బాపురం, వీరులదిన్నె, దమ్ములదీన్నే తదితర గ్రామాల తాగునీటి అవసరాల కోసం రాజానగర్ సమీపంలో నిర్మించిన ఎస్ఎస్ ట్యాంక్ లో నీటి పరిమాణాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు,కౌతాళం వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అల్లూరి వెంకటపతి రాజు పరిశీలించారు. అదేవిధంగా ఫిల్టర్ బెడ్లు, మోటర్లు, పైపులైన్లను అవసరమైన సామగ్రిని పునరుద్ధరించి ప్రజలకు శుద్ధమైన నీటిని సరఫరా చేసేందుఉ పరిశీలించి త్వరలోనే పూర్తిస్థాయిలో పనులు చేస్తామన్నారు.






ఫిల్టర్ మోటర్, రాజనగర్ యస్ యస్ ట్యాంకును పరిశీలించిన అల్లూరి వెంకటపతి రాజు

# నిబంధనల మేరకే టపాసుల విక్రయాలు చేపట్టాలి

## బాణసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలి.. ఎస్సై నాగ మధు ..

**కనేకల్, అక్టోబర్ 18:**



చట్టం సూచించిన నిబంధన మేరకే టపాసుల విక్రయదారులు తప్పనిసరిగా పాటించాలని కనేకల్ ఎస్సై నాగ మధు తెలిపారు. అదేవిధంగా దీపావళి పర్వదినాన టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలనీ, చిన్నపిల్లలతో తల్లిదండ్రులు దగ్గరుండి టపాసులు కల్పించాలని సూచించారు. లేని పక్షంలో పిల్లలు ప్రమాదం బారిన పడే అవకాశం ఉందన్నారు. మండలంలో ఎక్కడైనా టపాసులు అక్రమంగా విక్రయిస్తున్నా, నిల్వ ఉంచినా , ఏ చిన్న ప్రమాదం జరిగినా వెంటనే డయల్ 100 112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎస్తై పేర్కొన్నారు. బాణసంచా విక్రయ లైసెన్స్ కల్గిన దుకాణదారులు మాత్రమే అమ్మాలని... మిగితా ఎవరు విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దీపావళి పురస్కరించుకుని మండలం లో టపాసుల అక్రమ విక్రయాలు జరుగకుండా ఉండేందుకు లైసెన్స్ కల్గిన దుకాణదారులు పాటించాల్సిన నియమ నిబంధనలు ప్రజలు పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై ఆయన శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు, లైసెన్సు కల్గిన దుకాణాల్లో మాత్రమే బాణసంచా అమ్మాలి. తాత్కాలిక లైసెన్సుదారులు ప్రభుత్వ యంత్రాంగం సూచించిన బహిరంగ ప్రదేశాలలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి. నియమ నిబంధనలు పక్కాగా పాటించాలి. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలి. ఆ పరిసరాల్లో ఏమి చేయాలో ఏమి చేయకూడదో తగు సూచనలు చేస్తూ బోర్డులను ప్రదర్శనలో ఉంచాలి. 18 సంవత్సరాలలోపు పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకో రాదు అన్నారు. దీపావళి పర్వదినం ను జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఇళ్లలోపల కాకుండా బయట ఖాళీ ప్రదేశాల్లో బాణసంచా కాల్చాలి. తారాజువ్వల్లాంటి టపాసులను గడ్డి వాములు, గుడిసెలు, పెట్రోలు బంకులు వద్ద కాల్చరాదు. విద్యుత్ తీగలు, చెట్లు కింద కాలిస్తే ప్రమాదం జరిగే వీలుంది. బాణసంచా కాల్చేటప్పుడు సింథటిక్ దుస్తులు కాకుండా తేలికైన కాటన్ దుస్తులు ధరించాలి. సరదా కోసం చేతులతో పట్టుకుని టపాసులు కాల్చరాదు. బాణసంచాను దీపాలు, లాంతర్లు దగ్గర ఉంచరాదు. వంట గది కిటికీలు మూసేయాలి. అగ్గిపెట్టె, లైటర్ల దగ్గర టపాసులు ఉంచరాదు. పొడగాటి అగరబత్తులు, కొవ్వొత్తుల ద్వారానే కాల్చాలి. రెండు బకెట్ల నీటిని సిద్ధంగా ఉంచుకోవాలి. సగం కాలిన, ఆరిపోయిన టపాసులను తిరిగి కాల్చే ప్రయత్నం చేయరాదు. ఈ సందర్భంగా మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# గుత్తి రైల్వే ఏరియాలో పర్యటించిన డివిజనల్ రైల్వే అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్

**గుత్తి, అక్టోబర్ 18:**

గుత్తి రైల్వే ఏరియాలో శనివారం గుంతకల్లు డివిజనల్ రైల్వే అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్ ఈ సందర్భంగా ఆయన గుత్తి ఏరియాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం గుత్తి రైల్వే ఇన్నిట్యూట్, టెన్నిస్ కోర్టును జిమ్మును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైల్వే ఇన్నిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న టేబుల్ టెన్నిస్ కోర్టును పరిశీలించి టెన్నిస్ ప్లేయర్లతో పరిచయం చేసుకుని వారితో కలిసి టెన్నిస్ ఆడారు. అందులో భాగంగానే ఆయన రైల్వే ఇన్నిట్యూట్ ద్వారా కార్మికులకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి ఆరా తీశారు గుత్తి రైల్వే ఇన్నిట్యూట్ ను సందర్శించి రైల్వే కార్మికులకు అవసరమైన మానసిక ఉల్లాసాన్ని కల్పించడానికి ఇన్నిట్యూట్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఏ డి ఆర్ ఎం సుధాకర్



గుత్తి రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఏరియాలో పర్యటిస్తూ క్రీడాకారులతో మాట్లాడుతున్న ఏ డి ఆర్ ఎం సుధాకర్

# జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ పాఠశాలలకు నిధులు కేటాయించాలి

## స్థానికంగా లేని ఎస్ఓలను సస్పెండ్ చేయాలి.. అఖిల భారత విద్యార్థి సమాఖ్య..

**బెళుగుప్ప, అక్టోబర్ 18:**

జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ పాఠశాలలకు నిధులు కేటాయించి పనులను పూర్తి చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఉరవకొండ తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు కరుణాకర్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ పాఠశాలలకు సంబంధించి గత ప్రభుత్వం నాడు నేడు కింద చేపట్టిన పనులు 80 శాతం పూర్తికాగా ఇప్పుడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కేజీబీవీకి సంబంధించి ఎక్కడా కూడా పెండింగ్ లో ఉన్న పనులు చేపట్టకుండా కేజీబీవీ పాఠశాలలను గాలికి వదిలేసిందన్నారు. కావున వెంటనే పెండింగ్ లో ఉన్న పనులకు సరిపడా నిధులు కేటాయించి పూర్తిచేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ కి సంబంధించి ప్రతి పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలినీ,ప్రహరీ గోడలు నిర్మించాలనీ, ప్రతి తరగతికి సంబంధించి ప్రతి సబ్జెక్టుకు బోధనేతర పోస్టులు భర్తీ చేయాలనీ కోరారు.అదేవిధంగా ఎవరైతే కేజీబీవీ పాఠశాలలో స్థానికంగా లేని ఎస్ఓ లపై తక్షణమే చర్యలు తీసుకుని వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కేజీబీవీ పాఠశాలకు పెండింగ్లో ఉన్న నిధులు కేటాయించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు హెచ్చరించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ నారాయణకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు లాలుస్వామి, సిద్ధిక్, మన్సూర్ వలి,రాజు, షాదీక్ తదితరులు పాల్గొన్నారు..



ఉరవకొండ తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నారాయణకు వినతి పత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు





పెద్ద కౌకుంట్లలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్ సోదరులు, టీడీపీ జిల్లా నేత పయ్యావుల శ్రీనివాసులు

# ప్రజలకు కష్టమొచ్చినప్పుడు కుటుంబంలో పెద్ద కొడుకులా అండగా ఉంటాం

## రూ. 37.37 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.. మంత్రి పయ్యావుల కేశవ్ సోదరులు, పయ్యావుల శ్రీనివాసులు..

**బెళుగుప్ప, అక్టోబర్ 18:**

ప్రజలకు కష్టం వచ్చినప్పుడు కుటుంబానికి పెద్ద కొడుకులా అండగా ఉంటామని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని, ఆరోగ్య సమస్యల వల్ల ఎదుర్కొంటున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయము అందిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరులు, టిడిపి జిల్లా నేత పయ్యావుల శ్రీనివాసులు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్ ) ద్వారా ఉరవకొండ నియోజకవర్గంలోని బెళుగుప్ప, ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్,కూడేరు మండలాలకు చెందిన 63 మంది లబ్ధిదారులకు 37.37 లక్షల విలువైన చెక్కులను శనివారం మంత్రి పయ్యావుల కేశవ్ స్వగ్రామమైన పెద్ద కౌకుంట్ల గ్రామంలోని స్వగృహంలో పయ్యావుల శ్రీనివాసులు అందజేశారు. బెళుగుప్ప మండలం రామసాగరం గ్రామానికి చెందిన గొల్ల రామలక్ష్మికి రూ. 20 వేలు, తగ్గుపర్తి గ్రామానికి చెందిన సావిత్రమ్మకి రూ. 15 వేలు, కోనాపురం గ్రామానికి చెందిన వెంకటరమణకి రూ. 58,184, నరసాపురం గ్రామానికి చెందిన ప్రసాద్‌కి రూ. 32 వేలు, దుద్దేకుంట గ్రామానికి చెందిన నీలి సరస్వతికి రూ. 87,226, గంగవరం గ్రామానికి చెందిన బోయ హరికి రూ. 20 వేలు, బెళుగుప్పకు చెందిన ఆదెమ్మ కి రూ.27,100, ఆవులెన్న గ్రామానికి చెందిన ఉప్పర ఆదెమ్మకి రూ. 13 వేలు, ఉరవకొండ మండలం ఉరవకొండ కు చెందిన వై. రాజేష్‌కి రూ.15 వేలు, పెద్దకౌకుంట్ల యాలిపి హంపమ్మకి రూ. 23 వేలు, నింబగల్ తులసమ్మకి రూ. 17,114, మైలారం పల్లి - బేబీ సెమిమ్‌కి రూ. 35 వేలు, ఉరవకొండ టౌన్ ఎస్. ఆఫ్రేజ్ సుల్తానాకి రూ.13,350 , నింబగల్ -కె. గోపాల్‌కి రూ. 25,846, కోక అనూషకి రూ. 15 వేలు, ఆమిద్యాల దాసరి హరికి రూ. 1.20 లక్షలు, కౌకుంట్ల కురుబ రేణుకమ్మకి రూ. 15 వేల, ం కోనాపురం బోయ తేజస్వినికి రూ. 10,262, వై. రాంపురం ఏ. చిన్న ఎర్రిస్వామికి రూ. 36,795, మైలారంపల్లి ఏ. నాగన్నకి రూ. 32,348, ఉరవకొండ దండి రవికి రూ. 79,545, ఆమిద్యాల కొండికనులు లలితకి రూ. 25,166, ఉరవకొండ టౌన్ బోయ సాయికుమార్‌కి రూ. 93,489, వ్యాసాపురం మీదేహాల్ బండి గౌడ్‌కి రూ.23,000, రాకేట్ల వేలూరు నారాయణస్వామికి రూ. 37,700, ఉరవకొండ టౌన్ దాసరి గణేష్ కి రూ.49,258, రేణుమాకులపల్లి బోయ సావిత్రికి రూ. 35,569, రేణుమాకులపల్లి తిమ్మనూరు లక్ష్మికి రూ. 14,900 , వై. రాంపురం బోయ లింగమయ్యకి రూ. 66,900, వై. రాంపురం వై. రామాలక్ష్మికి రూ. 1,69,235, నెరిమెట్ల కె. రామలక్ష్మికి రూ. 68,147, వజ్రకరూరు మండలం కొనకొండ్ల దాఫీదర్ మంజులకి రూ. 15 వేలు, గుత్తి ఫాతిమాకి రూ. 1,82,663,వజ్రకరూరు ప్రసాద్ బాబుకి రూ. 3,28,882, గుళ్యపాళ్యం చీపిరి కురుబ ప్రమీలమ్మకి రూ. 1,58,274 ,

కడమలకుంట జోళ్ల రామాంజనేయులుకి రూ. 85 వేలు, హరిజన సురేంద్రకి రూ. 20 వేలు, విడపనకల్ మండలం డొనేకల్ కె. సావిత్రమ్మకి రూ. 30 వేలు, సుంకులమ్మ కట్ట లింగమ్మకి రూ. 27,114, ఆర్. కొట్టాల తమ్మినేని వరలక్ష్మి కి రూ.6,12,378 ,రాంపురం కొట్టాల చల్లా నారాయణస్వామికి రూ. 2,33,291, హావలిగి దాసరి వన్నూరు స్వామికి రూ. 35 వేలు, హావలిగి మండల రవికుమార్‌కి రూ. 18,461, గడేకల్లు గుమ్మనూరు లింగన్నకి రూ. 35,900, నీలమ్మ గారి భీమ లింగమ్మకి రూ. 60,007, నీలమ్మగారి ముది మల్లప్పకి రూ. 59,879, షేక్ నబీ సాబ్‌కి రూ.30,786 , పొలికి కుమ్మర ధనుంజయకి రూ. 31,395, విడపనకల్లు షేక్ అసుదుల్లా కి రూ.1,15,241, ఎన్. తిమ్మాపురం నల్లబోతుల ఆదిలక్ష్మికి రూ. 25,541, కూడేరు మండలం కూడేరు ఈ. రామలింగప్పకి రూ. 14,200, చోళ సముద్రం చిత్ర ఆశకి రూ. 96,918, చెంబిలి వెంకటేశులుకి రూ. 1,28,847, ఉదిరిపికొండ మూడ్ మంగమ్మకి రూ. 20 వేలు, మరుట్ల కాలనీ-1, బెస్త సుశీలమ్మకి రూ. 52,295, పి. నారాయణపురం జర్రిపోతుల పద్మావతికి రూ. 14,660 ,కొర్రకోడు దూదేకుల మహబూబ్ బాషాకి రూ. 30,786, అరవకూరు మంద శిరీషకి రూ. 98,180, జయపురం జిన్నే శ్రీకళకి రూ. 10 వేలు, ముద్దలాపురం ఇటీగాని నరేంద్రకి రూ. 23,920, మరుట్ల కాలనీ-2 మిద్ది ఆంజనేయులు కి రూ. 72,009, హంసాపల్లి కోర్రకోడు బోయ మల్లికార్జునకి రూ. 23,484, పి. నాగిరెడ్డిపల్లి ఎం. శారనమ్మకి రూ. 64,792 స్థానిక మండల నాయకులతో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.





పెద్ద కౌకుంట్లలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్ సోదరులు, టీడీపీ జిల్లా నేత పయ్యావుల శ్రీనివాసులు

# ఘనంగా శ్రీ వైద్య నారాయణ ధన్వంతరి జయంతి

## నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ధనుంజయ...

బెళుగుప్ప, అక్టోబర్ 18:

బెళుగుప్ప శ్రీ మంజునాథ స్వామి దేవాలయ ప్రాంగణంలో శనివారం మండల నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ధనుంజయ స్థానిక మండల నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి నాయి బ్రాహ్మణుల కులదైవం ఆయుర్వేద మూలపురుషుడు వైద్య నారాయణ ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ధనుంజయ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కుల దైవము, ఆయుర్వేద మూల పురుషుడు వైద్య నారాయణ ధన్వంతరి జయంతిని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీ ధన్వంతరి జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే ఉంటే మరింత సంతోషంగా ఉండేదన్నారు. రాబోయే రోజుల్లో ధన్వంతరి జయంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించాలని, కోరుకుంటున్నామన్నారు. తమ చిరుకాల వాంఛను తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ధనుంజయ తో పాటు నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఋషివర్మ, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, కార్యదర్శి అశోక్, శ్రీనివాసులు, నారాయణస్వామి, లక్ష్మన్న, శివానంద, మండల యూత్ ప్రెసిడెంట్ మధు, రమేష్, ఈశ్వర, విజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు..



శ్రీ వైద్య నారాయణ ధన్వంతరి జయంతి నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ధనుంజయ



శ్రీ వైద్య నారాయణ ధన్వంతరి జయంతి నిర్వహిస్తున్న మండల నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు

# మాజీ ఎమ్మెల్యే శ్రీదేవిపై దాడి

## ఎస్పీకి ఫిర్యాదు..

**ఆదోని అక్టోబర్ 18:**

పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి పై టిడిపి నాయకులు చేసిన దాడ పై జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు వైఎస్సార్ సిపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగటి శ్రీదేవి మాట్లాడుతూ తన భర్తను చంపినట్లే తనను కూడా హతమార్చడానికి టిడిపి నాయకులు కుట్రలు చేస్తున్నారని అన్నారు. గతంలో నా భర్తనారాయణ రెడ్డి పై దాడికి ముందు వాహనం పై దాడి చేసి కొద్ది రోజులకు హత్య చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. నేడు ఇప్పుడు కూడా తనపై దాడికి పాల్పడ్డారని, మరి తనను కూడా హతమార్చడానికి చూస్తున్నారన్నారు.. కాబట్టి తనకు పూర్తి భద్రత కల్పించాలని కోరారు తనపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశామని ఆమె పేర్కొన్నారు. ఎటు వంటి గొడవలు ఉండకూడదు అని భర్తను కోల్పోయిన కాని శాంతియుతంగా ఉన్నామని స్పష్టం చేశారు. తాము అధికారంలో ఉన్నా కాని ఇటువంటి దాడులు చెయ్యలేదు అందుకే మీరు ప్రశాంతంగా ఉన్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. టిడిపి పార్టీ నేతలు మహిళ అనేది చూడకుండా ఎదురు దాడి పాల్పడడం దారుణమని వైకాపా నాయకులు పేర్కొన్నారు. టిడిపి నేతలు వేధించిన ఆ గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంతకాల సేకరణ చేశారని స్పష్టం చేశారు. టిడిపి నేతలు ఎన్ని బెదిరింపులకు పాల్పడిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరు భయపడే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు.టిడిపి నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడే పరిస్థితి లేదని కంగటి శ్రీదేవి హెచ్చరించారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కంగంటి శ్రీదేవి



రామచంద్రకు నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

# టిడిపి నాయకుల మృతి

## నేతల సంతాపం..

**ఆత్మకూరు, అక్టోబర్ 18:**

ఆత్మకూరు మండలం వై కొత్తపల్లికి చెందిన గుజ్జుల వెంకటేష్, పంపనూరుకు చెందిన మాజీ సర్పంచ్ పద్మావతి భర్త రామచంద్ర శనివారం మృత్యువాత పడ్డారు. మదిగుబ్బ గ్రామానికి చెందిన మల్లికార్జున రెడ్డి పంపనూరుకు విచ్చేసి రామచంద్ర కుటుంబ సభ్యులను ఓదార్చి పదివేల రూపాయలు నగదు అందజేశారు. మృతి చెందిన ఇరువురు టిడిపి కార్యకర్తలు కావడం రెండు గ్రామాలలో మంచి పట్టున్న కార్యకర్తలను కోల్పోవడం ఆయా గ్రామాలలో పార్టీకి తీవ్ర నష్టం వాటిని స్థానిక నాయకులు వాపోయారు. పలువురు నాయకులు కార్యకర్తలు వారి ఇళ్లకు వెళ్లి కుటుంబాలను పరామర్శించి ఓదార్చి వచ్చారు.



టిడిపి కార్యకర్త గుజ్జుల వెంకటేష్

# ప్రధాని మోడీ సభతో సీమకు జరిగింది ఏమీ లేదు

**ఆదోని, అక్టోబర్ 18:**

అట్టహాసంగా జరిగిన జీఎస్‌టి పండుగ సభతో రాయలసీమకు జరిగిన న్యాయం ఏమిట ని సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు మునిస్వామి పేర్కొన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో జరిగినటువంటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున 7000 బస్సులు కేటాయించి 400 కోట్ల రూపాయలు పైబడి ఖర్చు పెట్టి జన సమీకరణ నిర్వహించి పెద్ద ఎత్తున సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ పేరుతో జిఎస్టి పండుగ కార్యక్రమాన్ని హఠహాసంగా జరిగిన సభ తో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉపన్యాసముతో కడుపు కాలుతున్న రాయలసీమ ప్రజల కడుపునింపేటందుకు రాయలసీమ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే టందుకు ఏమీ ప్రకటన చేశాడని ఆయన పేర్కొన్నారు. రాయలసీమకు జరిగిన న్యాయం ఏమిటని సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు మునిస్వామి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిఎస్టి పండుగ సభ ప్రధాన మోడీ ప్రసంగం తో ఏమి లబ్ధి చేకూరిందని వారు ప్రశ్నించారు. 13400 కోట్ల రూపాయలు 16ప్రాజెక్టులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించామని 16 ప్రాజెక్టులు 13400 కోట్ల రూపాయలు అస్సాం ,కర్ణాటక ఉత్తరాది రాష్ట్రాలకు వివిధ ప్రాజెక్టుల అభివృద్ధి కొరకు శంకుస్థాపన చేసినారని రాయలసీమలో ఉన్నటువంటి రైల్వే వ్యాగిన్ , టెక్స్ టైల్, కడప జిల్లా స్టీల్ ఫ్యాక్టరీ, హెచ్. ఎల్. సి, గాలేరు నగరి ,ఆర్డీఎస్ కుడి కాలువ వేదవతి ప్రాజెక్టు, గుండ్రేవుల హంద్రీనీవా 1%శీ%6 చెరువులకు నిధులు నీరు నింపుట కొరకు కేటాయించడంలో గాని, నూతన పరిశ్రమలు యూనివర్సిటీలు ,ఎయిమ్స్ హాస్పటల్లో ఏర్పాటు చేయుటకు నిర్మించుటకు నిధులు ఏమైనా కేటాయించారా అని విమర్శించారు,రాయలసీమ ప్రాంతంలో అత్యధికంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే పండిన పంటకు గిట్టుబాటు ధర లేక అప్పులు పాలవుతుంటే ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతుంటే దేశానికి వెన్నెముకైన రైతును ఆదుకునే దాని కొరకు నిధులు ఏమైనా కేటాయించారా అని పేర్కొన్నారు. రాయలసీమ అత్యంత వెనుకబడినటువంటి ప్రాంతానికి 20వేల కోట్ల రూపాయలు రాయలసీమ డిక్లరేషన్ అని చెప్పి టిడిపి పార్టీని 2018 సంవత్సరములు తిట్టి ఆరబోసిన బిజెపి ఇవాళ కూటమి ప్రభుత్వం ఉన్నప్పటికీ రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ 20వేల కోట్ల రూపాయలు నిధులు ఏమైనా ఇచ్చారా అని అన్నారు.

రాయలసీమ ప్రజలు ఆలోచించాలని కోరారు.మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడానికి కూటమి ప్రభుత్వం అడుగులు మడుగులు వేస్తుంటే పి పి పి పేరుతో వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంటే ప్రధానమంత్రి ప్రవేటికరణను ఆపుదల చేయమని ఆదేశాలు మంజూరు చేశాడా అని అన్నారు. కరువు పరిస్థితులు విపత్తు పరిస్థితులు సంభవించినప్పుడు రైతులను ఆదుకోవడంలో రైతులు పండిన పంటకు గిట్టుబాటు ధర మద్దతు ధర కల్పించడంలో ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు రైతు పంటను ఎగుమతి సౌకర్యం కల్పించడంలో విఫలమైందన్నారు.



# కావాలనే ఐటం సాంగ్ చేశా.. సమంత

ఇండస్ట్రీలో సమంత స్టార్ హీరోయిన్ గా ఏ రేంజ్ కు ఎదిగిందో అందరికీ తెల్సిందే. గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉన్నా కూడా ఆమె స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని చెప్పవచ్చు. ఇక కొంతమంది హీరోయిన్లు తమ తప్పులను ఒప్పుకోవడానికి కష్టపడుతుంటారు. కానీ, సామ్ అలా కాదు.. తాను తప్పులు చేశానని బహిరంగంగా ఒప్పుకుంది. ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ లో పాలుపంచుకున్న సమంత తన మనసులోని భావాలను ఏ మాత్రం దాచుకోకుండా చెప్పుకొచ్చింది. తన కెరీర్ బిగినింగ్ నుంచి ఇప్పటివరకు తన జీవితంలో జరిగిన ప్రతి విషయం ప్రజలకు తెలిసేలాగే జరిగిందని, ట్రోల్స్ ఎన్ని వచ్చినా ఎదుర్కొని నిలబడినట్లు తెలిపింది. ప్రతి ఒక్కరికీ ఓ ఆశయమంటూ ఉండాలని, అందుకు తగ్గ సదుద్దేశం కూడా తోడవ్వాలని సమంత చెప్పుకొచ్చింది. ఇక సామ్ కెరీర్ ను మార్చిన విషయం పుష్ప లో ఐటెం సాంగ్ చేయడం. ఇది ఆమెపై ట్రోలింగ్ ను మరింత పెంచింది. నాగ చైతన్యతో విడాకులు తీసుకున్నాకా బయట ఎక్కడా కనిపించని సామ్.. ఊ అంటావా.. ఊఊ అంటావా సాంగ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అది పూర్తిగా తన డెసిషన్ అని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు మూస పాత్రలు చేసి కొత్తగా ఏదైనా చేయాలనుకున్నప్పుడు ఈ సాంగ్ ఆఫర్ వచ్చిందని, ఐటెంసాంగ్ చేస్తే ఎలా ఉంటుందో చూడడానికే ఆ సాంగ్ చేసినట్లు తెలిపింది. ఇక సామ్ తన బాడీ గురించి చెప్పుకొచ్చింది. తాను సెక్సీగా ఉంటానని నాకే అనిపించదని, అందుకే డైరెక్టర్స్ సైతం బోల్డ్ రోల్స్ ఇవ్వలేదని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు తన జీవితంలో ఎదురైన ఎదురుదెబ్బలను పాఠాలుగా గుర్తు చేసుకుంటూ ముందుకు సాగుతాననీ తెలిపింది. ప్రస్తుతం సామ్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

# సరదాగా సాగే ప్రేమకథ




జయాపజయాలతో సంబంధం లేకుండా వరుస చిత్రాలు చేసుకుంటూ పోతున్నాడు హీరో కిరణ్ అబ్బవరం . ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఐదేళ్లలోనే పది చిత్రాలు పూర్తి చేశాడు. తన కథల ఎంపిక బాగా ఉన్నా ఏదో కలిసి రావడం లేదు. గతేడాది 'క' తో సూపర్ హిట్ అందుకున్న కిరణ్ తదుపరి 'దిల్‌రుబా'తో ఘోర పరాజయం ఎదుర్కొన్నాడు. ఇప్పుడు 'కె-ర్యాంప్' అంటూ వచ్చాడు. యుక్తి తరేజా కథానాయికగా జైన్స్ నాని దర్శకత్వంలో రాజేష్ దండా-శివ బొమ్మకు నిర్మించిన ఈ చిత్రం దీపావళి కానుకగా శనివారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. కుమార్ అబ్బవరం (కిరణ్ అబ్బవరం) పెద్ద వ్యాపారవేత కృష్ణ (సాయికుమార్) గారాల బిడ్డ. పెద్దగా చదువు అబ్బట్లేదని, అల్లరి చిల్లరిగా తిరుగుతున్నాడని కేరళలోని కాలేజ్ లో జాయిన్ చేస్తాడు తండ్రి. అక్కడ తొలి చూపులోనే మెర్సీ జాన్ (యుక్తి తరేజా)తో ప్రేమలో పడతాడు కుమార్. ఆమెకు జీవితకాలం తోడుంటానని వరమిచ్చేస్తాడు. అసలు మెర్సీ ఎవరు? ఏంటి? అని చూడకుండా ప్రేమలోదిగిన కుమార్ తన ప్రేయసికి ఉన్న సమస్యతో ఇబ్బందులకు గురవుతాడు. అసలు జాన్ కున్న సమస్య ఏంటి? వారిద్దరూ ఒకటయ్యారా? లేదా? అల్లరి చిల్లరిగా తిరిగే కుమార్‌కు తండ్రి విలువ తెలిసివచ్చిందా? అనేది ఈ సినిమా . చదువురాని కుర్రాడు, అతని ప్రేమ, ఆ తర్వాత వచ్చే చిక్కుముడులు రొటీన్ గా ఉండే సినిమా కథే. అయితే ఈ ప్రేమకథలో సమస్య అమ్మాయితోనో, అమ్మాయి కుటుంబంతోనో కాదు. అమ్మాయికి ఉన్న మానసిక రుగ్మత. దానిని హీరో ఎలా పరిష్కరించాడు. తన ప్రేమను ఎలా నిలబెట్టుకున్నాడు అన్నది ఎంటర్‌టెయిన్‌మెంట్ యాంగిల్ లో చూపించాడు దర్శకుడు. లాజిక్కులు వెతకొద్దని ముందుగానే చెప్పేశాడు. నిజం చెప్పాలంటే లాజిక్కులు లేకుండా నవ్వుకోవడానికి తీసిన సినిమా ఇది. ఫస్టాఫ్ అంతా కాలేజ్, ప్రేమాయణం, హీరోయిన్ సమస్యను రివీల్ చేయడంతో సోసోగా సాగింది. సెకండాఫ్ నుంచి స్పీడ్ అందుకుంది. ఫస్టాఫ్, సెకెండాఫ్ రెండింటిలో కూడా నరేశ్ పై చిత్రీకరించిన ట్రాక్ థియేటర్లలో నవ్వులు పూయించింది. నిజానికి ఈ ట్రాక్ నరేశ్ నిజజీవితానికి కూడా కనెక్ట్ అయ్యేలా ఉండటంతో మరింతగా పండింది.

సెకండాఫ్ లో కామెడీ తో పాటు క్లైమాక్స్ లో ఎమోషన్స్ ఉండటంతో థియేటర్ నుంచి బయటకు వచ్చే ఆడియన్ ఫీల్ తో బయటకు వస్తాడు. ఇక హీరోయిన్, హీరో తండ్రికి సంబంధించిన సీన్స్ భావోద్వేగాన్ని కలిగిస్తాయి. ఇక అడల్ట్ జోక్స్ బోలెడు. అయితే చివరలో హీరోయిన్ మానసిక రుగ్మతకు చూపించిన సొల్యూషన్ కన్విన్ సింగ్ గానే ఉంది. జీవితంలో ఓ లక్ష్యం లేకుండా అల్లరి చిల్లరిగా తిరిగే కుర్రాడి పాత్రలో కిరణ్ అబ్బవరం బాగానే నటించారు. ఫస్ట్ టు లాస్ట్ కుమార్ పాత్రకు తగిన న్యాయం చేశాడు. ఈ చిత్రంలో భుజాలు కదుపుతూ ఓ కొత్త మేనరిజం మెయి÷-టనైన్ చేశాడు. నిజానికి అదొక ఎలివేషన్ లా ఉంది. మెర్సీ జాన్ పాత్రలో యుక్తి తరేజా కూడా చక్కగా చేసింది. సాధారణంగా కనిపిస్తూ.. తను అనుకున్నది సమయానికి జరగకపోతే నానా యాగీ చేసేసే డిజార్డర్ ఉన్న అమ్మాయిగా మెప్పించింది. గ్లామర్ గాను ఉంది, హీరోతో కెమిస్ట్రీ కూడా పండించింది. నరేష్ ఎప్పటిలాగే తన పని తాను చేసుకుపోయారు. ఆ పాత్రకు రాసిన సైటైర్లు, కామెడీ ట్రాక్స్ కి నవ్వని వారుండరు. దానికి తోడు మంచి ఎమోషనల్ సీన్స్ కూడా పడ్డాయి. హీరోకి తండ్రిగా, వ్యాపారవేత్తగా సాయి కుమార్ డీసెంట్ రోల్ ప్లే చేశారు. మెప్పించారు కూడా. హీరోయిన్ కి పెదనాన్నగా మురళీధర్ గౌడ్ ఇమిడిపోయారు. వెన్నెల కిశోర్ కనిపించింది కాసేపే అయినా రచ్చ రచ్చ చేశాడు. సతీష్ రెడ్డి మాసం సినిమాటోగ్రఫీ బావుంది. కేరళ విజువల్స్ బాగా క్యాప్చర్ చేశారు. సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్ ఆర్ఆర్ పతాక సన్నివేశాల్లో ఎలివేట్ అయింది. పాటలు బాగుండి విజువల్గా ఆకట్టుకున్నాయి. రొటీన్ లవ్ స్టోరీ ని దర్శకుడు తెరకెక్కించిన విధానం బాగుంది. ఇక వినోదాన్ని, భావోద్వేగాలను మేళవిస్తూ సినిమా జైన్స్ నాని సినిమా తీసిన విధానం అందరినీ అలరిస్తుందనే చెప్పవచ్చు.



# రష్మిక మందన్న థామా..

రెండున్నర గంటలుబాలీవుడ్ క్రేజీ హీరో ఆయుష్మాన్ ఖురానా, నేషనల్ క్రష్ రశ్మిక మందణ్ణ నటిస్తున్న 'థామా' సినిమా పాన్ ఇండియా స్థాయిలో దీపావళి కానుకగా ఈ నెల 21న జనం ముందుకు రాబోతోంది. ఇటీవల సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ హారర్ మూవీకి 'యు/ఎ' సర్టిఫికెట్ లభించింది. పెద్దలతో కలిసి పిల్లలు చూసే ఆస్కారం ఉన్న ఈ సినిమా 16 సంవత్సరాల పైబడిన వారిని ఉద్దేశించిందనే అభిప్రాయం వ్యక్తం చేసింది సీబీఎఫ్సీ. 'థామా' సినిమాలో కొన్ని మాటలను సీబీఎఫ్సీ మ్యూచ్ చేసింది. చారిత్రక, పౌరాణిక

పదాలు 'అలెగ్జాండర్, సికందర్, అశ్వద్ధామ' వంటి వాటిని తొలగించింది. అలానే లిప్ లాక్ సీన్ ను 30 శాతానికి తగ్గించమని పేర్కొంది. దీనితో పాటు రక్తాన్ని తాగే సమయంలో వచ్చే సౌండ్ ను కూడా మినిమైజ్ చేయమని కోరింది. ఈ మార్పులకు మేకర్స్ అంగీకరించడంతో 'యు/ఎ' సర్టిఫికెట్ ను ఇష్యూ చేసింది. 'థామా' మూవీ రన్ టైమ్ ను 2గంటల 30నిమిషాలకు మేకర్స్ లాక్ చేశారు. తెలుగులో దీపావళి సందర్భంగా విడుదలైన మరో మూడు చిత్రాలకు యు/ఎ సర్టిఫికెటే వచ్చింది. అయితే బోల్డ్ కంటెట్, డబుల్ మీనింగ్ డైలాగ్స్ కారణంగా కిరణ్ అబ్బవరం నటించిన 'కె-ర్యాంప్'కు మాత్రం 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చారు. ఇప్పటికే తెలుగులో దీపావళి పండగ సందర్భంగా 'మిత్రమండలి, తెలుసు కదా, డ్యూడ్, కె- ర్యాంప్' చిత్రాలు జనం ముందుకు వచ్చాయి. ఇక రశ్మిక మందణ్ణ నటించిన 'థామా' కూడా ఈ నెల 21న విడుదలైపోతే... దీపావళి చిత్రాలలో దేనిది పైచేయి అనేది తేలిపోతుంది.




# ఓజీ.. నెట్‌ప్లిక్స్‌లోకి

'ఓజీ' సినిమా ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. ఈ నెల 23 నుంచి 'నెట్‌ప్లిక్స్'లో స్ట్రీమింగ్ కానుంది. 'పదేళ్ల క్రితం ముంబయిలో వచ్చిన తుపాను.. మళ్లీ తిరిగి వస్తున్నాడు' అంటూ సదరు సంస్థ స్ట్రీమింగ్ వివరాలు ప్రకటించింది. ఈ మేరకు సోషల్ వేదికగా పోస్టర్ విడుదల చేసింది. తెలుగుతో పాటు పలు భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్టు తెలిపింది. పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా సెప్టెంబరులో థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. ఓజస్ గంభీర గా పవన్.. అభిమానుల్లో జోష్ నింపారు. ఆయన లుక్స్, యాక్షన్, తమన్ అందించిన నేపథ్య సంగీతం సినీ ప్రియుల్ని విశేషంగా అలరించాయి. అనగనగా ఒక రాజు. అతనికి రక్షణగా నిలిచిన ఓ యోధుడు. కానీ, శత్రువుల ప్రార్థనలు ఫలించి ఆ యోధుడు పదేళ్లపాటు కన్నతండ్రి లాంటి రాజుకి దూరమవుతాడు. ఇదే అదనుగా శత్రు మూక చెలరేగిపోతుంది. ఆ రాజుని ఇబ్బందులపాలు చేసి, అతని రాజ్యాన్ని అక్రమ కార్యకలాపాలకి అడ్డాగా మార్చే ప్రయత్నం చేస్తుంది. రాజుకీ, రాజ్యానికీ కష్టం వచ్చిందని తెలిశాక ఆ యోధుడు మళ్లీ తిరిగొచ్చాడు. అతను వచ్చాక ఏం జరిగిందన్నదే ఈ కథ. ఇందులో రాజు సత్య దాదా (ప్రకాశ్‌రాజ్) అయితే, ఆయనకి రక్షణగా నిలిచిన యోధుడే ఓజస్ గంభీర అలియాస్ ఓజీ (పవన్ కల్యాణ్). సత్య దాదానీ, ఆయన రాజ్యం లాంటి పోర్ట్‌ని కష్టాల పాలు చేసేందుకు వచ్చినవాడే ఓమి (ఇమ్రాన్ హష్మీ). క్రూరమైన మనస్తత్వమున్న ఓమిని... ఓజీ (క్షఉ) ఎలా ఎదుర్కొన్నాడు? ఓమి వెనక ఎవరున్నారు? అసలు ఈ ఓజీ ఎవరు? అతనికీ జపాన్‌లోని సమురాయ్ వంశానికీ సంబంధం ఏమిటి? తన పేరు చెబితే ముంబయి అండర్ వరల్డ్ ఎందుకు గడగడలాడిపోతుంది? పదేళ్ల తర్వాత కూడా మళ్లీ శత్రువుల్ని అదేస్థాయిలో భయపెట్టాడా లేదా? అన్నది మిగతా కథ

# ద రాజాసాబ్ మరోమారు విడుదల వాయిదా

ప్రభాస్ హీరోగా మారుతీ డైరెక్షన్ లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి. విశ్వప్రసాద్ నిర్మించిన 'ద రాజాసాబ్' మూవీ పలు రిలీజ్ డేట్స్ మార్చుకుంది. ప్రస్తుతం సంక్రాంతి కానుకగా జనవరి 9వ తేదీన 'ద రాజాసాబ్' రానుందని వినిపిస్తోంది. అయితే ఈ డేట్ కూడా మారే అవకాశం ఉందని, ఈ సినిమా ఏకంగా సమ్మర్ కు షిఫ్ట్ అవుతోందని ఓ టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ అయోమయంలో పడ్డారు. ఎందుకంటే ఈ సినిమాతో పాటు ప్రభాస్ అంగీకరించిన చిత్రాల పరిస్థితి ఏంటనీ అభిమానులు తికమకలో ఉన్నారు. అయితే ప్రభాస్ ఓ పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తున్నారని కాబట్టి ఏ లాంటి ఆందోళన చెందవలసిన పనిలేదని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. 'ద రాజాసాబ్' పోస్ట్ పోన్ అవుతుందన్న మాట వినిపించడానికి ఓ కారణం ఉందని కొందరు చెబుతున్నారు. ఈ చిత్ర నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ తమ నిర్మాణ సంస్థ ద్వారా టాప్ స్టార్స్ తో సినిమాలు తీసే ప్రయత్నంలో ఉన్నారు. అందులో భాగంగానే పవన్ కళ్యాణ్ తో ఓ మూవీ తీస్తాననీ అన్నారు. అంతేకాదు, పవన్ కళ్యాణ్ 'ఓజీ మూవీ రిలీజ్ అయినప్పుడు, సూపర్ హిట్ టాక్ తో సాగుతోన్న తమ 'మిరాయ్' మూవీని ఎత్తేసి మరీ 'ఓజీ' షోస్ వేయడానికి ఓకే చెప్పారు విశ్వప్రసాద్. ఈ నేపథ్యంలోనే రాబోయే సంక్రాంతి బరిలో చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో వస్తోన్న 'మన శంకర వరప్రసాద్ గారు' కోసం తమ 'ద రాజాసాబ్'ను పోస్ట్ పోన్ చేస్తున్నారనీ వినిపిస్తోంది. అయితే ప్రభాస్ మాత్రం 'ద రాజాసాబ్'ను పూర్తి చేసిన వెంటనే హను రాఘవపూడి డైరెక్షన్ లో తాను నటిస్తున్న 'ఫౌజీ' షూటింగ్ లో పాల్గొంటారు. ఆ తరువాత నవంబర్ లో సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్ లో 'స్పిరిట్' మూవీలో ప్రభాస్ నటించబోతున్నారు. ఈ రెండు సినిమాలలో ఒకటి 2026 ద్వితీయార్ధంలో, మరోటి 2027లో వస్తుందనీ అంటున్నారు. ఫౌజీ, స్పిరిట్' మూవీస్ తరువాత గతంలోనే తాను అంగీకరించిన 'కల్కి -2', 'సలార్-2' చిత్రాలనూ ప్రభాస్ పూర్తి చేయవలసి ఉంది. వీటిలో ఓ సీక్వెల్ ను 2026లోనే ఆరంభిస్తారట. ఆ తరువాత 2027లో మరో సీక్వెల్ కు ముహూర్తం పెడతారు. అంటే ఈ సీక్వెల్స్ లో ఒకటి 2027లో విడుదలవుతుంది, మరోటి 2028లో వస్తుందని తెలుస్తోంది. వీటితో పాటే ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లోప్రభాస్ ఓ మూవీ చేయనున్నారని సమాచారం. ఇదిలా ఉంటే 'ద రాజాసాబ్' రిజల్ట్ ను బట్టి ఆ సినిమాకు కూడా సీక్వెల్ చేసే యోచన ఉందని అంటున్నారు.. ఇదే జరిగితే తెలుగునాట ప్రభాస్ 'సీక్వెల్ స్టార్'గా జేజేలు అందుకొనే పరిస్థితి నెలకొంటుంది.




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.